बालभारती हीरक महोत्सव

# మన
# చుట్టూ ఉన్న ప్రపంచం

## 2వ భాగం

మూడవ తరగతి



Tele MANAS
National Tele Mental Health Programme
14416

# టెలీ మానస్ హెల్ప్ లైన్

**Tele-MANAS (Tele Mental Health Assistance and Networking Across States)**

**(14416/1800-89-14416)**

జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం క్రింద టెలీ-మానస్ అను కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం అక్టోబర్ 2022 నుంచి మహారాష్ట్ర రాష్ట్రంలో అమలు చేయబడుతుంది. టెలీ-మానస్ కార్యక్రమం కింద హెల్ప్ లైన్ నంబర్ 14416 ద్వారా ఉచిత 24×7 ఏకీకృత మరియు సమగ్ర మానసిక ఆరోగ్య సేవలు అందించబడతాయి. ఇందులో వివిధ మానసిక సమస్యలకు నిపుణుల ద్వారా చికిత్స మరియు కౌన్సెలింగ్ అందించబడతాయి. టెలీ-మానస్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసిన తరువాత మీరు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుంది. కాబట్టి విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు తమ సమస్యలను ఎలాంటి సందేహాలు, సంకోచాలు లేకుండా ఈ హెల్ప్ లైన్ నంబరుకు ఫోన్ చేసి (కాల్ చేసి) చెప్పండి. మార్గదర్శనం పొందండి. ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకుని ఇతరులను కూడా సహాయం కోరమని చెప్పండి.

# మనోదర్పణ్

**మనోదర్పణ్ (8448440632)** ఈ సేవ ఉచిత చరవాణి సేవ జూలై 2020 నుంచి శిక్షా మంత్రాలయం ద్వారా జాతీయ శైక్షణిక పరిశోధన మరియు ప్రశిక్షణ పరిషద్ లోని మనోదర్పణ్ కక్ష్య ద్వారా విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మానసికశాస్త్ర మార్గదర్శనం మరియు సహాయం అందించడానికి ఉదయం 8 గంటలనుంచి సాయంత్రం 8 గంటల సమయంలో వారంలోని అన్ని రోజుల్లో అందుబాటులో ఉంచడం జరిగింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవసరమైన మార్గదర్శనం, కౌన్సెలింగ్ పొందడానికి ఈ హెల్ప్‌లైన్ నంబరుకు ఫోన్ చేయవచ్చును.

ఈ పాఠ్యపుస్తకం రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ మహారాష్ట్ర, పుణె రూపొందించిన విద్యా పాఠ్యప్రణాళిక ప్రకారం తయారు చేయబడి వారి ద్వారా ధ్రువీకరింపబడినది.
ప్రభుత్వ తీర్మానం క్రమ సంఖ్య: అభ్యాస్ - 2116 / (ప్ర.క్ర. 43/16) ఎస్‌డి-4 తేది 25.04.2016 ప్రకారం ఏర్పాటైన సమన్వయ సమితి యొక్క తేది 1.04.2026 నాటి సమావేశంలో ఈ పాఠ్య పుస్తకాన్ని 2026-2027 విద్యా సంవత్సరం నుండి నిర్దేశించుటకుగాను అనుమతి ఇవ్వబడినది.



# మన చుట్టూ ఉన్న ప్రపంచం

## 2వ భాగం

## మూడవ తరగతి



మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411 004.

ప్రక్కనున్న చదరంలోని క్యూఆర్ కోడ్ (QR CODE) ను స్మార్ట్ ఫోన్‌తో స్కాన్ చేసినచో మీకు డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు పాఠ్యపుస్తకంలోని అంశాలకు సంబంధించిన దృశ్య, శ్రవణ, దృశ్య-శ్రవణ స్వరూపంలోని అధ్యయన-అధ్యాపన సాహిత్యం లభిస్తుంది.

ప్రథమ ముద్రణ జూన్ 2026

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411 004

ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థవి. మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ సంచాలకుల లిఖితపూర్వక అనుమతి లేనిదే ఈ పాఠ్యపుస్తకము నందలి ఏ భాగమును గాని ఉటంకించుట లేదా పునర్ముద్రించుట చేయరాదు.


## చరిత్ర సమితి

డా. గణేశ్ రాపూత్ (అధ్యక్షులు)
డా. మంజరీ భాలేరావ్ (సభ్యులు)
శ్రీ. బాపూ సాహెబ్ శిందే (సభ్యులు)
శ్రీ. వైజనాథ్ కాళే (సభ్యులు)
శ్రీ. సుభాష్ రాథోడ్ (సభ్యులు)
సౌ, ఉషా కోపడే (సభ్యులు)
శ్రీ. విజయకుమార్ ఇంగవళే (సభ్యులు)
శ్రీమతి. పల్లవి ఘర్జీకర్ (సభ్యులు)
శ్రీ. రామ్‌కుమార్ రాయ్ (సభ్యులు)
శ్రీ నాగేశ్ శింగణే (సభ్యులు)
శ్రీ. రవీంద్ర భాప్కర్ (సభ్యులు) .
శ్రీ సంతోష్ తళేకర్ (సభ్యులు)
శ్రీ. నితిన్ పడే సభ్యులు)
శ్రీ రాజన్ గరుడ్ (సభ్యులు)
శ్రీ నీలేశ్ పోరే (సభ్యులు)
శ్రీ సునిల్ (సభ్యులు)
శ్రీ. హనుమంత్ జాధవ్ (సభ్యులు)
కు. ప్రాజక్ట్ అంబుల్కర్ (సభ్యులు)
శ్రీ దత్తాత్రయ్ చౌధరీ (సభ్యులు)
శ్రీ. అవినాశ్ బగాడే (సభ్యులు)
డా. సదానంద్ డోంగరే (సభ్యులు)
శ్రీ. రామ్సు ఠాకర్ (సభ్యులు)
శ్రీమతి. మనీషా-సోనవనే (సభ్యులు)
డా. సోమనాథ్ రోడే (ఆహ్వానితులు)
శ్రీ. మోగల్ జాధవ్ (ఆహ్వానితులు)
శ్రీ. అరుణ్ జాధవ్
(పాఠ్యప్రణాళిక సమన్వయకులు)
శ్రీ. రామేశ్వర్ లోడకే
పాఠ్యప్రణాళిక సమన్వయకులు)
సౌ. వర్షా సరోదే (సభ్య కార్యదర్శి)

## పౌరశాస్త్ర సమితి

డా. సంజ్యోత్ అప్టే (అధ్యక్షులు)
ప్రొ, రాజేంద్ర భోయివార్ (సభ్యులు)
శ్రీ. ఇర్ఫాన్ సయ్యద్ (సభ్యులు)
డా. నాగనాథ్ యేవలే (సభ్యులు)
శ్రీ. విక్రమ్ అడసూల్ (సభ్యులు)
శ్రీ. రాజేంద్ర టెకాడే (సభ్యులు)
శ్రీమతి. రోహిణి గర్జాణే (సభ్యులు)
డా. అశోక్ బంగార్ (సభ్యులు)
శ్రీమతి. భారతీ ఔటీ (సభ్యులు)
శ్రీ. శ్యామాకాంత్ రూలే (సభ్యులు)
శ్రీ. చాంద్ ఖాన్ పఠాన్ (సభ్యులు)
శ్రీ. నాగనాథ్ విభూతే (సభ్యులు)
శ్రీ ఆకాశ్ ఝూడే (సభ్యులు)
శ్రీ. వినోద్ అవరాదీ (సభ్యులు)
శ్రీ. శ్రీనివాస్ మోరే (సభ్యులు)
శ్రీ. అవినాశ్ బగాడే (సభ్యులు)
శ్రీమతి. స్పృహ ఇందూ (సభ్యులు)
శ్రీ. అనిర్ రాజ్గురు (సభ్యులు)
శ్రీ. ప్రమోద్ వాఘ్‌మోడే (సభ్యులు)
డా. పరిమళ్ సుధాకర్ (సభ్యులు)
డా. విరాజ్ మహాజన్ (సభ్యులు)
డా. అజింక్య గాయక్వడ్ (సభ్యులు)
డా. ఋతురాజ్ బువా (సభ్యులు)
ప్రొ. వీణ కెంచీ (సభ్యులు)
శ్రీమతి. వర్షారాణీ భోపళే
(పాఠ్యప్రణాళిక సమన్వయకులు)
సౌ. వర్షా సరోదే
సభ్య కార్యదర్శి

## మౌలిక సమితి సభ్యులు

డా. మహేశ్వర్ కల్‌ళావే
శ్రీ. మోహన్ శేటే
శ్రీ. ప్రశాంత్ దివేకర్
శ్రీమతి ప్రతిమ గుప్తే

## సమీక్షలు

డా. సదానంద్ మోరే (నాణ్యత పరీక్షకులు)
డా. నీతా బోకీల్ (నాణ్యత పరీక్షకులు)
అడ్వకేట్ శ్రీకాంత్ దళ్వి (న్యాయ నిపుణులు)
డా. శర్మిష్ఠ (CWSN నిపుణులు)

## లేఖకులు

శ్రీమతి ఇంద్రాయణి చవ్హాణ్
డా. గాయత్రీ లేలే

## సంయోజకులు

శ్రీమతి వర్షా సరోదే (ఇం. విశేషాధికారి)
చరిత్ర మరియు పౌరశాస్త్రం, పాఠ్యపుస్తక సంస్థ, పుణె.

**అనువాదకులు:** శ్రీ బొడ్డు శంకర్
శ్రీ మురళి కుందారం
**సమీక్షకులు:** శ్రీమతి గండూరి సుధశ్రీ

## అనువాద సంయోజకులు

**డా. తులసీ భారత్ భూషణ్**
**విశేషాధికారి-తెలుగు (వి.క)**
పాఠ్యపుస్తక సంస్థ, పుణె
**శ్రీ భూమనపల్లి విజయ భాస్కర్ రెడ్డి**
సహాయ విశేషాధికారి - తెలుగు (వి.క)
పాఠ్యపుస్తక సంస్థ, పుణె

**ముఖచిత్రం మరియు అలంకరణ:** శ్రీ. దేవదత్త బలక్వడే
**అక్షరకూర్పు :** కేసన్ లాంగ్వేజ్ బ్యూరో, (ముంబయి)
**కాగితం :** 70 జీ.ఎస్.ఎమ్. క్రీమవోవ్
**ముద్రణాదేశం :**
**ముద్రణ :**

## నిర్మితి

శ్రీమతి మితాలీ శితప్ I/c ముఖ్య నిర్మితి అధికారి
శ్రీ శశాంక్ కణికదళే నిర్మితి అధికారి

## ప్రకాశకులు

**శ్రీ హేమంత్ బాబర్**
I/c. నియంత్రకులు
పాఠ్యపుస్తక నిర్మితి సంస్థ, ప్రభాదేవి, ముంబయి-25

## భారత సంవిధానము

### ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య**
**సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ**
నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు
సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,
అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**
చేకూర్చుటకు; మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,
అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,
పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,
ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ
దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ,**
**ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి**
**మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## భారత సంవిధానము

### పార్ట్ – IV A

## ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమన్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష ప్రాంతీయతత్త్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణార్ద్రత.

హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్థ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టికృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరంకృషి సల్పుట.

కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ 6 నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

# జాతీయ గీతము

జనగణమన - అధినాయక జయ హే

భారత - భాగ్యవిధాతా

పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,

ద్రావిడ, ఉత్కల, బంగ,

వింధ్య, హిమాచల, యమునా, గంగా,

ఉచ్ఛల జలధితరంగ,

తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,

గాహే తవ జయగాథా,

జనగణ మంగలదాయక జయ హే,

భారత - భాగ్యవిధాతా

జయ హే, జయ హే, జయ హే,

జయ జయ జయ, జయ హే

# ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# राज्यगीत

जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा ।।धृ।।

भिती न आम्हा तुझी मुळी ही गडगडणाऱ्या नभा
अस्मानाच्या सुलतानीला जबाब देती जिभा
सह्याद्रीचा सिंह गर्जतो शिव शंभू राजा
दरी दरीतून नाद गुंजला महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा ।।१।।

काळ्या छातीवरी कोरली, अभिमानाची लेणी
पोलादी मनगटे खेळती, खेळ जीवघेणी
दारिद्र्याच्या उन्हात शिजला
निढळाच्या घामाने भिजला
देश गौरवासाठी झिजला
दिल्लीचे ही तख्त राखितो, महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा ।।२।।

# ప్రస్తావన

ప్రియమైన
విద్యార్థులారా,

ఇరువది ఒకటవ శతాబ్దంలో మొదటి జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం మహారాష్ట్ర రాష్ట్రం తయారు చేసిన పాఠ్యప్రణాళిక ప్రకారం చరిత్ర మరియు పౌరశాస్త్రం ఈ రెండు విషయాలను పరిచయం చేసే 'మన చుట్టూ ఉన్న ప్రపంచం-2వ భాగం' అను పాఠ్యపుస్తకం మీ చేతికి అందిస్తున్నందుకు మాకు చాలా ఆనందంగా ఉంది. ఈ విషయం మూడవ తరగతి నుండి మీరు మొదటిసారిగా అభ్యసించనున్నారు. ఈ విషయం యొక్క అధ్యయనంతో మీకు మీ పరిసరాలలోని వివిధ అంశాలు కొత్తగా పరిచయం కానున్నవి.

మన కుటుంబం నుండియే ఈ పాఠ్య పుస్తకంలోని ఆశయం ప్రారంభమవుతుంది. బంధువులు, చుట్టాలు, మన ఇరుగుపొరుగువారు మరియు మనకు ఇష్టమైన పాఠశాల వీటి గురించి మీరు అధిక వివరాలు తెలుసుకుంటారు. మన పరిసరాలలో ఏర్పాటు చేయబడే బజారు గురించి తెలుసుకుంటారు. అలాగే మన అవసరాలు, సమస్యలను అర్థం చేసుకుంటారు. నీటి యొక్క ప్రాముఖ్యత, పొదుపు, పరిసరాలలోని వివిధ చారిత్రక కట్టడాలు, రవాణా సౌకర్యాలు, పర్యావరణ పరిరక్షణ మరియు సంవర్ధనంల గురించి కూడా మీరు తెలుసుకుంటారు. మనం భారతదేశం లో నివసిస్తున్నాం. అందువలన ఇక్కడి సంప్రదాయాలు భారతదేశంలోని వైవిధ్యం, సమాజంలోని మహాపురుషులు గురించి కూడా నేర్చుకుంటారు. సంఘసంస్కర్తలు మనదేశంలో మనం ఐకమత్యంతో జీవించాలనేది మీకు తెలిసి వస్తుంది.

పాఠ్య పుస్తకం లోని ఈ భూమిక చిత్ర రూపంలో వ్యక్తం చేయబడే ముఖచిత్రం పై భారతదేశంలోని వైవిధ్యంను చూపించే భారతదేశ స్థూల మాన చిత్రపటంను ఉపయోగించడం జరిగింది.

పాఠ్య పుస్తకంలోని వివిధ కృత్యాలు చేస్తున్నప్పుడు మీకు విశేషమైన ఆనందం కలుగుతుంది. ఈ పాఠ్యపుస్తకంలో చర్చలు, లేఖనం, చిత్ర పరిశీలనం అర్థం చేసుకొనుట, అభిప్రాయాలను తెలుసుకొనుట, అభిప్రాయాలను వ్యక్తపరచుట ఇలాంటి వివిధ కృత్యాల ద్వారా సరళమైన పద్ధతిలో మీరు విషయాన్ని తెలుసుకుంటారు. పాఠ్యపుస్తకంలో ఆకర్షణీయమైన చిత్రాలు ఇవ్వబడినవి. చిత్రములు ఆశయాన్ని అర్థం చేసుకొనుటకు దోహదపడతాయి. ఆడుతూ పాడుతూ విద్యను నేర్చుకొనుటకు ప్రాధాన్యత ఇవ్వబడింది.. మీకందరకు ఈ నూతన విషయ ప్రపంచంలోకి హృదయపూర్వక స్వాగతం మరియు మూడవ తరగతి అభ్యసించుటకు శుభాకాంక్షలు.

చరిత్ర మరియు పౌరశాస్త్ర కమిటీ, రచయితలు, చిత్రకారులు మరియు ఛాయా చిత్రకారులు ఈ పుస్తకాన్ని ఎంతో అంకితభావంతో, కష్టపడి తయారుచేశారు. పాఠ్యపుస్తక సంస్థ వీరందరికీ మనఃపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతుంది. తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు ఈ పాఠ్యపుస్తకంలోని ఆశయం గురించి ఏదైనా సమస్య అనిపించినట్లయితే పాఠ్యపుస్తక సంస్థకు తప్పకుండా తెలియజేయండి.

పుణె

తేదీ : 19 ఏప్రిల్ 2026

భారతీయ సౌర మాన తేది: 2 వైశాఖం 1948,
అక్షయతృతీయ.

(అనురాధ ఓక్)
సంచాలకులు
పాఠ్యపుస్తకసంస్థ, పుణె

# మన చుట్టూ ఉన్న ప్రపంచం 2వ భాగం

| క్ర. సం. | పాఠం పేరు | పాఠ్యప్రణాళిక సామర్థ్యాలు | అధ్యయన నిష్పత్తి | పుట సంఖ్య |
|---|---|---|---|---|
| పాఠ్యప్రణాళిక ధ్యేయాలు: CG-1 విద్యార్థుల పరిసరాలలోని ప్రకృతి మరియు సామాజిక సాంస్కృతిక వాతావరణం యొక్క పరిశోధన మరియు అందులో వారిని నిమగ్నమగునట్లు చేయుట. | | | | |
| 1 | మన కుటుంబం | C1.2<br>కుటుంబం మరియు సమాజం పరస్పర సంబంధాలు (మానవులు, జంతువులు/ప్రకృతి) మరియు సంప్రదాయాల (కళలు,పండుగలు - ఉత్సవాలు)ను వర్ణించును. | • కుటుంబం యొక్క వివిధ రకాలు మరియు స్వరూపాన్ని స్పష్టం చేసి బంధుత్వాలను చెప్పును.<br>i) కుటుంబంలోని బంధుత్వాలను స్పష్టం చేయును.<br>ii) కుటుంబం రకాలు మరియు స్వరూపాన్ని స్పష్టం చేయును. | 1,2,3,5,6<br>2,3,4,5,6 |
| 2 | కుటుంబ వంశావళి | C1.5<br>స్థానిక వనరులను ఉపయోగించి స్వయంగా వస్తువులను (వంశావళి, లిఫాఫాలు, (ఎన్వెలోప్‌లు) కాగితపు జంతువులు) సొంతఇంటికై లేక తరగతి అలం కరణకై తయారు చేస్తారు. | • సొంత కుటుంబం యొక్క వంశావళిని తయారు చేయును. | 7,8,9,10 |
| 3 | మా పాఠశాల | C1.4 - స్థానిక సంస్థల (కుటుంబం, పాఠశాల, బ్యాంకు, పోస్టాఫీస్, మార్కెట్ మరియు గ్రామపంచాయ తి) వేరువేరు స్వరూపాలలో (కథలు, చిత్రాలు, పట్టిక సహిత వివరాలు, నివేదికలు) పనులను స్పష్టం చేయును మరియు వాటి పాత్రలను విశ్లేషించును | • స్థానిక సంస్థల పనులను తెలిపి వాటి పాత్రలను విశ్లేషించును.<br>i) పాఠశాల పనులను స్పష్టం చేసి మరియు వాటి పాత్రలను విశ్లేషించును. | 11,12,13,14<br>15,16,17,<br>11,12,13,14<br>15,16,17 |
| 4 | బజారు | C1.4<br>స్థానికసంస్థల (కుటుంబం, పాఠశాల, బ్యాంకు, పోస్టాఫీస్, మార్కెట్ మరియు గ్రామపంచాయతి) వేరువేరు స్వరూపాలలో (కథలు, చిత్రాలు, పట్టిక సహిత వివరాలు, నివేదికలు) పనులను స్పష్టం చేయును మరియు వాటి పాత్రలను విశ్లేషించును. | • బజారు (మార్కెట్) పనులను స్పష్టం చేసి వాటి పాత్రలను విశ్లేషించును. | 18,19,20,21,<br>22,23,24,25 |
| పాఠ్యప్రణాళిక ధ్యేయాలు: CG-6 వివిధ మూలాల నుండి సేకరించిన వివరాలను పరిసరాలలోని వివిధ ప్రశ్నలకు జవాబులను శోధించుటకు ఉపయోగించును.<br>CG -4 సామాజిక మరియు ప్రకృతిలోని పరిసరాల గురించి స్పందించుట పెంపొందించుకొనును.<br>CG -9 భారతదేశ గౌరవప్రదమైన చరిత్రలోని గొప్పవ్యక్తుల (ముఖ్యంగా మహారాష్ట్రకు సంబంధించిన) జీవిత విశేషాలు, పనుల గురించి అభిరుచి ఏర్పరచుకొనుట, జాతినిర్మాణంలో వారి తోడ్పాటు, సామాజిక పరివర్తనలో వారి భూమికను స్పష్టం చేయుట. | | | | |
| 5 | మన అవసరాలు మరియు సమస్యలు | C-4.3<br>పరిసరాల వాతావరణంలోని ప్రకృతి వనరుల ఉపయోగం గురించి వర్ణించును.<br>C-4.6<br>విభిన్న పరిస్థితులలో ప్రజల అవసరాలను గుర్తించును. ఉదా:వనరుల లభ్యత నియమాలు, సమాన అవకాశాలు, పని విభజన మరియు నివాసం మొదలగునవి.<br>C-6.1<br>స్వతంత్రంగా లేక జట్టులో విశిష్ట ప్రశ్నల గురించి సాధారణ విచారణ చేయును.<br>C-9.2<br>చాతుర్యం, ధైర్యం మరియు వివేకం వీటివలన సమస్యలపై విజయం సాధించ గలుగును. ఈ గొప్ప వ్యక్తుల చరిత్రను అవగతం చేసుకొనును, | • పరిసరాల వాతావరణంలోని ప్రకృతి వనరుల వినియోగం గురించి వివరించును.<br>• మానవుల ప్రాథమిక హక్కుల పట్టిక తయారుచేసి, వాటి ప్రాముఖ్యతను చెప్పును.<br>• అందుబాటులో ఉన్న వనరులు, నైపుణ్యానుసారం ప్రజల్లో పనివిభజన జరుగునని చెప్పును.<br>• పరిసరాలలోని ప్రజల సమస్యలు, అవసరాలు సరైన ప్రశ్నల మాధ్యమం ద్వారా అర్థం చేసుకొని చేయవలసిన నివారణోపాయాలు సూచించును.<br>• దివ్యాంగుల కొరకు సార్వజనిక స్థలాల్లో ఉన్న సౌకర్యాలను ప్రశ్నల ఆధారంగా వివరాలు సేకరించును.<br>i) పరిసరాలలోని ప్రజల అవసరాలు మరియు సమస్యల జాబితా తయారుచేసి వాటి వర్గీకరణ చేయును.<br>• చాతుర్యం, ధైర్యం మరియు వివేకం వలన సమస్యలను అధిగమించ వచ్చును. వాటి ఉదాహరణలను చెప్పును. | 26,27,28,<br>29,30.<br>26,27,28,<br>29,30,33,34<br>31,32,33,<br>34,35,36,<br>31,32,33,34,<br>35,36.<br>13,14,32,35<br>33,34,36,83<br>26,28,29<br>34,36 |

| | | | | |
|---|---|---|---|---|
| 6 | జలసాక్షరత | C-9.3<br>గొప్ప వ్యక్తుల చరిత్రనుండి సమత, న్యాయం, పర్యావరణ పరిరక్షణ, జలసాక్షరత మొదలగు అంశాలను తెలుసుకొనును మరియు ఆ విధంగా ప్రవర్తించును. | • జలసాక్షరత అను సంకల్పనను అర్థం చేసుకొని గొప్ప వ్యక్తులు జలసాక్షరత గురించి చేసిన పనులను అర్థం చేసుకొనును మరియు ఆచరించును. | 37,38,<br>39,40,41,42,<br>43. |
| పాఠ్యప్రణాళిక ధ్యేయాలు: CG-4 సామాజిక మరియు ప్రకృతి పరమైన పరిసరాల గురించి సంవేదన శీలతను పెంపొందించుకొనుట.<br>CG-2 పరిసరాలలో పరస్పర సంబంధాలను పరిశీలన మరియు అనుభవం ద్వారా అర్థం చేసుకొని 'వసుధైవ కుటుంబకం' అను సంకల్పనను అర్థ చేసుకొనుట.<br>CG-6 వివిధ మూలాల నుండి సేకరించిన వివరాలనుపయోగించి చుట్టుముట్టు పరిసరాలలోని వివిధ ప్రశ్నలకు జవాబులు శోధించుట.<br>CG-8 మానవ పరిణామ దశలు మరియు ప్రతి దశలో సాంస్కృతిక మరియు సామాజిక మార్పులను అవగతం చేసుకొనుట. | | | | |
| 7 | భారతీయ సంప్రదాయం మరియు సాంస్కృతిక వైవిధ్యం | C-2.2<br>చుట్టుపట్ల పరిసరాలలో ప్రాకృతిక పర్యావరణ మరియు సాంస్కృతిక ప్రాబల్యంలోని సంబంధం (పని రకాలు, ఆహారం, పండుగలు, పరంపర) స్పష్టం చేయును.<br>C-4.2<br>చుట్టుపట్ల పరిసరాలలోని సాంస్కృతిక వివిధత (ఆహారం, వేషధారణ, ఆటలు, వివిధ ఋతువులు, పంటకోత మరియు విత్తుటకు సంబంధిత పండుగలు ఉత్సవాలు) పరిశీలించి వర్ణన చేయును.<br>C-6.2<br>పరిశీలనలు మరియు నిష్కర్షలు సృజనాత్మక మాధ్యమాల ద్వారా (చిత్రాలు, ఆకృతులు, కవితలు, నాటకాలు, సంకలనాలు, ఆటలు, మౌఖిక మరియు లిఖిత అభివ్యక్తీ కరణలు) సమర్పించును.<br>C-8.2<br>భూతకాలంలోని మరియు వర్తమానకాలంలోని ఆచారాలు, సంప్రదాయాలు, తంత్రాలు వీటిలోని మార్పుల వివరాలను సేకరించి విశదపరచును. | • పంటకాలం మరియు దానికి సంబంధించి వచ్చే పండుగల గురించి చెప్పును.<br>• పరిసరాలోని ప్రాకృతిక పర్యావరణ, సాంస్కృతిక సంప్రదాయాలకు గల సహసంబంధాన్ని జోడించును.<br>• పరిసరాలలోని పర్యావరణ సంబంధ అంశాల వివరాలను చెప్పును.<br>• సాంస్కృతిక ప్రాబల్యం/సంప్రదాయాలను చుట్టుపట్ల పర్యావరణంతో సహసంబంధాన్ని అన్వయించును.<br>• పరిసరాలలోని ప్రజల ఆహారం, వేషధారణలలో గల వైవిధ్యాన్ని చెప్పును,<br>• పరిసరాలలోని ఆటల వివరాల గురించి చెప్పును,<br>• సంప్రదాయ ఆటల పరిశీలన, నిష్కర్షలను సమర్పించును.<br>• సంప్రదాయ జానపదకళల పరిశీలన మరియు నిష్కర్షలను సమర్పించును.<br>• భూతకాలంలోని, ఆధునిక కాలంలోని ఆచారాలు, సంప్రదాయాల వివరాలు గురించి విశదపరచును. | 44,45,51<br>46,48<br>46,47,49<br>46,49,50,51<br>48,49,50<br>44,45,47,50<br>47,49,50,51 |
| 8 | రవాణా | C-2.3<br>పరిసరాలలోని మార్పులు, కౌటుంబిక మరియు సామాజిక మార్పుల పూర్వీకులు చెప్పిన కథలను బట్టి (వృత్తులల్లో మార్పు, ఆహార అలవాట్లు, వనరులు, రవాణా, ఉత్సవాలు) సంబంధాన్ని ఏర్పరచును. | • సంప్రదాయ మరియు ఆధునిక రవాణా సాధనాల సంకల్పనను విశద పరచును.<br>i) రవాణా సంకల్పనను చెప్పి వాటి రకాల గురించి స్పష్టం చేయును.<br>ii) సంప్రదాయ మరియు ఆధునిక రవాణా సాధనాలను తెలుపును.<br>iii) రవాణా సాధనాలమధ్య కాలానుగుణంగా జరిగిన మార్పులను చెప్పును. | 52,53,55,57<br>53,54,55,56,<br>57,58,<br>53,55,56,57,<br>58<br>53,54,55,56,<br>57,58 |
| పాఠ్యప్రణాళిక ధ్యేయాలు: CG-9 భారతదేశ గౌరవప్రదమైన చరిత్రలోని గొప్ప వ్యక్తుల (ముఖ్యంగా: మహారాష్ట్రకు సంబంధించి) తమ జీవితకాలంలో చేసిన పనుల గురించి అభిరుచి ఏర్పరచుకొనుట. జాతి నిర్మాణంలో తోడ్పాటు మరియు సామాజిక పరివర్తనలో వారి భూమికను స్పష్టం చేయుట. | | | | |
| 9 | చారిత్రక కట్టడాలు | C-9.5<br>స్థానిక పరిసరాలలోని చారిత్రకసంఘటనలు, సందర్భాలు, స్థలాలు, స్మారకాలు వీటి గురించిన వివరాలు సేకరించును. | • స్థానిక పరిసరాల్లోని చారిత్రక కట్టడాలు, స్థలాలు, స్మారకాలను సందర్శించి వాటికి సంబంధించిన చారిత్రక సంఘటనలను, సందర్భాల వివరాలను సేకరించి వర్ణించును. | 55,59,60,61,<br>62,63,64 |

| | | | | |
|---|---|---|---|---|
| పాఠ్యప్రణాళిక ధ్యేయాలు: CG-9 భారతదేశ గౌరవప్రదమైన చరిత్రలోని మహాపురుషుల (ముఖ్యంగా: మహారాష్ట్రకు సంబంధించి) జీవనంలోని పనుల గురించి అభిరుచి కలుగ జేయుట. జాతి నిర్మాణంలో వారి తోడ్పాటు మరియు సామాజిక పరివర్తన భూమికను విశదపరచుట. | | | | |
| 10 | వీర గాథలు మరియు విప్లవ గాథలు | C-9.4<br>సామాజిక సమత, సోదరభావం మరియు సామరస్యత అను విలువలను స్థాపించుటకు భక్తులు మరియు సమాజోద్ధారకులు చేసిన ప్రయత్నాల నుండి ప్రేరణ పొందును మరియు ఆ విలువలను అంగీక రించుటకు ప్రయత్నం చేయును.<br>C-9.6<br>భారత దేశానికి స్వాతంత్ర్యం అందించిన మహాపురుషులు, విప్లవకారుల వీరగాథలు చెప్పును మరియు పాత్రను అభినయించును.<br>C-9.2<br>చాతుర్యం, ధైర్యం మరియు వివేకం వలన సమస్యలపై విజయం సాధించవచ్చునను విషయం మహా పురుషుల చరిత్ర నుండి అవగాహన చేసుకొనును.<br>C-9.1<br>చరిత్రలోని మహాపురుషులు ఉదా: ఛత్రపతి శివాజీ మహారాజు వ్యక్తిత్వం లోని వివిధ స్ఫూర్తిదాయక సంఘటనలను చెప్పును, విశ్లేషించును. | • సామాజిక సమత, సౌభ్రాతృత్వం మరియు సమానత్వం అను విలువలు పెంపొందింపజేసే ప్రయత్నం చేసే మహా పురుషులు మరియు సమాజోద్ధారకుల వివరాలు చెప్పి స్ఫూర్తిదాయక సంఘటనల నుండి ప్రేరణపొంది ఆచరించును.<br>• మన పరిసరాలలోని మహాపురుషులు, స్వాతంత్ర్య సైనికులు, విప్లవకారుల వీర గాథలను చెప్పి, వారు స్వాతంత్ర్య పోరాటానికి చేసిన తోడ్పాటు గురించిన వివరించును.<br>• చాతుర్యం, ధైర్యం, వివేకాలను ఉపయోగించి జీవితంలోని సమస్యలను అధిగమించును.<br>• మహాపురుషుల జీవితంలోని స్ఫూర్తి దాయక సంఘటనలను చర్చించును. | 65,66,67,68.<br>65,66,67,68.<br>66,67,68.<br>65,67,68,69. |
| 11 | పర్యావరణ సంరక్షణ: నా బాధ్యతలు. | C-10.5<br>స్వచ్ఛత అభియాన్, వృక్షారోపణ, ఇతర సామాజిక కార్యక్రమాలలో పాల్గొనును మరియు స్వీయ బాధ్యతలను గుర్తించును. | • పరిసరాల పరిశుభ్రత అభియాన్ లో భాగస్వామియై వాటి ప్రాముఖ్యతను చెప్పును.<br>• వృక్షారోపణ అను ఉపక్రమంలో భాగస్వామియై వృక్షసంవర్ధన ఉపక్రమాలను వర్ణించును. | 70,71,72<br>70,71,72,73<br>74,75. |
| పాఠ్యప్రణాళిక ధ్యేయాలు: CG-9 భారతదేశ గౌరవప్రదమైన చరిత్రలోని మహాపురుషుల(ముఖ్యంగా: మహారాష్ట్రకు సంబంధించి) జీవన కార్యాల గురించి అభిరుచి కలుగ జేయుట. జాతి నిర్మాణంలో తోడ్పాటు మరియు సామాజిక పరివర్తనలో వారి భూమికను విశదపరచుట.<br>పాఠ్యప్రణాళిక ధ్యేయాలు: CG-10 రాజ్యాంగ బాధ్యతల గురించి జాగృతి కలిగించుట మరియు ప్రజాస్వామ్యం సంకల్పనను అర్థం చేసుకొనుట. | | | | |
| 12 | జాతీయ సమైక్యత | C-10.3<br>మౌలిక అంశాల సంకల్పనను అర్థం చేసుకొనును. భారతదేశ జాతీయ సమైక్యతను కాపాడే దృష్టికోణంలో అంతర్గత అంశాలు అన్వయించును మరియు విశ్లేషించును. | • మౌలిక అంశంలోని జాతీయ సమైక్యత ప్రాముఖ్యతను గుర్తించును | 76,77,78,79 |
| 13 | పద విందాం, మాట్లాడదాం మరియు అర్థం చేసుకొందాం | C-9.2<br>చాతుర్యం, ధైర్యం, వివేకాల వలన సమస్యలను అధిగమించవచ్చును అనునది మహాపురుషుల చరిత్ర నుండి నేర్చుకొనును.<br>C-10.6<br>మన ఆలోచన మరియు అభిప్రాయం స్వేచ్ఛగా వ్యక్తపరచి ఇతరుల అభిప్రాయాలను ఆదరించును మరియు అందరితో సమానంగా ప్రవర్తించును. | • చాతుర్యం, ధైర్యం, వివేకాల వలన సమస్యలను అధిగమించవచ్చునని ఉదాహరణలతో తెలుపును.<br>• వివిధ విషయాలపై తన ఆలోచనలను ప్రతిపాదించి ఇతరుల అభిప్రాయాలను ఆదరించును. | 80,81,82,83,84.<br>80,81,82,83,84. |

• మానచిత్ర పటాలపై గమనిక : ఈ పాఠ్య పుస్తకంలో ఉపయోగించిన మాన చిత్రపటాలు విద్యాప్రయోజనాల కోసం తయారు చేయబడ్డాయి. వాటిని రాజకీయ లేదా భౌగోళిక ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదు. అయితే ఏవైనా తప్పులు ఉంటే అవి సాంకేతిక పరిమితుల వల్ల ఏర్పడి ఉండవచ్చు.

## ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకాన్ని ఉపయోగిస్తున్నప్పుడు

- జాతీయ విద్యా విధానం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా రాష్ట్రంలోని అందరి విద్యార్థుల అధ్యయన నిష్పత్తిని బాగుపరచటమే. అందువల్ల పాఠ్యపుస్తకం యొక్క ప్రారంభంలోని పుటలలో పొందుపరిచిన అధ్యయన' నిష్పత్తులను అందరూ తప్పకుండా బోధన సమయంలో దృష్టిలో ఉంచుకోవలసిన అవసరం ఉంది.
- ప్రతి పాఠాన్ని బోధించుటకు ప్రణాళిక చేస్తున్నప్పుడు అధ్యయన నిష్పత్తుల ప్రకారం పాఠంలోని అధ్యయన అనుభవాలు మరియు వివిధ కృత్యాలను పొందుపరచాలి.
- పాఠాలలో బహుళ విద్యా శాఖీయ దృష్టికోణం నుంచి వివిధ అధ్యయన అనుభవాలను యోచించడం జరిగింది. వాటిని ఒక శృంఖలగా ఆలోచన చేయండి. విద్యార్థులకు వివిధ విషయాల సహాయంతో ఏకీకృత పద్ధతితో సరళంగా అధ్యయనం జరుగునట్లు చూడండి.
- వివిధ కృత్యాల ఆధారంగా విషయం అధికంగా అర్థమగునట్లు చేయవచ్చును.
- విద్యార్థులకు వివిధ రకాల అనుభవాలను అందిస్తున్నప్పుడు భారతీయ జ్ఞాన ప్రణాళిక, పంచకోశాల గురించి కూడా తెలుసుకొనునట్లు జాగ్రత్త పడడం అవసరం.
- పరిసరాలలోని వివిధ అంశాల భద్రత, సంవర్ధనం, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, వైవిధ్యాలను పరిచయం.. చేయడం అవసరం. పాఠ్యపుస్తకంలోని ఈ భూమిక చిత్ర రూపంలో వ్యక్తం చేసే ముఖపృష్ఠం పై భారత దేశంలోని వైవిధ్యాన్ని చూపించుటకు భారత దేశ స్థూల మానచిత్రపటాన్ని ఉపయోగించడం జరిగింది. దేశాభివృద్ధి కోసం జాతీయ సమైక్యతను కాపాడుట చాలా అవసరం. ఈ స్పృహను అధ్యయన అనుభవాలను రూపొందించుచున్నప్పుడు దృష్టిలో ఉంచుకొనుట చాలా అవసరం.
- పుస్తకంలో స్థానిక పరిసరాలలోని అన్ని చారిత్రక కట్టడాలు, మహాపురుషుల వివరాలు మొదలగునవి పుటల సంఖ్య పరిమితి వల్ల వివరంగా ఇవ్వడం సాధ్యపడలేదు. అందువలన అధ్యయనంలో స్థానిక పరిసరాలలోని వివిధ ఉదాహరణలను పొందుపరచండి. ఉపక్రమాలు కృత్యాలలో స్థానిక అంశాలను చేర్చడం అవసరం.
- మన అవసరాలు వాటిని నెరవేర్చుకొనుటలో కలిగే సమస్యలు, పర్యావరణ సంరక్షణ, జలసాక్షరత అను ముఖ్యమైన విషయాలను కూడా సరళ భాషలో, వివిధ అనుభూతుల ఆధారంగా విద్యార్థుల్లో జాగృతిని ఏర్పరచడం అవసరం.
- మన పరిసరాలలోని చారిత్రక కట్టడాల పరిచయం, వాటిని సంరక్షించుకొనుట ఎంత ముఖ్యమో విద్యార్థులకు అర్థమగునట్లు చెప్పండి.
- ఆశయం యొక్క తీవ్రత పెరగకుండా ఉండుటకు పాఠ్యపుస్తకంలో ప్రతి అంశం యొక్క వివరాలు సవిస్తరంగా పాఠంలో ఉదాహరణలతో పాటు స్పష్టీకరణలు ఇవ్వడం సాధ్యం కాదు. ఉపాధ్యాయులు అధ్యయనానికి పూర్వం వివిధ సందర్భాల ఆధారంగా విద్యార్థులకు ఆశయం అధిక సరళంగా అర్థమగుటకు అవసరమైన వివరాలు ఆయా సందర్భాలలో ఇవ్వడం అవసరం.
- ఉపాధ్యాయులు విజ్ఞానయాత్రల ద్వారా క్షేత్ర సందర్శనం చేయించాలి. విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం కలిగించాలి. ఉదాహరణకు బాలానంద సమ్మేళనాలు, కట్టడాలను సందర్శించుట, వివిధ వస్తు ప్రదర్శనశాలలను సందర్శించుట, పరిసరాల సందర్శన మొదలగునవి.
- విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కోసం అవసరమైన వివిధ పోటీలను నిర్వహించండి.
- ఉపాధ్యాయుల కోసం, ఈ పేజి ప్రకారం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు బోధన-అభ్యసన ప్రక్రియతో సంకేత భాషను (Sign Language ) మరియు ఇతర అనుబంధ బోధనా పద్ధతులను ఉపయోగించాలి. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సాధ్యమైన ఏవిధంగానైనా తమనుతాము వ్యక్త పరచుకోవడానికి అవకాశం కల్పించాలి.

# విషయ సూచిక


| పాఠముల పేర్లు | పుట సంఖ్య |
|---|---|
| 1. మన కుటుంబం | 1 |
| 2. కుటుంబ వంశావళి | 7 |
| 3. మా పాఠశాల | 11 |
| 4. బజారు | 18 |
| 5. మన అవసరాలు మరియు సమస్యలు | 26 |
| 6. జలసాక్షరత | 37 |
| 7. భారతీయ సంప్రదాయాలు మరియు సాంస్కృతిక వైవిధ్యం | 44 |
| 8. రవాణా సౌకర్యాలు | 52 |
| 9. చారిత్రక కట్టడాలు | 59 |
| 10. వీర గాథలు మరియు విప్లవ గాథలు | 65 |
| 11. పర్యావరణ పరిరక్షణ: నా బాధ్యత | 70 |
| 12. జాతీయ సమైక్యత | 76 |
| 13. పదండి! విందాం, మాట్లాడుదాం, అర్థం చేసుకుందాం. | 80 |



# 1. మన కుటుంబం





మీనా ఇంటిలో చాలా సందడి మొదలైంది. రెండు రోజుల్లో ఆమె అన్నయ్య అఖి పెళ్లి ఉంది. అందువలన ఇంటిలో ఉత్సాహ వాతావరణం ఏర్పడింది. వదిన వస్తుందని మీనా చాలా ఆనందంగా ఉంది. మీనా బాబాయ్ పిన్ని మరియు వారి కుమారుడు (అన్నయ్య/తమ్ముడు), మామయ్య, ఆత్తయ్య వారి కుమార్తె (మరదలు / వదిన), పెద్దమ్మ, పెద్దమ్మ కుమారుడు, కుమార్తె, అత్తయ్య, అత్తయ్య కుమార్తె ఇలా అందరూ బంధువులు పెళ్లి కారణంగా అక్కడ కలుసుకున్నారు. మామయ్య, అత్తమ్మ వారి నాలుగు సంవత్సరాల మనవడిని కూడా వెంట తీసుకొచ్చారు. అందరు అతనితో ఆడుకొనుటలో నిమగ్నమై యున్నారు. అతన్ని జాగ్రత్తగా చూసుకుంటున్నారు.

మీనా తల్లియొక్క తల్లిదండ్రులు మరియు తండ్రియొక్క తల్లిదండ్రులు ఇరువైపు తాతయ్యలు, బామ్మలు రావడంతో మీనాను చాలా గారాబంగా చూసుకుంటున్నారు. మీనా మరియు ఆమె సోదరులు పెద్దలకు సహాయం చేస్తున్నారు. బామ్మ-తాతయ్యలు అన్ని పనులపై దృష్టి పెడుతున్నారు. వచ్చిన అతిథులను స్వాగతిస్తున్నారు. బంధువులందరు ఒకరితోనొకరు కలిసిపోయి ఆడుతూపాడుతు పనులు చేస్తూ ఉన్నారు.



### గుర్తించండి చూద్దాం.

**బంధుత్వాన్ని గుర్తించండి-** తండ్రి సోదరుడు, అమ్మ సోదరి, అత్తమ్మ కూతురు, పెద్దమ్మ కుమారుడు.



### చెప్పుకోండి చూద్దాం!

- మీరు అమ్మానాన్నలకు ఏ పనుల్లో సాయం చేస్తారు?
- వాటిలో మీకు నచ్చిన పనులు ఏవి?



మీనా కుటుంబంలో ఆమె అమ్మానాన్నలు, పెదనాన్న-పెద్దమ్మ, నానమ్మ-తాతయ్య మరియు సోదరి-సోదరుడు కలిసి ఉంటారు. సీమ, మీనాకు సొంత అక్కయ్య. అన్నయ్య అభి మీనా మరియు సీమలకు దాయాది (జ్ఞాతి) సోదరుడు. ఎందుకంటే అతడు మీనా యొక్క పెదనాన్న- పెద్దమ్మల కుమారుడు. అనగా మీనా మరియు సీమక్క వీరిద్దరు అభి అన్నయ్యకు దాయాది చెల్లెండ్రు.

**మనం ఈ విధంగా మన కుటుంబ పట్టికను తయారు చేద్దామా!**




**కుటుంబం అనగా ఒకరితోనొకరు బంధుత్వం కలిగిన మనుషుల సమూహం. వాటి రకాలు కింది విధంగా -**



పెద్ద కుటుంబం

**పెద్ద కుటుంబం :** ఏ కుటుంబంలోనైతే తల్లిదండ్రులు, నానమ్మ-తాతయ్య, పెదనాన్న-పెద్దమ్మ (బాబాయ్ -పిన్ని) దాయాది అన్నదమ్ములు, అక్కచెల్లెండ్రు కలసి ఉంటారో అది పెద్ద కుటుంబం. దానినే సమిష్టి కుటుంబం అంటారు.



చిన్న కుటుంబం

**చిన్న కుటుంబం :** ఏ కుటుంబంలో నైతే తల్లిదండ్రులు మరియు వారి పిల్లలు కలసి ఉంటారో ఆ కుటుంబాన్ని చిన్న కుటుంబం అంటారు.

**విస్తారిత కుటుంబం :** మన అమ్మవైపు మరియు నాన్న వైపు బంధువులు అనగా 'మన విస్తారిత కుటుంబం' అవుతుంది. విస్తారిత కుటుంబంలోని సభ్యులు ఒకే ఇంటిలో కలిసి జీవించరు. కాని సందర్భం వచ్చినపుడు ఒకరికొకరు సహాయం చేసుకుంటారు. ఒకరిపట్ల ఒకరు జాగ్రత్తలు తీసుకుంటారు. ఒకరి కొకరు సుఖ-దుఃఖాలలో పాలు పంచుకుంటారు.


విస్తారిత కుటుంబం

**ఒంటరి తల్లి/తండ్రి కలిగిన కుటుంబం:** కొన్ని కుటుంబాలలో అమ్మానాన్నలలో ఎవరో ఒకరు మాత్రమే పిల్లలను చూసుకుంటారు. వారిని పెంచుతారు. అటువంటి కుటుంబాన్ని 'ఒంటరి తల్లి/తండ్రి కలిగిన కుటుంబం' అంటారు.


ఒంటరి తల్లి/తండ్రి కలిగిన కుటుంబం



### చర్చించండి.

- మీనా కుంటుంబం ఏ రకమైనది?
- మీ కుటుంబం ఏ రకమైనది?

సీమక్క మిత్రురాలు సుష్మిత మరియు యాస్మిన్లు గుమ్మం ముందు అందమైన రంగవల్లి వేశారు. అభి అన్నయ్య, మిత్రుడు డేవిడ్ మరియు గురుదీప్‌లు పూలతోరణాలతో ఇంటిని అలంకరించారు.



మీనా పొరుగువారు కూడా సాయం చేయడానికి వచ్చారు. ఎవరి ఇంటిలోనైనా ఏదేని శుభకార్యం ఉంటే అందరు కలిసి దానిని నిర్వహిస్తారు. అవసరమైనపుడు ఒకరికొకరు సహాయం కూడా చేస్తారు. కిందటి సంవత్సరం మీనా తాతయ్య అనారోగ్యంగా ఉన్నప్పుడు ఆమె పొరుగువారు చాలా సహాయం చేశారు. సెలవురోజుల్లో సాయంత్రం వేళల్లో పొరుగున ఉండే చిన్నపిల్లలు మీనా ఇంటి వాకిట్లో గుమికూడుతారు. మీనా నానమ్మ వారికి మంచి మంచి కథలు చెబుతుంది.



### చెప్పుకోండి చూద్దాం!

పొరుగువారితో మీరు ఏ పండుగ- శుభకార్యం నిర్వహిస్తారు?



### మీకు తెలుసా?

మనం స్వయంగా: మన కుటుంబం, మిత్రులు-మిత్రురాండ్రు, సహచరులు, పొరుగువారు మొదలగు వారు మన సమాజంలోని భాగాలు. వివిధ కుటుంబాలు కలిసి సమాజం అవుతుంది.

మీనా ఇంటిలో ఒక కుక్క మరియు ఒక పిల్లి ఉన్నవి. ఇంటిలో ఇంత మందిని చూసి మోతి అనే కుక్కకు చాలా ఆనందం కలిగింది. అది తోకనాడిస్తూ ఇల్లంతా తిరుగుతుంది. భోజనం తరువాత బంధువు లందరు వైకుంఠపాళి (పాము-నిచ్చెన) ఆడుతూ కూర్చున్నారు. అప్పుడు మోతీ కూడా అక్కడ కూర్చున్నది. మని, పెంపుడు పిల్లి మాత్రం అలవాటు ప్రకారం పాలు త్రాగి ఒక మూల గాఢంగా నిద్రపోయింది.



వైకుంఠపాళీ ఆడుతూ...

మీనా ఇంటి వాకిట్లో ఒక మూలకు రెండు మట్టికుండలు ఉన్నాయి. మీనా రోజూ వాటిలో పక్షుల కోసం నీరు మరియు ధాన్యపు గింజలు పెట్టేది.

- మన పరిసరాలలోని వృక్షాలు, జంతువులు-పక్షులు మన జీవనంలో ముఖ్యమైన అంశాలు.
- మనం మొక్కలను నాటుతాం, వివిధ జంతువుల, పక్షుల పట్ల జాగ్రత్త వహిస్తాం.
- మనం వివిధ పండుగలు-ఉత్సవాల సందర్భంగా కలుసుకొని ఆనందంగా జరుపుకుంటాం.

ఇక రాద్దామా.

| పనులు | ఇంటిలో ఈ పనిని ఎవరు చేస్తారు? |
|---|---|
| వంట చేయుట | |
| ఇంటిని శుభ్రం చేయుట | |
| బట్టలు ఉతుకుట | |
| బజారుకి వెళ్ళి సరుకులు కొనుగోలు చేయుట | |
| పెద్దలు అనారోగ్యంతో ఉన్న వారిని చూచుకొనుట | |

చిత్రాలలోని వ్యక్తులు ఏం చేస్తున్నారో గడులలో రాయండి.









కుటుంబం చిన్నదైనా పెద్దదైనా కుటుంబంలోని సభ్యులు కలసిమెలసి ఉమ్మడిగా జీవిస్తారు. ఒకరిపట్ల ఒకరు జాగ్రత్త వహిస్తారు. ఒకరికొకరు సహాయం చేసుకుంటారు. పనులను పంచుకుంటారు. వారిలో ఒకరిపట్ల ఒకరికి ప్రేమ, ఆదరణభావం ఉంటుంది. కుటుంబంలోని వాతావరణం సురక్షితమైనదిగా ఉంటుంది. వేరువేరు సంస్కృతుల అనేక కుటుంబాలు కలిసి సమాజం తయారు అవుతుంది. ఇటువంటి ఆనందకరమైన కుటుంబాలు కలిసి ఆనందమయమైన సమాజం ఏర్పడుతుంది.



### చేసి చూడండి.

- ✻ మీ విస్తారిత కుటుంబంలోని సభ్యుల జాబితా తయారు చేయండి.
- ✻ పొరుగు కుటుంబంలోని సభ్యుల వివరాలను సేకరించండి.



## స్వీయ అధ్యయనం

**ప్ర, 1 ఎవరో రాయండి.**

అ) మామయ్య-అత్తమ్మ వెంట వచ్చిన ____________

ఆ) అన్ని పనులను చూచుకొనేది ____________

ఇ) పెద్దలకు సహాయం చేసేది ____________

ఈ) మీనా యొక్క దాయాది అన్నయ్య ____________

**ప్ర.2 ఎవరెవరు ఉంటారో రాయండి.**



చిన్న కుటుంబం

--------------------------
--------------------------
--------------------------
--------------------------



ఒంటరి తల్లి/తండ్రి కలిగిన కుటుంబం

--------------------------
--------------------------
--------------------------
--------------------------



పెద్ద కుటుంబం

--------------------------
--------------------------
--------------------------
--------------------------

**ప్ర. 3 మీ కుటుంబంలోని కింది సభ్యులు ఏం చేస్తారో రాయండి.**

అ) అమ్మ ..........................................................

ఆ) నాన్న ..........................................................

ఇ) నానమ్మ ..........................................................

ఈ) తాతయ్య ..........................................................

ఉ) నేను ..........................................................

ఊ) నా సహోదరులు ..........................................................

**ప్ర. 4) కింది వాక్యాలను సరిచేసి రాయండి.**

అ) సీమక్క మీనా యొక్క దాయాది సోదరి.

..........................................................

ఆ) విస్తారిత కుటుంబంలో కేవలం తండ్రివైపు చుట్టాలు ఉంటారు.

..........................................................

ఇ) పెంపుడు జంతువులు కుటుంబంలోని సభ్యులు కారు.

..........................................................

**ప్ర. 5 రెండు నుండి మూడు వాక్యాలలో జవాబులు రాయండి.**

అ) అభి అన్నయ్య పెండ్లి కోసం ఎవరెవరు ఏమేమి సిద్ధం చేశారు?

ఆ) కుటుంబంలో మనకు సంబంధించిన ఏయే అవసరాలు తీరుతాయి?

ఇ) నీకు నచ్చిన పెంపుడు జంతువు ఏది? దాని గురించి నీవు ఏయే జాగ్రత్తలు తీసుకుంటావు?

### ఉపక్రమం

- నీ కుటుంబంలోని బంధువుల ఫోటోలను సేకరించి, అల్బమ్లో అతికించి, వాటి కింద ఫోటోలోని వ్యక్తి నీకు ఏ రకమైన చుట్టమో రాయుము.
- నీ పరిసరాలలోని పెంపుడు జంతువుల, పక్షుల జాబితా తయారుచేయుము.

***



# 2. కుటుంబ వంశావళి

బీరువాను సర్దుతున్నపుడు వర్షకు తన అమ్మానాన్నల పెళ్లి అల్బమ్ దొరికింది. ఆల్బమ్ను తిరగేస్తున్నపుడు ఆ కాలంలో నేడు కనిపించే వ్యక్తులను చూస్తున్నపుడు కొంత వేరుగా కనిపించ సాగారు. అందులో అమ్మానాన్నలతో బాటు మొత్తం కుటుంబం యొక్క ఫోటో ఉంది. వర్ష ఆ ఫోటో గురించి తన అమ్మను అడిగింది. అమ్మ చెప్పడం ప్రారంభించింది. ఆమె ఇలా అన్నది, 'వర్షా ఇది మన కుటుంబ సభ్యులందరు ఉన్న ఫోటో. అందులో నీకు ఎవరెవరు తెలుసో గుర్తించు.' వర్ష ఫోటోను సరిగా చూసి తెలిసిన వ్యక్తుల, చుట్టాల పేర్లు చెప్పింది. కొందరు వ్యక్తులను మాత్రం గుర్తించలేకపోయింది.

''అమ్మా, ఈ ఫోటోలో ఎవరున్నారు?'' వర్ష అడిగింది. అమ్మ అన్నది, ''వర్షా ఈమె మీ నాన్నగారి నానమ్మ.'' వర్ష నాన్నగారి నానమ్మను అనగా ముత్తవ్వను చూసి ఆనంద పడింది. అందువల్ల ఆమె తన అమ్మానాన్నలు, అమ్మానాన్నల తల్లిదండ్రులు అనగా ఆమె నానమ్మ-తాతయ్యలు మరియు ఆయన తాతయ్య తల్లి వంటి రక్తసంబంధీకుల ఫోటోలను చూచింది. అందులో ఆమెకు తన నాన్న-తాతయ్య-వ ుత్తాత ఇలా మూడు తరాల పరిచయం జరిగింది. తరం అనగా ప్రతి కుటుంబంలోని పూర్వీకులు. ఇప్పుడు ఇదే చూడండి. వర్ష, ఆమె అమ్మానాన్నలు, నానమ్మ-తాతయ్యలు మరియు వారి తల్లిదండ్రులు. వీరివల్ల వర్షకు ఆమె కుటుంబం యొక్క 'వంశావళి'ని తయారు చేయగలిగింది.



నేను మీ నాన్న తల్లిని, నే ను నీకు ఏమవుతాను?

------------------------------

నేను మీ నాన్న కొడుకును, నేను నీకు ఏమవుతాను?

------------------------------

నేను మీ అమ్మకు తల్లిని, నేను నీకు ఏమవుతాను?

------------------------------

నేను మీ అమ్మకు నాన్నను, నేను నీకు ఏమవుతాను?

------------------------------

**నేనెవరో చెప్పుకోండి చూద్దాం?**



నేను మీ నాన్నకు నాన్నను, నేను నీకు ఏమవుతాను?

------------------------------

నేను మీ నాన్న సోదరున్ని, నేను నీకు ఏమవుతాను?

------------------------------

నేను మీ నాన్న కూతుర్ని, నేను నీకు ఏమవుతాను?

------------------------------

నేను మీ నాన్న సోదరిని, నేను నీకు ఏమవుతాను?

------------------------------

## వంశావళి

వంశావళి అనగా కుటుంబంలోని సభ్యుల తరాన్ని అనుసరించి క్రమంగా కూర్పు చేయుట. ఇందులో అమ్మానాన్నలు, బామ్మ-తాతయ్యలు, ముత్తవ్వ- ముత్తాతలు అలా తరాల పేర్లు ఉంటాయి.

వంశావళి అనునది మన కుటుంబం యొక్క చిన్న చరిత్ర. మన కుటుంబ చరిత్ర వంశావళి నుండి తెలుస్తుంది. మన కుటుంబంలోని పూర్వీకులు ఎవరెవరో తెలుసుకొనవచ్చును.

**మన వంశావళిలో కుటుంబంలోని వ్యక్తుల పేర్లు మరియు ఇంటిపేర్లు తెలుస్తాయి.**



**అర్థం చేసుకుందామా.**




వర్ష కుటుంబ వృక్షం



### వంశావళి ఎందుకు అభ్యసింపబడుతుంది?

* **కుటుంబ చరిత్రను పరిశోధించుటకు :** కుటుంబ చరిత్ర మరియు పూర్వీకుల వివరాలు తెలుసుకొనుటకు మనం వంశావళిని అభ్యసిస్తాము.
* **బంధుత్వం తెలుసుకొనుటకు :** కుటుంబంలోని సభ్యుల బంధుత్వం మరియు వారికి ఒకరితో ఒకరికి ఉన్న బాంధవ్యం వంశావళినుండి తెలుస్తుంది.
* **వంశం వివరాలు తెలుసుకొనుటకు :** ఈ పద్ధతి ఒక వ్యక్తి లేక కుటుంబం యొక్క మూలాలను గుర్తించుటకు దోహదపడుతుంది.

### వంశం వివరాలు తెలుసుకొనుటకు?

కుటుంబ వంశావళి నమోదు ఒక పెద్ద చెట్టు అనగా కుటుంబ వృక్ష రూపంలో చేయబడుతుంది. ప్రతి కొత్తతరం జన్మించడం అనగా వంశవృక్షం విస్తరణ జరుగుట, వంశవృక్షం వలన కుటుంబంలోని సభ్యులందరికి తమ పూర్వీకుల వివరాలు లభిస్తాయి. దీని ద్వారా కొత్తతరానికి పాతతరం పరిచయం అవుతుంది.



## స్వీయ అధ్యయనం

**1. సరైన విధంగా జతపరచండి:**

| 'ఆ' సమూహం | జవాబులు | 'బ' సమూహం |
|---|---|---|
| 1. అమ్మ సోదరుడు | ------------- | (అ) అత్త |
| 2. నాన్న సోదరి | ------------- | (ఆ) బాబాయ్/పెదనాన్న |
| 3. అమ్మ సోదరి | ------------- | (ఇ) మామ |
| 4. నాన్న సోదరుడు | ------------- | (ఈ) పెద్దమ్మ/పిన్ని |

**ప్ర. 2 కింది వాక్యాలు తప్పొ లేక ఒప్పొ రాసి, తప్పైన వాక్యాలను సరిచేసి మరల రాయండి.**

అ) తరం అనగా కుటుంబంలోని పూర్వీకుడు. [ ]

-----------------------------------------------

ఆ) నాన్న వైపువారి అందరి ఇంటి పేర్లు ఒకే విధంగా ఉండవు. [ ]

-----------------------------------------------

ఇ) వంశావళి అధ్యయనం ద్వారా కుటుంబ చరిత్ర తెలియదు. [ ]

-----------------------------------------------

### ప్ర. 3 గుర్తించి రాయండి.

| | | | |
|---|---|---|---|
| ఒకసారి కొట్లాడుతాడు, ఒకసారి నవ్విస్తాడు, ఆడు తుండగా ఏడిపిస్తాడు, అమ్మ తయారుచేసిన తినుబండారం అతనికి లభిస్తుంది. అతడే నా ------------ | ప్రేమ వృక్షం, అనురాగపు పైకప్పు, ఆమె లేకుండా నాకు తోచదు, నా దేవత ఆమె అనగా నా ------------ | నాన్న సోదరి, నన్ను లాలిస్తుంది, నా కోసం తెస్తుంది ఆటవస్తువులు, తినుబండారాలు, ఆమె అనగా నా ------------ | అమ్మ సోదరుడు బయటకు వెళ్దామా అంటాడు, నవ్విస్తాడు, ఆడిస్తాడు, తినుబండా రాలను ఇస్తాడు అందుకే నాకు ఇష్టం. అతడు నా ------------ |

### ప్ర. 4 నీతో ఉన్న బంధుత్వం రాయుము.

అమ్మ వైపు బంధువులు :----------------------------------------------------------------------------

--------------------------------------------------------------------------------------------------

నాన్న వైపు బంధువులు : -------------------------------------------------------------------------

--------------------------------------------------------------------------------------------------

### ప్ర. 5 కింది ప్రశ్నలకు రెండు నుండి మూడు వాక్యాలలో జవాబులు రాయండి.

అ) కుటుంబ వంశావళి నుండి నీకు ఏ వివరాలు లభిస్తాయి?

ఆ) వంశావళి ఎలా తయారు చేస్తారు?

#### ఉపక్రమం

- మీ తల్లిదండ్రులతో చర్చించి నాన్నవైపు వంశావళిలోని సభ్యుల ఫోటో సేకరించి వంశవృక్షం తయారు చేయండి.
- మీ అమ్మ వైపు బంధువుల ఇంటి పేర్ల జాబితాను తల్లిదండ్రుల సహాయంతో తయారు చేయండి.

***



# 3. మా పాఠశాల



## మేము పాఠశాలకు వెళ్తాము

రాస్తాము,చదువుతాము అభ్యసిస్తాము
ఆడుతాము, దుంకుతాము, వ్యాయామం
చేస్తాము జ్ఞానం సంపాదిస్తాము
మేము పాఠశాలకు వెళ్తాము.

పాటలు పాడి, నాటక మేసి
చిత్రాలు గీసి, నృత్యం చేస్తాము
జ్ఞానం సంపాదిస్తాము
మేము పాఠశాలకు వెళ్తాము.

స్నేహితులార అల్లరి చేద్దాం
పెద్దయ్యాక పేరును
పొందుదాం దేశానికి
భవిష్యత్తు మనమే మేము
పాఠశాలకు వెళ్తాము.




నాకు మనస్ఫూర్తిగా పాఠశాల అంటే ఇష్టం.
మరి విజ్ఞానం పొందడంలో ఏముంది కష్టం.

పాఠశాల ఆటస్థలం రంగురంగుల జెండాలతో అలంకరించబడింది. పాఠశాల వార్షిక క్రీడలు జరుగుచున్నవి. పిల్లల కేరింతలు మారు మ్రోగుతున్నాయి. పరుగు పందెంలో రోహిత్ ప్రథమ బహుమతి గెలుచుకున్నాడు. రోహిత్ ప్రత్యర్థి మిహిర్, రోహిత్ను అభినందించాడు. తరువాత కబడ్డీ ఆట ప్రారంభమైనది. అందుకోసం నీతా జట్టు మైదానంలో దిగింది. పిల్లలు కేరింతలతో వారిని ఉత్సాహపరుస్తున్నారు.



ఆడపిల్లల కబడ్డీ ఆట

### చెప్పుకోండి చూద్దాం!

* పాఠశాల ఆటస్థలంలో మీరు ఏయే ఆటలు ఆడుతారు?

### పాఠశాల అనగా నేమి?

పాఠశాల అనగా మనం విద్యను అభ్యసించే స్థలం. అక్కడ మనం నియమాలను పాటించడం నేర్చుకుంటాం. పాఠశాలకు సమయానికి వెళ్ళటం, పాఠశాల దుస్తులు ధరించడం, పాఠశాల ప్రార్థన కొరకు వరుసలో నిలబడటం వీటినుంచి మనం క్రమశిక్షణ నేర్చుకుంటాం. పాఠశాలలో వేరు వేరు కుటుంబాలకు సంబంధించిన బాల బాలికలు విద్యాభ్యాసం కోసం వస్తారు. వారితో మనకు మిత్రుత్వం ఏర్పడుతుంది. మనం మన మిత్రులు-మిత్రురాండ్రతో కలసిమెలసి ఉంటాం. ఒకరికొకరు సహాయం చేసుకుంటాం. ఒకరి పట్ల ఒకరు జాగ్రత్త తీసుకుంటాం.

ఉపాధ్యాయుల పట్ల ఆదరభావం పెంపొందించుకుంటాం. పాఠశాలలోని ఉపాధ్యాయులు మనకు వేరు వేరు విషయాలను బోధిస్తారు. వారితో మనకు గురుశిష్యుల బంధం ఏర్పడుతుంది. సమాజంలో ఎలా నడచుకోవాలో మనం పాఠశాలలో నేర్చుకుంటాం. ఈ మొత్తం శిక్షణనుండి మనం మంచి నాగరికులం అవుతాము. మన జీవనంలో కుటుంబం మాదిరిగా పాఠశాలకు కూడా ప్రాముఖ్యత ఉంటుంది.

### మీకు తెలుసా?

పాఠశాల దుస్తులు (యునిఫాం) విద్యార్థుల్లో సమానత్వం, క్రమశిక్షణ మరియు ఏకత్వ భావనలను ఏర్పరుస్తుంది. పాఠశాల దుస్తుల వల్ల విద్యార్థుల్లో పాఠశాల పట్ల ప్రేమభావం ఏర్పడుతుంది. పాఠశాల దుస్తులు ఆ పాఠశాలకు గుర్తింపుగా ఉంటాయి.

**కింద ఇవ్వబడిన చిత్రంలో పాఠశాల కొరకు అవసరమైన సాధనాలు (ఉపకరణాలు) ఉన్నాయి. వాటిని గుర్తించి చిత్రం కింద దాని పేరును రాయండి.**

- **భౌతిక అంశాలు:** భవనం, నల్లబల్ల, సుద్దముక్కలు, డస్టర్, రాతబల్లలు (బెంచీలు), గంట, కాపీ పుస్తకాలు, పెన్సిళ్లు, చెరుపు రబ్బరు, సీసీ టీవీ-కెమెరాలు, ఫిర్యాదు పెట్టె, ప్రయోగశాల, మైదానం, ప్రహరీ గోడ, త్రాగునీటి వ్యవస్థ, మార్కర్, వైట్ బోర్డ్, స్మార్ట్ బోర్డ్, పలక, ర్యాంప్, గ్రంథాలయం, పెరడు, గణనయంత్ర విభాగం, ప్రథమ చికిత్స పెట్టె, బాలబాలికలకోసం స్వతంత్ర (మరుగు దొడ్లు) స్వచ్ఛతా గృహాలు, హ్యాండ్ వాష్ స్టేషన్, స్కూల్ బస్ మొదలగునవి.





## మీకు తెలుసా?



పాఠశాలలో మెట్ల ప్రక్కన ఏటవాలుగా ఉన్న చదునైన భాగాన్ని నిర్మిస్తారు. ఈ ఏటవాలు భాగాన్ని ర్యాంప్ అంటారు. ర్యాంప్ వల్ల దివ్యాంగులు చక్రాల కుర్చీపై కూర్చొని పాఠశాలకు రావటం-పోవటం సాధ్యపడుతుంది.

- **మానవ అంశాలు:** విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది, స్వచ్ఛత సిబ్బంది, పాఠశాల పోషణాహార వంట మనిషి మరియు సహాయకులు మొదలగు వారు.

విరాజ్ పాఠశాలలో పాఠశాల మంత్రిమండలి ఎన్నికలు ఉండెను. ముఖ్యమంత్రి, క్రమశిక్షణ మంత్రి, స్వచ్ఛతా మంత్రి, విద్యా మంత్రి, సాంస్కృతిక మంత్రి మరియు క్రీడా మంత్రి వీరిని పాఠశాల మంత్రిమండలి కొరకు ఎన్నుకోవలసి యుండెను. అందరు విద్యార్థులు ఓటు వేశారు. విరాజ్ సాంస్కృతిక మంత్రిగా ఎన్నుకోబడ్డాడు. దానివల్ల పాఠశాలలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాల బాధ్యత అతనిపై ఉంటుంది.



పాఠశాల మంత్రిమండలి ఎన్నికలు

కృత్యం-పాఠశాలలో స్వచ్ఛత వారం జరుపవలసి ఉంది. మీ తరగతిని మూడు జట్లుగా తయారుచేసి పనుల విభజనను కింది పట్టికలో చూపండి.

| 'అ' జట్టు | 'బ' జట్టు | 'క' జట్టు |
|---|---|---|
| ------------------------------ | ------------------------------ | ------------------------------ |
| ------------------------------ | ------------------------------ | ------------------------------ |

- పాఠశాలలో విద్యార్థులు పాఠశాలకు సంబంధించిన వేరువేరు పనుల బాధ్యతలను స్వీకరిస్తారు. పాఠశాల మనకు జ్ఞానాన్ని ఇస్తుంది.
- సమస్యలను సాధించడం నేర్పిస్తుంది. కలిసి పనిచేయడం నేర్పిస్తుంది కాబట్టి పాఠశాల అనునది సమాజం కోసం అత్యంత ప్రయోజనకరమైన సంస్థ.
- పాఠశాలలో ప్రతివారికి మాట్లాడే అవకాశం కలుగుతుంది. తమ ఆలోచనలను ప్రతిపాదించుట, ఇతరుల ఆలోచనలను, అభిప్రాయాలను వినే అలవాటు ఏర్పడుతుంది. పాఠశాలలో మనం ప్రజాస్వామ్య విలువలు నేర్చుకుంటాం.

ఈ విధంగా మన దేశ పరిపాలన జరుగుతుంది. దీనినే 'ప్రజాస్వామ్యం' అంటారు.



## చెప్పండి చూద్దాం!

- ✻ మీకు మీ పాఠశాలలో ఏ చోటు చాలా నచ్చుతుంది? ఎందుకు?
- ✻ ఒకవేళ నిన్ను ఒకరోజుకోసం ఉపాధ్యాయున్ని చేస్తే నీవు ఏం తయారుచేస్తావు?

## చేసి చూడండి.

నిరంజన్ మానచిత్రపటం గీసాడు.

నీవు నీ ఇంటినుండి పాఠశాల వరకు గల మానచిత్రపటాన్ని గీయుము.



ఇంటి నుండి పాఠశాల-మానచిత్రపటం నమూనా

**విద్యా హక్కు :** భారత ప్రభుత్వం 'బాలబాలికలకు ఉచిత మరియు నిర్బంధ విద్యాహక్కు చట్టం - 2009' అమల్లోకి తెచ్చింది. దాని ప్రకారం భారతదేశంలోని ప్రతి బాలుడు-బాలికకు విద్యా అధికారం లభించింది.

समग्र शिक्षा
Samagra Shiksha

### మీకు తెలుసా ?



మహాత్మా జోతిరావు ఫులే

మహాత్మా జోతీరావు ఫులే మరియు సావిత్రీబాయి ఫులే గారలు బాలికలకు విద్య లభించాలని చాలా శ్రమించారు. మహాత్మా జోతీరావు ఫులే 1 జనవరి 1848 రోజున పుణె భిడేవాడలో బాలికల పాఠశాలను ప్రారంభించాడు. ఇది మహారాష్ట్రలోని మొదటి బాలికల పాఠశాల. ప్రారంభంలో మహాత్మాఫులే మరియు సావిత్రీబాయి ఫులే వీరు ఇరువురు బాలికల పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేశారు. సావిత్రీబాయి ఫులే మొదటి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలుగా ఉండెను.




సావిత్రీబాయి ఫులే

## స్వీయ అధ్యయనం

**ప్ర. 1 జాబితా తయారు చేయండి.**

మీకు పాఠశాల లో నచ్చిన అంశాలు

| |
|---|
| |
| |
| |
| |
| |

**ప్ర. 2 క్రింద ఇవ్వబడిన అంశాలను కింది పట్టికలో వర్గీకరించి రాయండి.**

(భవనం, ఉపాధ్యాయుడు, మరుగుదొడ్డి, ప్రధానోపాధ్యాయుడు, పాఠశాల పోషణాహార వంటమనిషి, గ్రంథాలయం, విద్యార్థులు, ప్రయోగశాల, ర్యాంప్, తల్లిదండ్రులు, మైదానం, ఫిర్యాదు పెట్టె, గణనయంత్రం (కంప్యూటర్) విభాగం)

| భౌతిక అంశాలు | మానవ అంశాలు |
|---|---|
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |

**ప్ర. 3 క్రింది కృత్యం పూర్తి చేయండి.**

**పాఠశాలలో కింది వ్యక్తుల పనుల గురించి ఒక వాక్యం రాయండి.**



పాఠశాల పోషణాహార వంటమనిషి



తరగతి ఉపాధ్యాయుడు

తరగతి మిత్రుడు



తల్లిదండ్రులు



ప్రధానోపాధ్యాయుడు



స్వచ్ఛతా మంత్రి

ప్ర. 4 ఇక్కడ నీవు ఏం చేస్తావు?



పఠన మూల



ఆటస్థలం



పెరటి తోట

ప్ర. 5 పాఠశాలలో నేర్చుకొనే అంశాలను రాయండి.

**ఉపక్రమం**

- దివ్యాంగ విద్యార్థుల కొరకు ఎలాంటి సౌకర్యాలు ఉండాలి? ఉపాధ్యాయుల సహాయంతో వివరాలు సేకరించి రాయండి.
- పాఠశాల అధ్యయనం కొరకు సాంకేతిక పరిజ్ఞానం యొక్క ఉపయోగంపై మిత్రులతో చర్చించి, సాంకేతిక పరిజ్ఞానం యొక్క ఉపయోగాలను రాయండి.

***

# 4. బజారు




బాలానంద సమ్మేళనం-పిల్లలు వివిధ వస్తువులను అమ్ముతున్నారు, తల్లిదండ్రులు కొనుగోలు చేస్తున్నారు.

విద్యార్థులు బాలానంద సమ్మేళనంలో అమ్మకం-కొనుగోలు కొరకు పెట్టిన వివిధ వస్తువుల దుకాణాలు అనగా బాజారుకు మరోరూపం. నేహా మరియు సలీల్ బాలానంద సమ్మేళనంలో స్వయంగా 'తయారు చేసిన శుభాకాంక్షల (గ్రీటింగ్) కార్డులు అమ్మకానికి పెట్టారు'. సమ్మేళనం పూర్తయిన తరువాత వారు లెక్కలు చేస్తూ ఉండిరి. ''అరే సలీల్, మనకు చాలా డబ్బులు వచ్చాయి. లాభం కూడా వచ్చింది.'' నేహా ఆనందంగా అన్నది. ''ఇకపై మనం

శుభాకాంక్షల కార్డులతో బాటు దీపాలకు రంగులు వేసి అమ్మకానికి పెడదాం''.

## చెప్పుకోండి చూద్దాం!

- మీరు ఎప్పుడైనా బాలానంద సమ్మేళనంలో పాల్గొన్నారా? మీరు కొనుగోలు చేశారా లేక అమ్మకం చేశారా?
- రాబోయే సమయంలో బాలానంద సమ్మేళనంలో మీకు ఏ వస్తువులు అమ్మకం చేయడం ఇష్టం?

బజారు (అంగడి) అనగా వివిధ రకాల వస్తువుల అమ్మకం-కొనుగోలు చేయబడే చోటు. వస్తువుల అమ్మకం చేసేవాడిని 'అమ్మకందారు' (విక్రేత) అని అంటారు. వస్తువులను కొనుగోలు లేక ఖరీదు చేసే వాడిని 'కొనుగోలుదారు' (గ్రాహకుడు) అని అంటారు. బజారు వద్ద అనేక మంది కలుసుకొంటారు.



### మీకు తెలుసా?

బజారు అనేక రకాలుగా ఉంటుంది. బజారు పట్టణంలో కూడా ఉంటుంది. గ్రామంలో కూడా ఉంటుంది.




మనం మొదట గ్రామంలోని వారపు బజారు (సంత)కు వెళ్దామా.

ఇది రఘు మరియు రమా ఉండే గ్రామంలోని బజారు. వారు తల్లిదండ్రులతోబాటు బజారుకు వచ్చారు. ఇది వారపు బజారు. వారపు సంత అనగా వారంలోని ఏదేని ఒక నిర్దిష్టమైన రోజు ఏర్పాటు చేసే బజారు. అక్కడి బజారు ప్రతి బుధవారం జరుగుతుంది. గ్రామంలోని ప్రజలు వారపు బజారు కొరకు ఉత్సాహంతో ఎదురు చూస్తారు. చుట్టుప్రక్కల గ్రామాలలోని రైతులు పొలంలోని తాజా కాయగూరలు, ఆకుకూరలు, ధాన్యం అమ్మకానికి తెస్తారు. అనేకమంది హస్తకళా కారులు వివిధ వస్తువులను అమ్మకానికి తెస్తారు. ప్రస్తుతం పట్టణాలలో కూడా వారపు బజారు జరుగుతుంది. అక్కడి కొనుగోలుదార్లు మరియు అమ్మకందార్లకు ఒకరితో నొకరికి మంచి పరిచయం జరుగుతుంది. వారపు బజారు కారణంగా ప్రజలు ఒకరినొకరు కలుసుకుంటారు.



వారపు బజారు (సంత)

గ్రామసమీపంలోని ఖాళీ స్థలంలో వారపు బజారు ఏర్పాటు చేయబడింది. బజారులో కొందరు విక్రేతలు నేలపై చాపలు పరచుకొని కూర్చొని ఉన్నారు. కొందరు కర్ర బల్లలపై తాత్కాలిక దుకాణాలను ఏర్పాటు చేసుకొన్నారు. ఆకుపచ్చని కూరగాయలు, రంగురంగుల పూవులు, తాజా పండ్లు, మసాలా దినుసులు, అప్పడాలు-వడియాలు, తినుబండారాలు-మిఠాయిలతో బజారు అందంగా తయారు చేయబడింది. నూలు పంచెలు, టోపీలు, చీరెలు, మట్టి మరియు లోహపు పాత్రలు, గిన్నెలు, వ్యవసాయ పనిముట్లు ఇలా ఎన్నో వస్తువులు అమ్మకానికి ఉంచబడినవి. కొనుగోలుదారులను ఆకర్షించడానికి అమ్మకందార్లు తమ వస్తువుల గురించి బిగ్గరగా అరుస్తూ ప్రకటిస్తున్నారు. కొన్ని చోట్ల కొనుగోలుదార్లు మరియు అమ్మకందార్ల మధ్య వస్తువుల ధరపై బేరాలు జరుగుతున్నాయి. మొత్తంగా బజారులోని వాతావరణం ఉత్సాహం మరియు కోలాహలంతో నిండిపోయింది.

తండ్రి చెప్పినట్లుగా రఘు, ఏయే వస్తువులు ఖరీదు చేయాలో ఒక జాబితాను ఇంటిలోనే తయారుచేసుకొని వచ్చాడు.

**రమ కొన్ని చిన్న, పెద్ద బట్టసంచులను తనవెంట తీసుకొని వచ్చింది.**



**ఆలోచించండి.**

**బజారుకు వెళుతున్నపుడు ఎల్ల వేళలా బట్టసంచులను మీ వెంట ఎందుకు తీసుకెళ్తారు?**

మరుసటి రోజు ఇంటిలో కొందరికి ఉపవాసం ఉండడం వలన పండ్లు కొనవలసి ఉంది. తాజా పండ్లబండి బజారు ప్రారంభంలోనే ఉంది. బండిపై అన్ని రకాల పండ్లు బాగుగా అమర్చబడి ఉన్నవి.

''నమస్తే బాబాయ్ ఒక డజను అరటిపండ్లు ఇవ్వు''. రఘు అన్నాడు.

''నాన్నా! జామపండ్లు కూడా తీసుకో''. పచ్చని జామపండ్లవైపు చూస్తూ రమ అన్నది.

''మంచిది! అన్నా ఒక కిలో జామపండ్లు ఇవ్వు''. నాన్న ఒక డజన్ అరటిపండ్లతోబాటు ఒక కిలో జామపండ్లు తీసుకొన్నాడు. కూరగాయలు తీసుకొంటున్నపుడు రమ అన్నది, ''నాన్న కాకర కాయలు, సోపుకూర తప్పించి ఏవైనా తీసుకో''.

అప్పుడు రమను ఒప్పించడానికి నాన్న ఇలా అన్నాడు, ''రమా! కొన్ని ఇష్టమని కాదు, కాని అవసరమని చేయవలసి వస్తుంది. ఆహారం విషయంలో కూడా అలాగే చేయాలి. ప్రతి కూరగాయలో విశిష్టమైన పోషకాలు ఉంటాయి. అవి మన శరీరానికి లభించాలా వద్దా? తీపి, చేదు, వగరు, ఉప్పు, పులుపు మరియు కారము ఇలా అన్ని రుచులు మనకు కావాలి. అప్పుడే మన ఆరోగ్యం బాగుంటుంది. నీకు నచ్చిన బెండకాయలు, రఘుకు నచ్చిన పాలకూర కూడా తీసుకుందాం''.

రఘు కొనుగోలు కొరకు తయారుచేసిన జాబితా గురించి నాన్నకు చెప్పాడు. ''నాన్న, ఇప్పుడు మన్‌సుఖ్‌లాల్ బాబాయ్ దుకాణం నుండి తీయటి పూస, నువ్వుండలు తీసుకోవలసి ఉంది. బామ్మ వత్తులకోసం దూది తీసుకురమ్మని చెప్పింది. ఒక చీపురుకట్ట తీసుకోవలసి ఉంది. ప్రక్కింటి పిన్ని బజారుకు రావటం కుదరని కారణంగా పచ్చడి కొరకు ఒక కిలో మిరపకాయలు తీసుకురమ్మని చెప్పింది''.

మొత్తం కొనుగోళ్లు పూర్తయిన తరువాత నాన్న రమ కోసం ఎరుపు-ఆకుపచ్చని లక్కగాజులు, రఘు కోసం బొంగరం తీసుకున్నాడు.

అంతలో రమకు ఎదురుగా ఉన్న దిక్కున రంగురంగుల గాజుమణులతో నిండిన పెద్ద గంపలు మరియు ఇత్తడి గంటలు కనిపించాయి. అక్కడ రమ స్నేహితురాలు వర్ష మరియు ఆమె తాతయ్య కొనుగోలు చేస్తూ ఉన్నారు.

''వారికి పశువుల కొట్టం ఉంది కదా. వారి తెలుపు-ఎరుపు ఎద్దులు మరియు కపిల ఆవు మెడలో మాల కొరకు రంగురంగుల మణులు మరియు గంట తీసుకొంటున్నారేమో. బైల్‌పోళా పండుగకు అలంకరణ కోసం అవసరమవుతాయి.'' నాన్న అన్నాడు.



### మీకు తెలుసా?

బజారు ఏ విధంగా జీవనావసర వస్తువులను కలిగి ఉంటుందో అలాగే పశువుల వారపు బజారు కూడా ఉంటుంది. సోలాపూర్ జిల్లాలోని సంగోలా వద్ద వారపు బజారు ఖిల్లారి ఆవులు-ఎద్దులకు ప్రసిద్ధమైనది. ఈ బజారులో ఆవులు, ఎద్దులు, గేదెలు, మేకలు-గొర్రెలు ఇలా ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయబడినవి. ఆదివారం ఈ బజారు ఉంటుంది. ఖిల్లారి ఎద్దులు, ఎద్దులబండి పరుగు పందేల కొరకు అత్యంత గిరాకీ ఉంటుంది. ఇలాంటి బజార్లు అనేక గ్రామాలలో కూడా ఏర్పాటు చేయబడతాయి.



సాంగోలా వద్ద జరిగే వారాంతపు పశువుల సంత

వేసవి కాలంలో పక్షులకొరకు నీటి సౌకర్యం ఏర్పాటు చేయుటకు రఘుకు మట్టిపాత్ర అవసరమైనది. మల్లప్ప దుకాణంలో మట్టిపాత్రలు బాగుంటాయి. అక్కడ నుండి ఒక పెద్ద మట్టి తబుకు తీసుకున్నాడు. తబుకు అనగా తాంబాళం లాంటి చదునైన పాత్ర. బజారులో నాన్న, రఘు మరియు రమ చెరకు రసం త్రాగారు. తరువాత కొనుగోలు చేసిన సామానుతో నిండిన సంచులు తీసుకొని ఇంటికి చేరుకున్నారు. రమ మరియు రఘులు కలిసి ఖర్చుచేసిన పైకం లెక్కలు రాసారు.

## సూపర్ మార్కెట్

అమ్మానాన్నలు అప్పుడప్పుడు సూపర్‌మార్కెట్‌కు వెళ్తారు. అక్కడ ఒకే దుకాణంలో కిరాణా సామానులు, కూరగాయలు, పావు-బిస్కెట్లు, సబ్బు శాంపూలు, సౌందర్య సామాగ్రి, ఇంట్లో వాడుకొనే వస్తువులు, లేఖనసామగ్రి ఇలాంటి వివిధ ఉపయోగకర వస్తువులు అమ్మబడే దుకాణాన్ని 'సూపర్ మార్కెట్' అని అంటారు. సాధారణంగా ఇటువంటి సూపర్ మార్కెట్లు పట్టణ ప్రాంతంలో ఉంటాయి.



సూపర్ మార్కెట్

## షాపింగ్ మాల్



షాపింగ్ మాల్

ఇది ఒక రకమైన బజారే. పెద్ద నగరాలలో బహుళ అంతస్తు భవనాలలో వివిధ రకాల వస్తువుల దుకాణాలు ఎన్నో ఉంటాయి. రాకపోకల కోసం కదిలే మెట్లు, లిఫ్టులు ఉంటాయి. మాల్‌లో కాయగూరలు - పండ్లు - ధాన్యాలతో బాటు ఆటవస్తువులు, బట్టలు, ఫర్నిచర్, ఎలెక్ట్రిక్ మరియు ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, ఇంట్లోవాడే వస్తువులు ఇలాంటి అన్ని వస్తువులు ఉంటాయి. ప్రజలకు కూర్చుండుటకు స్థలం ఉంటుంది. వేరు వేరు పదార్థాలు, పానీయాల స్టాళ్ళు కూడా ఉంటాయి. అక్కడ అన్నియును ఒకే కప్పు కింద (భవనంలో) లభిస్తాయి.

అన్ని ఉత్పత్తులపై ధరను తెలిపే స్టిక్కర్లు అంటించబడి ఉంటాయి. ఖరీదు చేసిన పిదప డబ్బులు చెల్లించుటకు ధరను తెలిపే స్టిక్కర్లపై బార్‌కోడ్ సిస్టమ్ ఉపయోగింపబడుతుంది. బార్‌కోడ్ స్కాన్ చేసి ధర చూడబడుతుంది. ఖరీదు రసీదు ఇవ్వబడుతుంది. కొనుగోలు చేసిన వస్తువుల బిల్లు చెల్లింపు నగదు రొక్కము ఇచ్చి లేక ఆన్‌లైన్ పద్ధతిలో చెల్లించబడుతుంది.



### మీకు తెలుసా?

సాధారణంగా బజారు అనగా ఎక్కడైతే ప్రతిరోజు క్రయ-విక్రయాలు జరుగుతాయో ఆ స్థలం. ఒక నిర్ధిష్టమైన రోజు లేక నిర్ధిష్టమైన కాలంలో ఏర్పాటు చేసే బజారును సంత అంటారు. దానినుండి సంత-బజారు అనే జంటపదం కూడా ఉపయోగించబడుతుంది. కేవలం పాత్రలు, కేవలం బట్టలు ఇలా ఒకే రకమైన వస్తువులు అమ్మేచోటును 'అంగడి' అంటారు. ఉదాహరణకు-బట్టల అంగడి.



### చెప్పుకోండి చూద్దాం!

- మీ ఇంటి సమీపంలో ఏ బజారు ఉన్నది? మీకు బజారుకు వెళ్ళడం ఇష్టమేనా?
- బజారు మనకు ఏం నేర్పిస్తుంది?

## జాగరూక కొనుగోలుదారులం అవుదాం.

వస్తువుల తయారీలో కల్తీ, వస్తువుల ధరల్లో పెంపు, బరువు, కొలతల్లో మోసం మొదలగురకాల మోసాలనుండి కొనుగోలుదారులను సంరక్షించుటకు కొనుగోలుదారుల ఉద్యమం అమలులోకి వచ్చింది. కొనుగోలుదారులు వస్తువులను కొనుగోలు చేస్తున్నపుడు వస్తువుల సరైన కొలతలు, సరైన ధరలను నిర్ధారించుకోవాలి.






## స్వీయ అధ్యయనం

**ప్ర. 1 పేర్లు రాయండి.**

అ) వస్తువులను అమ్మేవాడు.

ఆ) వస్తువులను కొనేవాడు.

ఇ) వస్తువులను క్రయ విక్రయములు చేసే చోటు

**ప్ర. బజారుల రకాలు మరియు అందులో అమ్మే వస్తువుల సంకల్పనా చిత్రాన్ని పూర్తి చేయండి.**



**ప్ర. 3 దుకాణంలో కొనుగోలు చేసిన వస్తువుల రసీదు చిత్రాన్ని చూసి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) దుకాణం ఏ రకమైనది? ---------------

2) రసీదులో కొనుగోలు చేసిన వస్తువుల పేర్లు రాయండి. ---------------

3) రసీదుపై ఉన్న కొనుగోలు తేదీ రాయండి. ---------------

4) రసీదు ఆధారంగా అమ్మకందారుకు మొత్తం ఎన్ని రూపాయలు ఇవ్వవలసి వస్తుంది? ---------------

5) అమ్మకందారు ఏమైనా తగ్గింపు ఇచ్చాడా? ఇచ్చినచో ఎన్ని రూపాయలు? ---------------

వస్తువుల కొనుగోలు జాబితా (టాక్స్ ఇన్వాయిస్)

GSTIN : 27ABCDE1234S1Z9.

# టాయ్ ఎన్ జాయ్

రంకాలా చౌపాటి, కొల్హాపూర్-416012

మొబైల్-9999900000

ఈమేల్ : toynjoy@gmail.com

ఇన్వాయిస్ నం. 25-26/099

ఇన్వాయిస్ తేది: 1 జనవరి 2026

| ఆట వస్తువులు | HSN సంఖ్య | పన్నుకు పాత్రమైన ధర | GST | | | | పన్ను యుక్త ధర |
|---|---|---|---|---|---|---|---|
| | | | CGST ధర | | SGST ధర | | |
| | | | ధర | పన్ను | ధర | పన్ను | |
| బ్యాటరీ ట్రేన్ | 9503 | ₹400 | 9% | 36 | 9% | 36 | ₹472 |
| ట్రయసికల్ | 9504 | ₹300 | 6% | 10 | 6% | 10 | ₹336 |
| | | | | | | | |
| | | | మొత్తం ధర | | | | ₹808 |

**ప్ర. 4 కింది పట్టికను పూరించండి. (ఉదా. స్థలం మరియు లభించే వస్తువులు)**

| వారపు బజారు | సూపర్ మార్కెట్ | షాపింగ్ మాల్ |
|---|---|---|
| ------------------------------ | ------------------------------ | ------------------------------ |
| ------------------------------ | ------------------------------ | ------------------------------ |
| ------------------------------ | ------------------------------ | ------------------------------ |
| ------------------------------ | ------------------------------ | ------------------------------ |

**ప్ర. 5 ఇలా ఎందుకు జరిగి యుండవచ్చునో కారణం రాయండి.**

1) బజారుకు వెళుతున్నపుడు రమ బట్ట సంచులను వెంట తీసుకెళ్ళింది.

2) కొన్ని విషయాలు ఇష్టం లేకున్నా, అవసరం కాబట్టి చేయవలసి వస్తుందని నాన్న రమకు చెప్పాడు.

3) అమ్మకందార్లు తమతమ వస్తువులను బిగ్గరగా అరచి ప్రకటిస్తూ ఉండిరి.

4) కొనుగోలు చేసే వస్తువుల జాబితా రఘు ఇంట్లోనే రాసుకొని వచ్చాడు.

**ప్ర. 6 కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా జవాబులు రాయండి.**

1) రమ తండ్రి బజారులో ఏమేమి కొనుగోలు చేశాడు?

2) వస్తువులు కొనుగోలు చేయునపుడు ఏ జాగ్రత్తలు తీసుకోవాలి? వాటి సూచనల పత్రం తయారు చేయండి.

3) బార్‌కోడ్ సిస్టమ్ ఎందుకొరకు ఉపయోగిస్తారు?

**ఉపక్రమం**

- పరిసరాలలోని బజారును సందర్శించి అక్కడ జరిగిన వ్యవహారాల వివరాలను రాయండి.
- మీ పరిసరాలలోని ఒక పేరుగాంచిన బజారు వివరాలను సేకరించి రాయండి.
- సూపర్ మార్కెట్, షాపింగ్ మాల్‌ను సందర్శించి అక్కడి అనుభవాలను రాయండి.

***





# 5. మన అవసరాలు మరియు సమస్యలు







పై చిత్రాన్ని పరిశీలించండి.

మానవునికి దైనందిన జీవనానికి అనేక అంశాలు అవసరమవుతాయి. నీరు, ఆహారం ఈ రెండు అంశాలను పై చిత్రంలో ఇవ్వబడినవి. మానవులకు ఇంకా ఏం అవసరమవుతాయో ఆలోచించి పైన ఇవ్వబడిన గడులలో రాయండి.

ప్రతిరోజు ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి రాత్రి నిద్రపోయే వరకు మీరు ఏం చేస్తారో గుర్తుకు తెచ్చుకోండి. అందుకోసం మీకు ఏ అంశాలు అవసరమవుతాయో ఆలోచించండి. ఆ అంశాలనే 'అవసరాలు' అంటారు.

ఏ అంశాలు లేకుండా మానవుడు జీవించడం కష్టమవుతుందో ఆ అంశాలను మానవుని 'ప్రాథమిక అవసరాలు' అని అంటారు.

***ప్రాథమిక అవసరాలు:** ఆహారం, వస్త్రం, ఆశ్రయం, ఆరోగ్యం, విద్య



**ఆలోచించండి.**

మన ఇంటిలో కుళాయి నీరు రెండు రోజులు రాకపోతే ఏమవుతుంది?



**అవసరమైన అంశాలు మరియు ఇష్టమైన అంశాలు:**

ఈ రెండింటిలో ఏమైనా భేదం ఉందా?

అవును తప్పకుండా ఉంది. అవసరం అనగా ఏవి లేకుండా మనం జీవించడం అసాధ్యం అవుతుందో ఆ వస్తువులు. ఉదాహరణకు, ఆహారం- నీరు లేకుండా మనం జీవించడం అసాధ్యం. అయితే ఇష్టమైన అంశాలు మన జీవనాన్ని అధిక సుఖవంతంగా, సౌకర్యవంతంగా చేస్తాయి. కాని ఇష్టమైన అ ంశాలు లేకున్నా జీవించడం సాధ్యమవుతుంది.

**రాజుకు మిఠాయి అంటే చాలా ఇష్టం. అతడు ప్రతిరోజు మిఠాయి తింటాడు. ఇది సరైనదేనా?**

అన్నీ అవసరాల అంశాలు ఇష్టమైనవిగా ఉండవు. అలాగే అన్ని ఇష్టమైన అంశాలు అవసరమైనవిగా ఉండాలని లేదు.

సంక్షిప్తంగా, అవసరాలను పూర్తి చేయవలసి వస్తుంది. కాని ఇష్టాలను అణచుకోవడం సాధ్యపడుతుంది.

**కిందివానిలో అవసరాలు ఏవో, ఇష్టాలు ఏవో నిర్ధారించండి. అవసరం ముందున్న స్థలంలో 'అవసరం' అని రాయండి. ఇష్టం ముందున్న స్థలంలో 'ఇష్టం' అని రాయండి.**

| | |
|---|---|
| 1. ధాన్యాలు ..................  ...................... | 2. వేఫర్స్/చాక్లెట్ ..................  ...................... |
| 3. శీతల పానీయాలు ..................  ...................... | 4. ఇల్లు ................  ...................... |
| 5. నీరు .................  ...................... | 6. ఆటవస్తువులు .................  ...................... |
| 7. బట్టలు ....................  ........... | 8. పుస్తకాలు .......................  ...................... |

ఇప్పుడు మనం మన ప్రాథమిక అవసరాల గురించి తెలుసుకుందాం.

**నీరు:** నీరు దాహాన్ని తీరుస్తుంది. నీరు మానవులకు అవసరమైనట్లు పశు పక్షులకు మరియు మొక్కలకు కూడా అవసరం. నీరు లభించకపోతే అవి కూడా జీవించడం సాధ్యం కాదు. అందుకే నీటిని 'జీవనం' అని అంటారు.

నీటికి మూలాధారం వర్షం కావడం వలన నీరు సార్వజనిక సంపదగా ఉంటుంది. దానిపై అందరికి హక్కు ఉంటుంది.



### చేసి చూడండి.

మీ ఇంటిలో నీరు ఎక్కడి నుండి మరియు ఎలా వస్తుందో సంకల్పనా చిత్రం సహాయంతో కింది గడులలో రాయండి.

వర్షం

↓

ముఖ్యమైన వనరు

↓

..............................................................

నీటి వనరులు - వివిధ జలాశయాలు, పాతాలు
(నదులు, ఆనకట్టలు, బావులు, ఆనకట్టలు, వాగులు, జలపాతాలు, కాలువలు మొదలగునవి.)

↓

..............................................................

ఎక్కడ నిలువ చేయబడును?
(ఆనకట్టలు, నీటి ట్యాంకులు, బావులు మొదలగునవి.)

↓

..............................................................

ఇంటివద్దకు ఎలా వచ్చును?
(బావులు, నీటి గొట్టాలు, కుళాయిలు, సార్వజనిక కుళాయిలు, జల శుద్ధీకరణ కేంద్రం మొదలగునవి.)

**ఆహారం:** మానవుడు జీవించుటకు నీటితో బాటు ఆహారం కూడా అవసరం అవుతుంది. అందరికి కావలిసినంత ఆహారం లభించాలి. అలాగే ఆహారం వృధా కాకుండా ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలి.



### చెప్పుకోండి చూద్దాం!

- నీవు ప్రతిరోజు భోజనంలో ఏ ఆహారపదార్థాలు తింటావు?
- ఆ పదార్థాలు మీకు ఎక్కడినుండి లభిస్తాయి?
- ఇంటిలో అందరికి ఆహారం సరిపోవునట్లు జాగ్రత్త ఎలా తీసుకోవాలి?



**మీకు పైన చూపిన ఏ ప్రాంతంలో ఉండటం ఇష్టం? ఎందుకు?**

**గాలి:** మంచి ఆరోగ్యం కొరకు 'శుద్ధమైన గాలి' లభించడం అవసరం. శుద్ధమైన గాలిలో జరిపిన శ్వాసవలన శరీరం మరియు మనస్సు ఆరోగ్యంగా ఉంటాయి. ఊపిరితిత్తుల ఆరోగ్యం బాగుంటుంది. మనకు పరుగెత్తుటకు, వేగంగా నడచుటకు, రోజువారీ పనులు చేయుటకు ఉత్సాహం లభిస్తుంది. అప్పుడప్పుడు గాలిలో వాహనాల పొగ, కర్మాగారాల పొగ, దుమ్ము, ధూళి కణములు కలుస్తాయి. వీటి వలన గాలి కలుషితం అవుతుంది. అందువలన మన ఆరోగ్యం చెడిపోతుంది.

### చెప్పుకోండి చూద్దాం!

- మీ పరిసరాలలో గాలి శుద్ధంగా ఉన్నదా?
- గాలిని శుద్ధంగా ఉంచుటకై ఏ ఉపాయాలు చేయబడతాయి?

**వస్త్రం :** ఎండ, గాలి, వర్షం వీటినుండి శరీరాన్ని కాపాడుకొనుటకు వస్త్రం అవసరమవుతుంది. వేరువేరు ఋతువులలో మనం వేరువేరు రకాల బట్టలను ధరిస్తాము. అవసరాన్నిబట్టి అందరికి తగినన్ని దుస్తులు లభించడం అవసరం.

**నివాసం:** అందరికి సురక్షితమైన నివాసం లభించడం అవసరం. ఎందుకంటే నివాసం వలన మనకు రక్షణ లభిస్తుంది. నివాసం అనగా నివసించే స్థలం. మన నివాసం అనగా మన ఇల్లు. మనం గ్రామంలోనో లేక పట్టణంలోనో నివసిస్తాం. మనం ఎక్కడ నివసిస్తే అక్కడి వాతావరణం ఎలా ఉంటుందో, అక్కడ ఏ వనరులు అందుబాటులో ఉన్నాయో. వాటిని బట్టి మన ఇల్లు ఎలా ఉండాలో నిర్ణయించబడుతుంది.

**ఆరోగ్యం:** మంచి అలవాట్లు, మంచి ఆహారం వలన ఆరోగ్యం బాగుంటుంది. క్రమబద్ధంగా వ్యాయామం చేయుట, యోగా-ప్రాణాయామం మనల్ని ఆరోగ్యంగా ఉండుటకు సహాయపడుతుంది. మన ఆరోగ్యం బాగుంటేనే మనం రోజువారీ పనులు చేయగలుగుతాము. స్వయంగా మనం మరియు మన కుటుంబంలోని సభ్యుల పట్ల జాగ్రత్తలు తీసుకోగలుగుతాము. వివిధ కారణాలవల్ల ప్రజలకు అనారోగ్యం కలుగ వచ్చును. అటువంటి సమయంలో సరైన చికిత్స మరియు మందులు లభించడం చాలా అవసరం.



అందుకోసం గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉంటాయి. పట్టణాలలో చిన్న- పెద్ద ఆసుపత్రులు ఉంటాయి. ప్రజలందరికి వారి అవసరాలనుబట్టి చికిత్స చేయబడుతుంది.

**మీకు ఏమనిపిస్తుంది?**

ఆరోగ్యం కాపాడుకొనుటకు ఏం చేయవచ్చును?

**విద్య:** సమాజంలో అందరికీ 'విద్య' అవసరం. విద్య అందరికి చేరవేయాలనే సంకల్పంతో ప్రభుత్వం వివిధ ప్రణాళికలను రచిస్తుంది. విద్యవలన మనకు అనేక విషయాలు తెలుస్తాయి. విద్యవలన ఆలోచించడం, సమస్యలను పరిష్కరించడం, కొత్త విషయాలను తయారు చేయడం మొదలగు అంశాలు, ప్రస్తుతం సాధ్యపడతాయి.

మానవునికి ఆహారం, వస్త్రం, నివాసం, ఆరోగ్యం, విద్య అనునవి ప్రాథమిక అవసరాలు. జీవితాన్ని మంచి పద్ధతిలో గడపడం కోసం ప్రతిఒక్కరికి ప్రాథమిక అవసరాలు తీరడం అవసరం.

**చెప్పుకోండి చూద్దాం!**

- మనం, మన కుటుంబం, మన పరిసరాల గురించి ఆలోచించండి. అందునుండి మీకు ఇంకా ఏమైనా అవసరాలు స్ఫురిస్తాయా?
- విద్య మరియు ఆరోగ్యంలను గురించి సువిచారములను చెప్పండి.

స్వచ్ఛతా సిబ్బంది, డాక్టర్లు, ఉపాధ్యాయులు, రైతులు, పోలీసులు, సైనికులు, వీరి వలన మనకు సంబంధించి ఏ అవసరాలు తీరుతాయి?

**ప్రకృతి వనరులు:** వనరులు అనగా మన చుట్టుప్రక్కల ఉండే అన్ని అంశాలు. అవి మనకు ఉపయోగ పడతాయి. వాటిని ఉపయోగించి మనం మన జీవితాన్ని ఇంకా బాగుగా గడుపుతాం.

అవసరాలను తీర్చుకోవడానికి వనరులు అవసరం అవుతాయి. ప్రకృతి నుండి లభించే మరియు మన పరిసరాలలో ఉండే అంశాలను మన అవసరాలు తీర్చుకొనుటకు ఉపయోగిస్తాం. ఆ అంశాలను 'ప్రకృతి వనరులు' అని అంటారు. ఉదాహరణకు, నీరు ఒక ప్రకృతి వనరు. దీనిని మనం పొదుపుగా, జాగ్రత్తగా వాడుకోవాలి.

మానవనిర్మిత వనరులలో డబ్బు, ఆస్తులు, రవాణా సాధనాలు, యంత్రాలు మొదలగునవి ఉంటాయి.



చిత్రంలోని మానవ నిర్మిత, ప్రకృతి నిర్మిత వనరులను గుర్తించండి.

## మన సమస్యలు

మనం మన అవసరాలను తెలుసుకున్నాం. ఇప్పుడు మనం సమస్యలను తెలుసుకుందాం. సమస్య అనగా రోజువారి జీవనంలో వచ్చే అడ్డంకులు. మానవునికి ఉత్తమంగా జీవించుటకు అవసరమైన వస్తువులు సులభంగా లభించకపోవడం అనగా సమస్య.

జగన్ నివసించే గ్రామంలో నీటి ఎద్దడి ఉంది. నీటి ట్యాంకులో నీరు లేదు. నదులు ఎండిపోయాయి. బావులు అడుగంటి పోయాయి. ఆనకట్టల్లోని నీటి మట్టం కుదించుకుపోయింది. అతని గ్రామంలో ప్రజలకు రోజువారీ ఉపయోగం కోసం నీరు లభించుట లేదు. అతని గ్రామంలో తగినంతగా నీరు లభించక పోవడం అనేది సమస్య.

ఆహార కొరత అనేది చాలా పెద్ద సమస్య. దాని కారణాలు కింది విధంగా ఉండవచ్చును. ఉదాహరణకు, అతివృష్టి కరువు, అనావృష్టి కరువు, వ్యవసాయ భూముల తగ్గుదల, ధరల పెరుగుదల, యుద్ధాలు మొదలగునవి.

**ఆలోచించండి.**

మీ పరిసరాలలో ఏ యే సమస్యలు ఉన్నాయి? వాటికై ఏ నివారణోపాయాలు చేయవచ్చును?









పై చిత్రాలలో మీకు ఏయే సమస్యలు కనిపిస్తున్నాయి? ఆ సమస్యల వలన మన దైనందిన జీవనంలో ఏ సమస్యలు వస్తాయి?

## సామాజిక ప్రశ్నలు మరియు సౌకర్యాలు



పుట్టుకతో వచ్చే అనారోగ్యం వలన లేక ప్రమాదాల వలన మనలో కొంత మందికి శారీరక వైకల్యం వస్తుంది. సార్వజనిక స్థలాల్లో తిరుగుతున్నపుడు వారికి అనేక సమస్యలు మరియు అసౌకర్యాలను ఎదుర్కోవలసి వస్తుంది. అందువలన వారికి విశేష సేవలు-సౌకర్యాలు మరియు సహాయం అవసరం అవుతుంది.

### చెప్పుకోండి చూద్దాం!

రోడ్డుపై వెళుతున్నపుడు చేతిలో తెల్లని కర్రను పట్టుకొని ఒక చూపులేని వ్యక్తి నడుస్తున్నాడు. ఆ సందర్భంలో నీవు ఏం చేస్తావు?

తెల్లని కర్ర సాయంతో గ్రుడ్డి వ్యక్తి సార్వజనిక స్థలంలో స్వేచ్ఛగా తిరుగగలడు. స్పర్శ లిపి(బ్రేల్‌లిపి)ని ఉపయోగించి అతడు రాయడం-చదవడం మరియు గణిత ప్రక్రియలు చేయగలడు.




బ్రేల్ లిపి

## చెప్పుకోండి చూద్దాం!

**పాఠశాల మెట్ల ప్రక్కన ఒక వాలుమార్గం (ర్యాంప్) ఎందుకు ఉంటుంది?**



పుట్టుకతో లేక ప్రమాదవశాత్తు కొన్ని సమయాల్లో ఆ వ్యక్తి కాళ్లు పనిచేయకుండా పోతాయి. అటువంటి సమయంలో ఆ వ్యక్తికి మెట్లు ఎక్కడం-దిగడం సాధ్యం కాదు. అందుకోసం ర్యాంపు ఉపయోగింపబడుతుంది. ర్యాంప్ వల్ల చక్రాల కుర్చీ ఉపయోగించే వ్యక్తులకు భవనంలోకి రావడం-పోవడం సాధ్యమౌతుంది. చక్రాల కుర్చీ ఉపయోగించేవారికోసం ప్రత్యేకమైన మరుగుదొడ్డి సౌకర్యం కూడా కొన్నిచోట్ల ఉంటుంది.

## చెప్పుకోండి చూద్దాం!

సాంకేతిక గుర్తు(సైగ)ల భాష మీకు తెలుసా?



సాంకేతిక గుర్తుల భాష

చెవిటివారి కోసం గుర్తుల భాష ఉంటుంది. మాట్లాడేవారి పెదవుల కదలిక, హావభావాలు చూసి మాట్లాడింది అర్థం చేసుకొనే పద్ధతి వారికి తెలిసి ఉంటుంది. చెవిటి వారికోసం సాంకేతిక గుర్తుల ప్రత్యేక వార్తలు దూరదర్శినిలో ప్రసారమౌతాయి.

దివ్యాంగ వ్యక్తులకు సానుకూలమైన వాతావరణం తయారు చేయవలసి వస్తుంది. వారికి పాఠశాల, వివిధ కార్యాలయాలు, సార్వజనిక భవనాలు, ఆరోగ్యకేంద్రాలు, మనోరంజన కేంద్రాలు మొదలగు చోట్ల సులభంగా తిరుగాడుట కొరకు వివిధ సౌకర్యాలు కలిగించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంటుంది.

- పాఠ్యపుస్తకం ప్రారంభంలో ఇవ్వబడిన QR కోడ్‌లోని, లింక్ ద్వారా సాంకేతిక గుర్తుల భాషను అర్థం చేసుకోండి.

## మీకు తెలుసా?



**మురళీకాంత్ పేట్కర్:** అతడు సాంగ్లీకి చెందిన వారు. జర్మనీ దేశంలోని హెడల్‌బర్గ్ వద్ద ఆగస్టు 1972 లో పారా ఒలంపిక్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో అతడు విశ్వవిజేతగా నిలిచాడు. తన దేశంకోసం స్వర్ణ పతకం గెలుచుకున్నాడు. అతనికి 2018 సంవత్సరంలో 'పద్మశ్రీ' పురస్కారంతో సన్మానించడం జరిగింది. మురళీకాంత్ పేట్కర్ భారత సైన్యంలో ఉండెను. 1965 భారత పాకిస్తాన్ యుద్ధంలో తూటాలు తగిలి అతడు గాయపడ్డాడు. అందువలన అతనికి అంగవైకల్యం వచ్చింది. అయినను అతడు ముష్టియుద్ధం, బల్లెం విసురుట, గోళం విసురుట ఈ ఆటల్లో కూడా విశేష ప్రావీణ్యం కలిగి యుండెను.



**శీతల్‌దేవి:** శీతల్‌దేవి జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి చెందినది. ఆమె దివ్యాంగ వ్యక్తుల కొరకు ఏర్పాటు చేసిన అనేక పోటీల్లో, విలువిద్య'లో స్వర్ణ పతకాలు గెలుచుకొన్నది. ఆమె కనబరచిన విశేష ప్రతిభకు భారత ప్రభుత్వం ఆమెకు 'అర్జున' పురస్కారంతో సన్మానించింది.

## స్వీయ అధ్యయనం

**ప్ర. 1 ఖాళీలను సరైన పర్యాయం ఎన్నుకొని పూరించండి.**

అ) త్రాగు నీరు .............. వద్ద శుద్ధి చేయబడుతుంది.

1) బోరు బావి  2) జలశుద్ధీకరణ కేంద్రం

3) నీటి ట్యాంకు  4) కర్మాగారం

ఆ) గ్రామంలో చికిత్స ................ లో లభిస్తుంది.

1) గ్రామ పంచాయతి  2) బ్యాంకు

3) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం  4) పాఠశాల

ఇ) ప్రకృతి వనరులను మనం ............... ఉపయోగించాలి.

1) ఇష్టం వచ్చినట్లుగా  2) విరివిగా

3) అప్పుడప్పుడు  4) పొదుపుగా

ప్ర. 2 కింది వాక్యాలను కారణాలతో రాయండి.

1) దేశంలో అప్పుడప్పుడు ఆహార కొరత ఏర్పడ వచ్చును.

2) మన ఇష్టాన్ని అణచుకోవడం అవసరం.

3) నీటిని 'జీవనం' అని అంటారు.

ప్ర. 3 కింద ఇవ్వబడిన వాక్యాలను చదవండి. అందువల్ల జరిగే లాభాలను రాయండి.

1) ఆహారం వృధా కాకుండా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యత.

2) అందరికి సురక్షితమైన నివాసం ఉండటం అవసరం.

3) అందరి ఆరోగ్యం బాగుండడం అవసరం.

4) సమాజంలో అందరికీ విద్య లభించాలి.

ప్ర. 4 కింది సంకల్పనా చిత్రాన్ని పూర్తి చేయండి.




ప్ర. 5 కింది సందర్భాలలో నీవు ఏం చేస్తావు?

1) పెండ్లి వేడుకల్లో ప్రజలు ఆహారాన్ని వృధా చేస్తారు.

2) దివ్యాంగ వ్యక్తి రోడ్డు దాటుతున్నాడు.

3) ప్రక్కింటి రమేశ్ పాఠశాలకు క్రమంగా వెళ్ళడు.

4) కవిత ఎప్పుడూ ఇష్టంగా శీతల పానీయం త్రాగుతుంది.

ప్ర. 6. 'అంతర్జాతీయ యోగా దినోత్సవం' మీ పాఠశాలలో ఏ విధంగా జరుపబడునో చెప్పండి.

### ఉపక్రమం

- వేరువేరు ఋతువులలో ఏ బట్టలు ఉపయోగిస్తారో వాటి చిత్రాలను సేకరించండి. వాటి కింద పేర్ల జాబితా రాయండి.
- దివ్యాంగ వ్యక్తులకు ప్రభుత్వం నుండి ఏ సౌకర్యాలు లభిస్తాయో వాటిని తల్లిదండ్రుల సాయంతో రాయండి.
- జాతీయ మరియు అంతర్జాతీయ పోటీలలో భారతదేశంలోని దివ్యాంగ ఆటగాళ్ళు చేసిన విజయాల గురించి అంతర్జాలం (ఇంటర్‌నెట్) సహాయంతో తెలుసుకోండి.



21 జూన్-అంతర్జాతీయ యోగా దినోత్సవం

***



# 6. జలసాక్షరత





నీటిని బొట్టుబొట్టుగా ఇచటి
నేలలో ఇంకింపజేద్దాం,
పదండి జలమే నిజమైన సంపద
జలసాక్షరత పాఠం నేర్చుకుందాం.

జలం అంటే నీరు. జలసాక్షరత అనగా నీటి ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం, నీటిని పొదుపు చేయడం, భూగర్భంలో నీటి మట్టాన్ని పెంచడానికి ప్రయత్నించడం.

సంత్ జ్ఞానేశ్వర్ తన 'జ్ఞానేశ్వరి' అనే గ్రంథంలో నీటి ప్రాముఖ్యతను వివరిస్తు ఇలా అన్నారు.

నగరాలు నిర్మించాలి. జలాశయాలు నిర్మించాలి!
వనాలు నాటాలి ఆయా విధాలుగా



సంత్ జ్ఞానేశ్వర్

దీని అర్థం, నగరాలను నిర్మిస్తున్నపుడు జలాశయాలను నిర్మించాలి. చెట్లను నాటాలి, తద్వారా ఆ నగరాలు నీటి సమస్యలను ఎదుర్కోవు.

మనం జీవించడానికి నీరు అవసరం. నీటికి ప్రధానవనరు వర్షం. వర్షపాతం అన్నిచోట్ల ఒకేవిధంగా ఉండదు. కొన్నిచోట్ల వర్షాలు తక్కువ, మరికొన్నిచోట్ల అధికంగా కురుస్తుంది. భారీవర్షాల వల్ల కొన్నిచోట్ల వరదలు వస్తే, మరికొన్ని చోట్ల వర్షాలు కురవక కరువు సంభవిస్తుంది. ప్రతి ఒక్కరికి నీరు దొరకాలి అంటే నీటి-సరఫరాను ప్రణాళికబద్ధంగా రూపొందించాలి.

### మీకు తెలుసా?

లాతూర్ నగరంలో తీవ్ర నీటి కొరత ఏర్పడింది. ఆ సమయంలో ప్రభుత్వం రైలు ద్వారా నీటిని పంపించి అక్కడ నీరు సరఫరా చేశారు.

భారతదేశంలో ప్రతిసంవత్సరం వర్షాలు కురవడానికి ఒక నిర్దిష్టకాలం ఉంటుంది. దానిని మనం 'వర్షాకాలం' అని అంటాము. వర్షపునీటిని అడ్డుకొని ఉపయోగంలోకి తేవడానికి, నిల్వచేయడానికి నదుల పైన ఆనకట్టలను నిర్మిస్తారు. ఆనకట్టలోని నీటిని శుద్ధిచేసి దానిని కుళాయిల ద్వారా ప్రజలకు సరఫరా చేస్తారు.

### చెప్పు చూద్దాం!

* నీటిని పొదుపు చేయడానికి మీరేమి చేస్తారు?

భారతదేశంలో ప్రాచీన కాలంనుండి నీటి నిర్వహణకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వబడింది. సింధు నాగరికతతో ఇంటి ఆవరణలో బావి ఉండేది. వాటిద్వారా త్రాగునీరు లభించేది. తరువాత గౌతమ బుద్ధుని కాలంలో భిక్షువుల నివాసాలకై అనేక బావులు తవ్వబడ్డాయి. ప్రయాణ సమయంలో కొంతసేపు విశ్రమించడానికి మరియు వర్షాకాలంలో కొన్ని రోజులు నివసించడానికి గుహలు ఉపయోగించబడేవి. త్రాగడానికి వర్షపునీటిని అక్కడ నిల్వచేసేవారు. దానిని 'నీటితొట్టి' అని అంటారు. మహారాష్ట్రలో జున్నర్ పరిసరాలలో తవ్విన బావులలో ఇలాంటి నీటితొట్టెలు కనిపిస్తాయి. అశోక చక్రవర్తి బావులను తవ్వించి యాత్రికులకు నీటి సౌకర్యం కలిగించాడు.



శివనేరి కోటపైనున్న నీటితొట్టి

సతారా జిల్లాలోని మాణ్ తాలూకాలో శిఖర్ శింగణాపూర్ అనే ప్రదేశం ఉన్నది. అక్కడ శంభుమహాదేవుని ఆలయం గల కొండపై నీటి సౌకర్యం లేకుండెను. ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి తాతగారైన మాళోజి రాజే భోంస్లే గారు అక్కడ ఒక పెద్ద సరస్సును నిర్మించారు.



శిఖర్ శింగణాపూర్లోని శివతీర్థ సరస్సు



గంగాసాగర్ జలాశయం - రాయగడ్ కోట

ముందుగా నీటిని చూసి కోటను నిర్మించాలి అని ఛత్రపతి శివాజీ మహారాజ్ గారు చెప్పారు. అనగా ఎక్కడయితే త్రాగునీరు లభిస్తుందో, అక్కడే కోట నిర్మించాలి, ఛత్రపతి నాజా మహారాజ్ గారు రాయగడ్పై నీటికోసం చిన్న, పెద్ద చెరువులను అనేకం త్రవ్వించాడు. వర్షపునీరు ఈ సరస్సులలో నిల్వ చేసేలా ఏర్పాటుచేశారు. జలాశయాలను శుభ్రంగా ఉంచాలని మరియు నీటిని పొదుపుగా వాడుకోవాలని కూడా ఆయన చెప్పారు.

పుణ్యశ్లోక్ అహల్యాబాయి హోల్కర్ వీరు కూడా బావులను తవ్వించారు, అలాగే చెరువులు, సరస్సులు నిర్మించారు. దీనివల్ల అందరికి నీటి సౌకర్యం కలిగింది. సురక్షిత నీటి కేంద్రాలను ఏర్పాటుచేసి బాటసారులకు నీటి సౌకర్యం కలిగించారు. ఉదా-ఇగత్పూరిలో టోప్ బావి, జేజూరిలో మల్హార్ గౌతమేశ్వర్ చెరువు మొదలైనవి.



ఇగత్‌పూరిలోని టోప్ బావి



జేజూరిలోని గౌతమేశ్వర చెరువు




**భూగర్భజల సంరక్షణ :** ఇళ్ళపైకప్పులపైన, భవనాల పైకప్పులపైన, కొండశిఖరాలపై మరియు నేలపై వర్షపునీరు పడుతుంది. ఆనీటిని వృథాచేయకుండా ప్రత్యేక పద్ధతిలో ట్యాంకులలో నిల్వచేస్తారు లేదా భూమిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి, దానిలో నీటిని ఇంకింపజేస్తారు. దీనివల్ల భూమిలో నీటిమట్టం పెరుగుతుంది. ఈ నీరు బావుల్లోకి చేరుతుంది నేలలో తేమను నిలుపుతుంది. పర్యావరణ సమతల్యత సంరక్షించబడుతుంది- మొక్కలు నాటడం మరియు వృక్ష సంరక్షణ వల్ల నేలకోత నివారించబడుతుంది. చెట్లవేర్లు నీరు నేలలో ఇంకడానికి సహాయపడతాయి.



### మీకు తెలుసా ?

'వనరాయి' ఈ స్వచ్ఛంద సంస్థ మోహన్ ధారియా గారు పుణెలో స్థాపించారు. ఈ సంస్థ ద్వారా వనరాయి కరకట్టలు నిర్మించబడతాయి. తక్కువ ఖర్చుతో నిర్మించబడే కరకట్టలు, వాగులలో లేదా కాలువలో నీటిని నిల్వ చేయడం ద్వారా భూగర్భజలమట్టం పెంచడంలో సహాయపడతాయి. వ్యవసాయానికి మరియు తాగు నీటి అవసరాలకు వీటిని ఉపయోగిస్తారు.



**నీటి పొదుపు :** భూమిపై మంచినీటి వనరులు పరిమితంగా ఉన్నాయి. వర్షం అంతటా ఒకేలా కురవదు. దాని పరిమాణం ఒక్కోచోట ఎక్కువ-తక్కువ ఉంటుంది. జనాభా పెరుగుతుంది. అందువల్ల నీటి వినియోగం కూడా పెరుగుతుంది. ఇటువంటి పరిస్థితులలో నీటిని పొదుపుగా వాడటం అత్యవసరం. దాంతోబాటు మంచినీరు వనరులను శుభ్రంగా ఉంచి, నీటి కాలుష్యాన్ని నివారించడం కూడా అవసరం.

### మీకు తెలుసా ?

**నీటి పునర్వినియోగం నేటి అవసరం:** సతారా జిల్లాలోని జకాత్‌వాడిలో మరుగుదొడ్ల నుండి బయటకువేళ్లే నీటిని వడకట్టి, శుద్ధిచేసి అచటి పండ్ల తోటలకు, ఉద్యానవనాలకు అలాగే శుభ్రత కోసం మళ్ళీ ఉపయోగిస్తారు. దీనివల్ల నీటిని పదేపదే ఉపయోగించుకోవచ్చు. నగరాలలో నీటి పునర్వినియోగం అధిక ప్రమాణంలో కనిపిస్తుంది.

### ఆలోచించండి.

మీ ఇంటిలో వాడిన నీటిని మళ్ళీ ఎలా ఉపయోగిస్తావు?

### నీటిని పొదుపు చేసేమంచి అలవాట్లు.

* అవసరమైనంత నీటిని మాత్రమే ఉపయోగించాలి.
* కుళాయిని పారేలా, వదలవద్దు. నీరుకారుచున్న కులాయిని మరమ్మత్తు చేయండి.

జలశుద్ధి అంటే నీటినిశుద్ధి చేయడం. వివిధ కారణాల వల్ల నీరు కలుషితమవుతుంది. అంటే అందులో హానికరమైన మూలకాలు కలుస్తాయి. కలుషితమైన నీరు వ్యక్తిగత వినియోగానికి, వ్యవసాయానికి, గనుక ఉయోగించినట్లయితే ఆరోగ్యానికి హానికరం కావచ్చు. అందువల్ల నీటిని శుద్ధి చేయడం అవసరం.



నీటి కాలుష్యానికి కారణాలు.

## ఆలోచించండి.

* నీరు కాలుష్యం కావడానికి కారణాలు ఏమిటి?
* నీటిని శుద్ధిచేసే పద్ధతులు ఏవి?


డా. రాజేంద్ర సింగ్

**వాటర్ మాన్ ఆఫ్ ఇండియా:** (భారతదేశ జలపురుషుడు) రాజస్థాన్ లోని మార్వాడ్ ప్రాంతంలో వర్షాలు అరుదుగా కురుస్తాయి ప్రజల్లో రోజువారీ అవసరాలకు, వ్యవసాయానికి గాని నీరు దొరకదు. డా. రాజేంద్ర సింగ్ అదే ప్రాంతంలో పుట్టి పెరిగారు. ఆయన నీటి కొరతను స్వయంగా అనుభవించారు. ఈ సమస్య పరిష్కారానికై ఆయన 'జోహాడ్' నిర్మించడం ప్రారంభించారు. జోహాడ్ అంటే మట్టి ఆనకట్టలు. ఈ ఆనకట్ట వర్షపు నీటిని నిల్వ ఉంచుతుంది. అందువల్ల ఎక్కడైతే జోహాడ్ పథకం అమలు చేయబడిందో, ఆ ప్రాంతం పచ్చదనంతో విలసిల్లింది. ఈ పనికారణంగా, అనంతరం ఆయన 'వాటర్మన్ ఆఫ్ ఇండియా' అని గుర్తించబడసాగారు.


అన్నాహజారే

మహారాష్ట్రలోని అహిల్యానగర్ జిల్లాలోని రాలేగణ్ సిద్ధి అనే గ్రామంలో అన్నా హజారే మరియు హివ్రే జజార్ అనే గ్రామంలో పోపట్‌రావ్ పవార్‌లు గ్రామాలాలో నీటి మట్టం పెరగాలని వివిధ ప్రయత్నాలు చేశారు.


పోపట్‌రావ్ పవార్



### మీకు తెలుసా?

* మహారాష్ట్రలో మే 10వ తేదీని 'జల పరిరక్షణ దినం' గా జరుపబడుతుంది.

సజీవులకు నీరు ముఖ్యమైన అంశం. అందువలన నీటి సంరక్షణ మరియు జల పరిరక్షణ ఇది అందరి బాధ్యత. జలసాక్షరులై నీటిని పొదుపు చేయాలి.

## స్వీయ అధ్యయనం.

**ప. 1) కారణం రాయండి.**

1) నదిపై ఆనకట్ట నిర్మిస్తారు.

2) లాతూర్ నగరానికి రైలు ద్వారా నీటిని సరఫరా చేయవలసి వచ్చింది.

3) ఛత్రపతి శివాజీ మహారాజ్ గారు రాయ్‌గడ్‌పై నీటి వ్యవస్థను ఏర్పరిచారు.

4) డా. రాజేంద్రసింగ్ గారు జోహాడ్‌లు నిర్మించారు.

ఏ. 2 కింది ప్రశ్నలకు రెండు-మూడు వాక్యాలలో సమాధానాలు రాయండి.

1) మీపరిసరాలలో నీరు కలుషితమవుతుంది. దీని గురించి మీ తల్లిదండ్రులతో చర్చించి పరిష్కారాలు రాయండి.

2) డా. రాజేంద్ర సింగ్ గారిని 'వాటర్ మాన్ ఆఫ్ ఇండియా' అని ఎందుకు అంటారు?

ప్ర. 3 చిత్రాన్ని చూసి దాని కిందనీయబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




1) చిత్రంలోని వెష్టనారైను బట్టి సీసాలో ఎంత నీరు పడుతుంది?

2) ఆ సీసాధర ఎన్ని రూపాయలు?

ప). 4 భూగర్భజలసంరక్షణకు సంబంధించిన కింది పరిచ్ఛేదమును చదివి, దాని కిందనీయబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**భూగర్భజల సంరక్షణ:** ఇంటి పైకప్పులపై, భవనాల పైకప్పులపై, పర్వత శిఖరాలపై మరియు నేలపై వర్షపు నీరు పడుతుంది. దానిని వృధాచేయకుండా ప్రత్యేక పద్ధతిలో ట్యాంకులలో నిల్వ చేస్తారు లేదా భూమిపై ఇంకుడు గుంతలు తయారుచేసి గుంటలో ఇంకింపజేస్తారు. అందువల్ల భూమిలో నీటిమట్టం పెరుగుతుంది. బావులు నీటితో నిండుతాయి. నేలలో తేమ నిలిచి వుంటుంది. పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుంది. చెట్లను నాటడం మరియు వృక్ష సంరక్షణ చేసినచో నేలకోత ఆగుతుంది. చెట్లవేర్ల మూలంగా నేలలో నీరు నిలిచివుంటుంది.

1) వర్షపునీరు ఎక్కడెక్కడ పడుతుంది?

2) భూమిలో నీటిమట్టం దేనివల్ల పెరుగుతుంది?

3) వర్షపునీటిని భూమిలో ఇంకింపజేయడానికి ఏమి చేస్తారు?

4) ఈ పరిచ్ఛేదం ఆధారంగా రెండు నినాదాలు తయారుచేసి, రాయండి.

**ఉపక్రమం.**

- ఉపాధ్యాయుల సహాయంతో నీటి సమస్యలపై డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ చేసిన కృషి గురించి తెలుసుకోండి.
- పాలకుల సహాయంతో క్లుప్తంగా జలయుక్త శివార్ ప్రణాళిక మరియు 'హర్‌ఘర్ జల్' ఈ పథకాల సమాచారం సేకరించి, ఈ పథకాల లాభాలను క్లుప్తంగా రాయండి.



చవ్‌దార్ చెరువు సత్యాగ్రహం

- పరిసరాలలో కురిసే వర్షాన్ని ఎలా కొలుస్తారు? వాటి ఉపకరణాలను ఉపాధ్యాయుల సహాయంతో చూడండి.
- మహారాష్ట్రలోని ఆనకట్టల చిత్రాలను సేకరించి, నోట్‌బుక్‌లో అతికించండి.

***

# 7. భారతీయ సంప్రదాయాలు మరియు సాంస్కృతిక వైవిధ్యం.

కింది చిత్రంలో మీకు మనదేశంలో ఎలాంటి వైవిధ్యం కనిపిస్తుంది?



## భిన్నత్వంలో ఏకత్వం

మన భారతదేశం విభిన్న సంస్కృతులతో విలసిల్లుతున్న ఒక అందమైన దేశం. మన దేశానికి వేల సంవత్సరాల చరిత్ర ఉంది.

భారతదేశంలోని విభిన్న భాషలు, సాహిత్యం, కళలు, పండుగలు, మతాలు ఇవన్నియు భారతీయ సంస్కృతిలో భాగాలే. భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న మనమందరం భారతీయులమే.

## సంస్కృతి అంటే ఏమిటి ?

సంస్కృతి అనగా సమాజం యొక్క నిర్దిష్ట జీవన విధానం. అందులో ఆ సమాజం యొక్క భాష, వస్త్రధారణ, ఆహారం, ఉత్సవాలు మతం, ఆరాధన పద్ధతులు, కళలు- కౌశల్యం, సాహిత్యం, పండుగలు - వేడుకలు మొదలగు అంశాలు ఇమిడి ఉంటాయి.

## ఉత్సవాలు:

భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో వివిధ ఉత్సవాలు జరుపుకొనబడతాయి. అందులో అనేక ఉత్సవాలు వ్యవసాయానికి మరియు ఋతువులకి సంబంధించినవి. వ్యవసాయం మన దేశంలో ముఖ్యమైన వృత్తి, అందువల్ల మన దేశాన్ని 'వ్యవసాయ ప్రధాన దేశం' అని అంటారు.



భారత దేశంలోని వివిధ ఉత్సవాలు

బైల్‌పోళా (పొలాల అమావాస్య) ఈ పండుగ భారతీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన పండుగ. ఈ పండుగకు ఎద్దులను పూజిస్తారు. రైతులకు వ్యవసాయ పనుల్లో మరియు ఇతర పనులలోను ఎద్దులు ఎంతేని సహాయం చేస్తాయి.



బైల్‌పోళా

మహారాష్ట్రతోబాటు మన భారతదేశంలో మధ్యప్రదేశ్, ఛత్తీస్ గడ్, కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మొదలైన రాష్ట్రాలలోను పొలాల అమావాస్య పండుగను జరుపుకొంటారు. ప్రతి రాష్ట్రంలో ఈ పండుగ వేర్వేరు పేర్లతో, వేర్వేరు పద్ధతులలో మరియు వేర్వేరు రోజులలో జరుపుకొంటారు.

మహారాష్ట్రలో ఈ పండుగను బైల్‌పోళా (పొలాల అమావాస్య) అనే పేరుతో పిలుస్తారు. మరాఠ్వాడాలో శ్రావణ మాసంలో వచ్చే అమావాస్యనాడు ఈ పండుగ జరుపుకొంటారు. పశ్చిమ మహారాష్ట్రలో భాద్రపద మాసంలో వచ్చే అమావాస్య నాడు ఈ పండుగ జరుపుతారు. నాగపూర్ లాంటి కొన్ని చోట్ల మోఠాపోళా, రెండవరోజున చోటాపోళా ఇలారెండు రోజుల పాటు ఈ పండుగను జరుపుతారు. ఛత్తీస్‌గడ్ మరియు మధ్యప్రదేశ్‌లో 'పోళా,' కర్నాటకలో 'బెందూర్' లేదా 'బేండి', తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ లలో ఏరువాక పౌర్ణమి, తమిళనాడులో మట్టూపొంగల్ ఇలా వివిధ పేర్లతో ఈ పండుగ దేశవ్యాప్తంగా జరుపుకొనబడుతుంది. ఉత్తర మరియు పశ్చిమ భారతదేశంలో కొన్నిచోట్ల ఈ పండుగను 'గోవర్ధన్ లేదా గోధనం' అని అంటారు.



## మీకు తెలుసా.




- మహారాష్ట్ర - బైల్‌పోళా / మోటా పోళా / ఛోటా పోళా
- ఛత్తీస్‌గడ్ / మధ్యప్రదేశ్ - పోళా
- ఉత్తర మరియు పశ్చిమ భారతదేశం - గోవర్ధన్ / గోధనం
- కర్ణాటక - భేందూర్ / భేండి
- తమిళనాడు - మట్టూపొంగల్
- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్ - ఏరువాక పౌర్ణమి

ముందు, పండుగ రోజున ఇంటి ద్వారాలకు తోరణాలు కట్టి ఇంటి ముంగిళ్ళ ముగ్గులు వేస్తారు. ఎద్దులకు శుభ్రంగా స్నానం చేయించి, వాటిని అలంకరిస్తారు. వాడి వీపుపై అల్లికతో కూడిన శాలువాను వేస్తారు. కొమ్ములకు తొడుగులను తొడుగుతారు. తలకు బాసింగాలు, మెడలో గవ్వల మరియు గజ్జెల దండలు వేస్తారు. వివిధ వాయిద్యాలు వాయిస్తూ ఎద్దులను ఊరిలో ఊరేగింపుగా తీసుకెళ్తారు. ఇంటి ముందుకు వచ్చాక హారతిస్తారు.

వాటినిపూజించి బొబ్బట్లు (పురణ్‌పోళి) పోతాలు నైవేద్యంగా సమర్పిస్తారు. ఆ రోజంతా ఎద్దులకు విశ్రాంతినిస్తారు. దీపాలతో అలంకరించి జరుపుకునే దీపావళి భారతదేశంలో ఒక పెద్ద పండగ.

దీపావళి కుటుంబఐక్యత మరియు సార్వజనిక సంతోషానికి సంబంధించిన పండుగ. గణేషోత్సవం మరియు దసరా ఇవి కూడా హిందువుల అతి పెద్ద పండుగలు. బౌద్ధమతస్థులకు బుద్ధపూర్ణిమ ముఖ్యమైన పండుగ. అలాగే జైనమతస్థులకు 'మహావీర్ జయంతి' మరియు 'పర్యూషన్ పర్వం ముఖ్యమైనవి. ఇద్-ఉల్-ఫిత్ అంటే రంజాన్ పండుగ. ఇస్లాం మతస్థులకు అతి పెద్ద పండుగ, క్రిస్మస్ క్రైస్తవుల పండుగ, పార్శీ మతస్థులకు 'నవరోజ్', సిక్కు మతస్థులకు గురునానక్ జయంతి ముఖ్యమైన పండుగలు. పండుగలు మరియు ఉత్సవాలు ఏమతానికి చెందినను, భారతీయులందరు అందులో ఆనందంగా పాల్గొంటారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొంటారు.

**వివిధ మతాలు మరియు వాటి పండుగలు**

| మతం | పండగలు |
|---|---|
| హిందూ | దీపావళి, గణేశోత్సవం, దసరా |
| బౌద్ధ | ................................ |
| జైన | మహవీర్ జయంతి, పర్యూషణ సంవత్సరం |
| ఇస్లామ్ | ................................ |
| క్రిష్టియన్ | నాతాల్ / క్రిస్మస్ |
| పార్శీ | ................................ |
| సిక్కు | గురునానక్ జయంతి |

స్వాతంత్ర్యదినం మరియు గణతంత్ర దినం అను జాతీయపండగలను దేశమంతటా పౌరులందరు చాలా ఉత్సాహంగా జరుపుకొంటారు.

ఉత్సవాల వలన జనమంతా ఒక్కచోటికి చేరుతారు, వారిలో ఐకమత్యభావన కలుగుతుంది. ఉత్సవాలలో పాటలు, నృత్యాలు, ముగ్గులు, ఆటలు, పందాలుంటాయి. అందువల్ల కళల ఆనందాన్నిపొందవచ్చు. భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో ఊరూరా జాతరలు జరుగుతాయి. స్థానిక గ్రామదేవతల ఉత్సవాలలో ఊరివారు అనేక కారణాలవల్ల ఊరువిడిచి వెళ్ళినవారు ఈ జాతరకి ఒక్కచోటికి చేరుతారు. ఆహారంలోని వైవిధ్యత. భారతదేశంలోని వేర్వేరు ప్రాంతాలలో ప్రజల ఆహారంలో వైవిధ్యం కనిపిస్తుంది.

### ఆహారంలోని వైవిధ్యత:

భారతదేశంలోని వేర్వేరు ప్రాంతాలలో ప్రజల ఆహారంలో వైవిధ్యం కనిపిస్తుంది. వాతావరణం, పంటలు వీటిలోని భేదాలు ఈ వైవిధ్యానికి కారణం. పంజాబి ప్రజల ఆహారంలో ముఖ్యంగా పప్పు-రొట్టెలు ఉంటాయి. తీరప్రాంతంలోని ప్రజలు అన్నం - చేపలు తింటారు. ఇలా కొన్ని ప్రాంతాలలో కొన్ని ప్రత్యేక వంటకాలు ప్రసిద్ధి చెందినవి. ఉదాహరణకు మహారాష్ట్రలో పురణ్‌పోళీ, దక్షిణ భారత- దేశంలో ఇడ్లీ-సాంబార్ మొదలగు పదార్థాలు ఆయా ప్రాంతాల ప్రత్యేకత అయినప్పటికి అ పదార్థాలను దేశమంతటా ఇష్టంగా తింటారు.

**వేషధారణ వైవిధ్యత:**



భారత దేశంలో వేర్వేరు ప్రాంతాలలో నివసించే ప్రజల వేషధారణ వేర్వేరుగా ఉంటుంది. కాశ్మీర్ మరియు పంజాబ్‌లలోని స్త్రీలు సల్వార్ కమీజ్- దుపట్టా ధరిస్తారు. రాజస్థాన్లోని స్త్రీలు రంగు రంగుల జాకెట్లు-పావడాలు (లంగాలు) మరియు ఓణీ ధరిస్తారు. నాగాలాండ్, మిజోరం లాంటి ఈశాన్యంలోని కొండ ప్రాంతాల రాష్ట్రాలలోని స్త్రీలు నడుము నుండి కింది వరకు వదులుగావుండేవి ధరిస్తారు. భారత-దేశస్త్రీల వస్త్రధారణలో చీర అత్యంత ప్రసిద్ధి చెందింది.

పురుషుల వస్త్ర ధారణలోను వైవిధ్యం కనబడుతుంది. కొందరు పైజామా ధరిస్తారు, కొందరు ధోవతి ధరిస్తే, కొందరు లుంగీ కడతారు మరికొందరు పై జామాలాంటి దుస్తులను ధరిస్తారు. చొక్కా, కుర్తా జబ్బా, సదరా, జాకెట్ లేదా కోటు ధరిస్తారు. కొంతమంది తలపై తలచుట్ట ధరిస్తే, మరికొందరు తలపాగా చుడతారు. కొంతమంది టోపీలు ధరిస్తారు. వేర్వేరు ప్రాంతాలలో తలపాగాలు మరియు టోపీలు అనేక రకాలుగా కనబడతాయి. నేటికాలంలో సంప్రదాయ వస్త్రధారణతో పాటు వివిధరకాల దుస్తులు జనం ధరిస్తున్నారు.

**ఆటలు :**

భారతదేశంలో అనేక రకాల ఆటలు ఆడుతారు. లగోరి, చిర్రగోనే, ఆత్యాపాత్యా, కుస్తీ, కబడ్డీ అలాగే పుగ్డీ లాంటి సంప్రదాయ ఆటలు నేటికి కూడా జనాదరణ పొందినవి. స్తంబవిద్య, ఈ ఆటవలన శరీరం చురుకుగా, పుష్టిగా తయారవుతుంది మరియు మనసులో ఏకాగ్రత పెరగడంలో సహాయపడుతుంది. చదరంగం అనేది మేధోశక్తిని పెంచే ఆట. ఇది భారత దేశంలో ప్రాచీనకాలం నండి ఆడబడుచున్నది.

మన జీవితంలో ఆటలకు ముఖ్యమైన స్థానం ఉన్నది. ఎందుకంటే ఆటల వలన ఐక్యత, సహకారం ఈ గుణాలు పెంపొందుతాయి. నేతృత్వగుణం అభివృద్ధి చెందుతుంది. ఆటలతో గెలుపు ఓటముల కంటె పట్టుదల మరియు ఉత్సాహం ముఖ్యం. ఆటలలో ప్రత్యేక నియమాలుంటాయి. ఆ నియమాలను ఆటగాళ్లు పాటించవలసి ఉంటుంది.



### మీకు తెలుసా?

భారతీయ ఆటకు ఇప్పుడు ప్రపంచమంతటా గుర్తింపు లభించింది. ఢాకాలో జరిగిన ప్రపంచస్థాయి కబడ్డీ పోటీలలో భారత మహిళా జట్టు విజయం సాధించినది.



ప్రపంచ విశ్వవిజేత భారత కబడి మహిళా జట్టు 2025



### మీకు తెలుసా?

- ఖశాబా జాధవ్ సాతారలో నివసించేవాడు. అతను భారతీయ ఫ్రీస్టయిల్ కుస్తీ వీరుడు. అతను 1952లో హెల్సింకి ఒలంపిక్ పోటీలలో కాంస్య పతకం సాధించాడు. స్వతంత్ర భారత దేశానికి ఒలంపిక్ పతకాన్ని సాధించిపెట్టిన తొలిభారతీయుడు.



ఖశాబా జాధవ్



కోనేరు హంపీ

- కోనేరు హంపి ఆంధ్రప్రదేశ్‌కు చెందినది-ఆమె భారతదేశంలోనే అందరికంటె చిన్న వయసులోనే గ్రాండ్ మాస్టర్ అయిన మహిళ. ఆమె చదరంగం ఆటలో ప్రావీణ్యాన్ని సాధించింది.

- 19 సంవత్సరాల దివ్యదేశ్‌ముఖ్ నాగపూర్ నివాసి - ఆమె చదరంగం ఆట ఆడేది. ఆమె 2025లో మహిళా చదరంగం ప్రపంచకప్ గెలించింది. దివ్యదేశముఖ్ ఆసియా చాంపియన్షిప్, ప్రపంచ జూనియర్ చాంపియన్షిప్ పోటీలు, యువ చదరంగం చాంపియన్సిప్ పోటీలలో స్వర్ణపతకాలు సాధించింది.



దివ్యా దేశ్‌ముఖ్

## జానపద కళలు:

జానపద కళలు మన సాంస్కృతిక నిధి. ఈ కళల నుంచి మనకు ఆనందం లభిస్తుంది. సులభంగా జానపద విద్య లభిస్తుంది మరియు సంస్కృతి కాపాడబడుతుంది. మహారాష్ట్రలో లావణీలు, పొవాడాలు, దశావతారాలు, భజనలు, కీర్తనలు, భారూడ్లు, గోందళ్ళు, తమాషాలు, కోళీనృత్యాలు మొదలగునవి జానపద కళలు.

రాష్ట్ర సంత్ గడ్గేబాబా తన కీర్తనల ద్వారా ప్రజల మనసుల్లో విద్య మరియు స్వచ్ఛత ప్రాముఖ్యతను బోధిస్తూ ఉండేవాడు. లోకా షాహిర్ (ప్రజాకవి) అణ్ణాభావు సాఠే, షాహిర్ అమర్ శేఖ్ మరియు దత్తాత్రేయ నారాయణ, గవాణ్కర్ (ద.నా.గవాణ్కర్) గార్లు తమ షాయరీల ద్వారా జన జాగృతి చేశారు.

మహాపురుషులు ప్రజలకు సమతాభావపు సందేశం ఇచ్చారు. వారు ప్రజలకు దయ, అహింస, పరోపకారం, సేవాభావం, సమత, సోదరభావం మొదలగు గుణాలను నేర్పించారు. శ్రీచక్రధర స్వామి, సంత్ నామ్‌దేవ్, సంత్ జ్ఞానేశ్వర్, సంత్ ఏకనాథ్, సంత్ తుకారామ్, సంత్ ముక్తాబాయి, సంత్ జనాబాయి, సంత్ సోయరాబాయి, సంత్ కాన్హోపాత్రా, సంత్ బహిణాబాయి శివూర్కర్లు తమ కీర్తనల ద్వారా, అభంగాల ద్వారా మరియు భారూడ్ల ద్వారా జన జాగృతి గావించారు.

పంజాబ్ బాంగడా, కర్ణాటక యక్షగానం, గోవా ఘోడేమోడణీ నృత్యం, నాగాలాండ్ మరియు మేఘాలయాలోని బాంబూ నృత్యం, గుజరాత్ గర్బా మరియు దాండియా, రాజస్థాన్ ఘూమర్ నృత్యం, అస్సాం బిహూ నృత్యం, మహారాష్ట్ర లావణీ నృత్యం ఇవి ఆయా రాష్ట్రాల ప్రత్యేక గుర్తింపు. వివిధ రాష్ట్రాలలో చిత్రకళ, శిల్పకళ, వాస్తుకళ మొదలగు వివిధ రకాలు కనిపిస్తాయి.

### మహారాష్ట్రలో వివిధ జానపద కళలు


లావణీ


పోవాడా


దశావతారాలు


భజనలు, కీర్తనలు


భారూడ్లు


గోందళ్ళు


తమాషాలు


కోళీనృత్యాలు



పంజాబ్ - బాంగడా



కర్ణాటక - యక్షగానం



గోవా - ఘోడేమోడణీ నృత్యం



నాగాలాండ్/మేఘాలయ బాంబూ నృత్యం



గుజరాత్-గర్బా మరియు దాండియా నృత్యం



రాజస్థాన్-ఘూమర్ నృత్యం



అస్సాం-బిహూ నృత్యం



మహారాష్ట్ర-లావణీ నృత్యం

వివిధ రాష్ట్రాలలో నృత్యాలు

మన దేశంలో కళలు, ఆహారం, భాషలు, వస్త్రధారణ, పండుగలు, సంప్రదాయాలలో భిన్నత్వం ఉన్నది. అలా ఉన్నప్పటికి భిన్నత్వంలో ఏకత్వం మనదేశ ప్రత్యేకత.

## స్వీయ అధ్యయనం

**ప్ర. 1 సంకల్పనా చిత్రాన్ని పూర్తి చేయండి.**



ప్ర. 2 క్రింద ఇవ్వబడిన రాష్ట్రం ఎదురుగా అక్కడ జరుపుకొనే పండుగ పేరును రాయండి.

| రాష్ట్రం | పండుగ |
|---|---|
| 1) మహారాష్ట్ర | ---------------------------------------------------- |
| 2) ఆంధ్రప్రదేశ్ | ---------------------------------------------------- |
| 3) తమిళనాడు | ---------------------------------------------------- |
| 4) కేరళ | ---------------------------------------------------- |

ప్ర. 3 కింది పట్టికను పూరించండి.

| రాష్ట్రం | దుస్తులు | ఆహారం |
|---|---|---|
| పంజాబ్ | --------------- <br> --------------- | --------------- <br> --------------- |
| --------------- <br> --------------- | --------------- <br> --------------- | పురణ్‌పోళీ |
| రాజస్థాన్ | --------------- <br> --------------- | --------------- <br> --------------- |

ప్ర. 4 మహారాష్ట్రలో ఏ యే ఆటలు ఆడుతారు?

(1) --------------------------------------------------------------------------------

(2) --------------------------------------------------------------------------------

(3) --------------------------------------------------------------------------------

(4) --------------------------------------------------------------------------------

**ఉపక్రమం**

- ఇంటిలో పెద్దల సహాయంతో పరిసరాలలోని వివిధ జానపద కళలు, వస్త్రధారణ, ఆహారం, ఆటలను చిత్రాల సహాయంతో వివరాలు సేకరించండి.
- మహారాష్ట్రలోని వివిధ జానపదకళలకు సంబంధించిన చలనచిత్రాలను అంతర్జాలం సహాయంతో వెదకండి.

***





# 8. రవాణా సౌకర్యాలు





**విద్యార్థులారా! పై చిత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించండి. మీరు చూసిన లేక ఉపయోగించిన రవాణా సాధనాలను వెదకండి. చిత్రం దగ్గర ఉన్న చదరంలో ✓ గుర్తు పెట్టండి.**

- భూమి పై చాలా దూరం ప్రయాణించుటకు ఉపయోగించబడే రవాణా సాధనాలను గుర్తించండి. వాటి ప్రక్కన ఉన్న చదరంలో ◯ ఇలా గుర్తు పెట్టండి.
- మిగిలిన సాధనాలను మీరు ఎప్పుడైనా, ఎక్కడైనా చూశారా? అవి ఏ కాలంలో ఉపయోగించి ఉండవచ్చునని మీకు అనిపిస్తుంది? వాటి గురించి మీ మిత్రులతో, ఉపాధ్యాయులతో చర్చించండి.
- పై కృత్యం ద్వారా వేరువేరు కాలాల్లో మనం రవాణా కోసం వివిధ సాధనాలను ఉపయోగించామని తెలియవస్తుంది. మనం ఇప్పుడు ఉపయోగిస్తున్న రవాణా సాధనాలు, పూర్వం ఉపయోగించే రవాణా సాధనాలకంటే చాలా వేగవంతమైనవి మరియు సురక్షితమైనవి.

## రవాణా

రవాణా ఎలా ఉండేదో మనం తెలుసుకుందాం.



ప్రాచీన కాలంలో మానవుడు జంతువులను వాహనంగా ఉపయోగించేవాడు. తరువాత చక్రం కనుగొన్నాడు. పిదప చక్రాల బండిని తయారుచేసి దానిని లాగడానికి పెంపుడు జంతువులను ఉపయోగించేవారు. నేటికీ కొన్ని చోట్ల జంతువులు లాగే బండ్లు ఉపయోగింపబడుతున్నవి.



సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన తరువాత జంతువుల స్థానాన్ని యంత్రాలు ఆక్రమించాయి. వాహనాలవలన ప్రయాణం సులభతరం, సౌకర్యవంతం మరియు వేగవంతమైనది.



### మీకు తెలుసా ?



హవర్ క్రాఫ్ట్-నీటిలో మరియు నేలపై నడిచే వాహనం



### చేసి చూడండి.

**రవాణా మరియు రవాణా మార్గాలు**

- భూ మార్గాలు
  - రోడ్డు మార్గం
  - రైలు మార్గం
- జల మార్గాలు
  - అంతర్గత
  - సముద్ర
- వాయు మార్గాలు
  - దేశాంతర్గత వాయు మార్గం
  - అంతర్జాతీయ వాయు మార్గం

| రోడ్డు మార్గం | రైలు మార్గం | అంతర్గత | సముద్ర | దేశాంతర్గత వాయు మార్గం | అంతర్జాతీయ వాయు మార్గం |
|---|---|---|---|---|---|
| ------- | ------- | --------- | -------- | --------- | ---------- |
| ------- | ------- | --------- | -------- | --------- | ---------- |
| ------- | ------- | --------- | -------- | --------- | ---------- |
| ------- | ------- | --------- | -------- | --------- | ---------- |

**కింద ఇవ్వబడిన వాహనాల పేర్లు సరైన స్తంభంలో రాయండి-**

బస్సు, కారు, హెలికాప్టర్, బోట్, రిక్షా, విమానం, ఓడ, సైకిలు, మెట్రో, రైలుబండి, తెప్ప, పడవ.

**కింది కృత్యాన్ని చేయండి.**

కింది సిగ్నల్‌పై ఉన్న రంగుల దీపాల అర్థం రాయండి.

(1) ------------------------------------------------------------

------------------------------------------------------------

(2) ------------------------------------------------------------

------------------------------------------------------------

(3) ------------------------------------------------------------

------------------------------------------------------------

**రోడ్డుపై గుర్తులు, చిహ్నాలు మరియు వాటి అర్థాలను జతపరచండి.**

| సమూహం 'అ' | సమూహం 'బ' |
|---|---|
|  | ఇక్కడ వాహనాలు నిలుపరాదు |
|  | హార్న్ వాయించరాదు |
|  | వేగ నిరోధకం |
|  | కార్మికులు పని చేయుచున్నారు |
|  | ముందు పాఠశాల కలదు. |

## సరుకు (వస్తు) రవాణా

వస్తువులు, సరుకులు లేక ముడిసరుకులు ఒక చోటనుండి మరో చోటికి చేరవేసే ప్రక్రియను సరకు రవాణా అంటారు. పెద్దపెద్ద సామాన్ల నుండి నాజూకైన గాజు సామాన్లవరకు వసువుల రవాణా జరుగుచుండును. అది అవసరాన్ని బట్టి ట్రక్కులు, రైళ్లు, ఓడలు లేక విమానాల ద్వారా జరుపబడును . సరుకులను తీసుకువెళ్ళే రైలు బండిని 'సరుకుల రైలు' (గూడ్స్ బండి) అంటారు.

పెద్ద నగరాలలో నీరు, గ్యాస్ వంటి వాటిని పైపుల ద్వారా తీసుకెళ్ళడం జరుగుతుంది.



**తల్లిదండ్రుల సహాయంతో తెలుసుకుందాం.**

- ఎలాంటి ఇంధనం అవసరం లేని వాహనం ఏది?
- దుర్గమ కొండ ప్రాంతంలో ప్రయాణించుటకు ఏ జంతువులు ఉపయోగపడును?




ఆధునిక కాలంలోని ఎలెక్ట్రిక్ (EV) వాహనాలు



ఎక్కడైతే రోడ్లు వేయడం సాధ్యం కాదో ఆ క్కడ రోప్-వే ను ఉపయోగిస్తారు. కొండలు మరియు దుర్గమ ప్రాంతాల్లో లేక గనులలో రోప్-వే ఉపయోగింపబడును. ఉదా. రాయగఢ్ రోప్-వే



పూర్వం ప్రజలు ప్రయాణంకోసం పల్లకి లేక మేనాలను ఉపయోగించేవారు.



మెట్రో



**ఆలోచించండి.**

మీకు చంద్రపూర్లోని తాడోబా వ్యాఘ్ర ప్రకల్పమును సందర్శించుటకు వెళ్ళవలసి ఉంది. మీరు అక్కడ రెండు రోజులు ఉండవలసి ఉంటుంది. ఈ ప్రయాణం కోసం మీరు ఎలా సిద్ధమవుతారు?

- ప్రయాణం ఎప్పుడు ప్రారంభిస్తారు ..............................
- ప్రయాణ సాధనాలు ..............................
- ప్రయాణానికి పట్టే సమయం ..............................
- ప్రయాణానికి అవసరమగు సాహిత్యములు ..............................
- మార్గంలోని ముఖ్యమైన స్థలాలు ..............................

### మీకు తెలుసా?

- 16 ఏప్రిల్, 1853 రోజున భారతదేశంలోని మొదటి రైలుబండి ముంబయి నుండి థాణె వరకు పరుగు తీసింది. అది బొగ్గుతో నడిచే రైలుబండి.
- భారతదేశంలోని మొదటి మెట్రో రైలు కోల్‌కతా వద్ద ప్రారంభమైనది.
- వరదలు ముంచెత్తినపుడు అక్కడ ఎలాంటి రవాణా సాధనాలతో చేరని పరిస్థితిలో ప్యారాచుట్ సహాయంతో చేరవచ్చును. ప్యారాచుట్ సహాయంతో జీవనావసర వస్తువులు చేరవేయవచ్చును.



## సందేశ వహనం

సమాచార లేక సందేశాలను ఇచ్చిపుచ్చుకొనుట అనగా 'సందేశ వహనం' అంటారు.

### ఆలోచించండి.

మీ మిత్రుడు వేరే ఊరిలో ఉంటున్నాడు. అతని పుట్టిన రోజు సందర్భంగా అతనికి శుభాకాంక్షలు అందించాల్సి ఉంటే కింది వాటిలో ఏ ప్రత్యామ్నాయం మీకు సులభంగా సాధ్యమవుతుంది?

- వెంటనే అతని ఇంటికి వెళ్ళటం.
- అతనికి పోస్టు ద్వారా లేఖ లేదా గ్రీటింగు కార్డు పంపుట.
- దూరవాణి ద్వారా అతనిని సంప్రదించుట.
- అతనికి మొబైల్ ఫోన్ ద్వారా శుభాకాంక్షల సందేశాన్ని పంపుట.
- ఈ-మెయిల్ చేయుట.
- పావురం కాలికి చీటి కట్టి ఆ పావురాన్ని అతని వద్దకు పంపుట.

### మీకు తెలుసా?

పూర్వకాలంలో పావురాల ద్వారా సందేశం పంపబడుతుండేది. అందుకోసం పావురాలను పెంచి వాటికి శిక్షణ ఇవ్వబడేది. పూర్వకాలంలో రాయబారులు గుర్రాలపై లేక ఒంటెలపై వెళ్ళి సందేశాలను అందించేవారు. ఈ పని కష్టమైనది మరియు ప్రమాదకరమైనదిగా ఉండేది. తరువాత తపాలా(పోస్టు) సేవలు ప్రారంభమైనవి.

**తపాలా (పోస్ట్):** పోస్టుద్వారా మనం దేశమంతటా మరియు విదేశాలకు కూడా లేఖలు, వస్తువులను పంపవచ్చును. ముఖ్యమైన లేఖలు అతిత్వరగా చేరుటకు 'స్పీడ్‌పోస్ట్'ను ఉపయోగిస్తారు. దేశ-విదేశాలల్లోకి వస్తువులను పంపుటకు బస్సులు, రైలుబండ్లు, ఓడలు మరియు విమానాలు మొదలగు వాహనాలను ఉపయోగిస్తారు.

మీరు ఎప్పుడైనా పోస్టు ఆఫీస్ కి వెళ్ళారా? అక్కడ ఏం చూశారో చెప్పండి.


డ్రోన్

**టెలిఫోన్ (దూరధ్వని):** టెలిఫోన్ కనుగొనటం వలన ప్రపంచంలో పెద్ద విప్లవం వచ్చింది. దూరంలో ఉన్న వ్యక్తులతో సులభంగా సంభాషణ చేయ గలిగారు. ప్రపంచం దగ్గరైంది. దాని అత్యాధునిక రూపం అనగా 'మొబైల్ ఫోన్'.

**సమాచార మార్పిడి మరియు సమాచార ప్రసారం యొక్క ఇతర సాధనాలు:** రేడియో, టీ.వి, మాసపత్రికలు, వార్తాపత్రికల ద్వారా సమాచార మార్పిడి జరుపబడును. వివిధ రకాల సమాచారం అందించబడును.



### మీకు తెలుసా?

- తపాలా స్టాంపులు మనకు చాలా సమాచారాన్ని అందిస్తాయి. వాటిపై ముఖ్యమైన సంఘటనల మరియు స్టాంపులు వ్యక్తుల చిత్రాలు ముద్రించబడుతాయి. బిర్సా ముండా ఒక గొప్ప విప్లవకారుడు. ఆయన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. ఇది ఆయన తపాళా బిళ్ళ.
- కొంత మంది దేశ-విదేశ తపాలా స్టాంపులను సేకరిస్తారు.
- భారతదేశంలో మొట్టమొదటి తపాలా కార్యాలయం 1774 సంవత్సరంలో కోల్‌కతా వద్ద ప్రారంభమైనది.
- భారతదేశంలో మొదటి విమానయాన కంపెనీ టాటా ఏయర్ లైన్స్ ముంబయిలో 1932 సంవత్సరంలో స్థాపించబడింది.
- ప్రపంచ వ్యాప్తంగా సమాచార మార్పిడి కొరకు ఉపగ్రహాల ఉపయోగం చేయబడుతుంది.



బిర్సాముండా


ఉపగ్రహం



### కనుగొనండి చూద్దాం

- టెలిఫోన్‌ను ఎవరు కనుగొన్నారు?
- కంప్యూటర్‌ను ఎవరు కనుగొన్నారు?



## స్వీయ అధ్యయనం

**ప్ర. 1 పేర్లు రాయండి.**

అ) రోడ్డుపై ప్రయాణించే వాహనాలు ____________________

ఆ) జలమార్గంలో ప్రయాణించే వాహనాలు ____________________

ఇ) లోహమార్గంలో ప్రయాణించే వాహనాలు ____________________

ఈ) వాయుమార్గంలో ప్రయాణించే వాహనాలు ____________________

**ప్ర. 2 సంకల్పనా చిత్రాన్ని పూర్తి చేయండి.**




**ప్ర. 3 సరైన పర్యాయం చుట్టు వలయం చుట్టండి.**

1) సరుకులను తీసుకెళ్ళే రైలుబండి - (మెట్రో, గూడ్సుబండి, లోకల్ ట్రేన్)

2) దుర్గమ ప్రాంతంలో మరియు గనులలో ఉపయోగించే వాహన రకాలు- (మేనా, రిక్షా, రోప్-వే)

3) అతిత్వరగా లేఖలను చేరవేయు సౌకర్యం- (తపాలా, స్పీడ్‌పోస్ట్, టెలిగ్రామ్)

4) పూర్వకాలంలో సందేశాలను చేరవేయుటకు ఉపయోగించే పక్షి- (గరుడపక్షి, పావురము, చిలుక)

**ప్ర: 4 పాఠ్యపుస్తకం ప్రారంభంలో QR కోడ్లో ఇచ్చిన మహారాష్ట్ర పర్యటన మానచిత్రపటాన్ని ముందుంచుకొని మీరు నివసించు ప్రదేశం నుండి మీకు నచ్చిన ఏదేని పర్యటన స్థలం సందర్శించుటకు వెళ్ళాలి.**

1) ఏ వాహనాన్ని ఉపయోగిస్తావు?

2) దారిలో ఏ పెద్ద పట్టణాలు తారసపడుతాయి?

3) ముఖ్యంగా అక్కడ ఏం సందర్శిస్తారు?

**ప్ర. 5 మొబైల్ ఫోన్ గురించి తరగతిలో చర్చించండి. దాని లాభాలు మరియు నష్టాల గురించిన వివరాలు రాయండి.**

| లాభాలు | నష్టాలు |
| --- | --- |
| ------------------------------------------ | ------------------------------------------ |
| ------------------------------------------ | ------------------------------------------ |
| ------------------------------------------ | ------------------------------------------ |

**ఉపక్రమం**

- ప్రాచీన కాలంలో రవాణా కోసం ఉపయోగించే సాధనాల చిత్రాలను సేకరించి అతికించే పుస్తకం (Scrab book)లో అతికించండి. వాటిపేర్లు రాయండి.
- సార్వజనిక రవాణా వ్యవస్థలో దివ్యాంగ వ్యక్తులకు ఏ సౌకర్యాలు ఉంటాయి? తల్లిదండ్రుల సహాయంతో వివరాలు సేకరించి రాయండి.

***



# 9. చారిత్రక కట్టడాలు

జీవన్ శిక్షణ్ విద్యామందిర్ అను పాఠశాల ద్వితీయ పాఠ్యకాలం తిరిగి ప్రారంభమైనది. ఉపాధ్యాయురాలు తరగతిలోకి వచ్చింది. ఆమె విద్యార్థులతో మీరు సెలవుల్లో ఏమేమి చేశారు? అని అడిగింది. ఎవరెవరు బయటి గ్రామాలకు వెళ్ళారు అని అడిగింది. కొందరు విద్యార్థులు చేతులు పైకెత్తా రు. ఆమె ''మీరు ఏ ప్రాంతానికి వెళ్ళారో అక్కడి గుహలు, కోటలు, వాడలు, మహాపురుషుల జన్మ స్థానాలు, వస్తుప్రదర్శన శాలలు, స్తంభాలు మొదలగు చారిత్రక కట్టడాల ఫోటోలు నా మొబైల్కు పంపండి. వచ్చే వారంలో వాటి ప్రదర్శన ఏర్పాటు చేద్దాం'' అని అన్నది.

**ఆలోచించండి.**

**సెలవుల్లో మీరు ఏయే కొత్త ఉపక్రమాలు చేస్తారు?**

ఉపాధ్యాయురాలు తరగతిలోకి వచ్చి విద్యార్థులందరిని కళ్ళు మూసుకోమని చెప్పింది. ఎవరూ కళ్ళు తెరవద్దు, అల్లరి చేయవద్దు అని సూచన ఇస్తూ ఆమె తరగతిలోని బోర్డుపై కాగితం అతికించింది. పిల్లలకు కాగితం అతికించే చప్పుడు వినిపించింది. సూచన అందగానే పిల్లలు కళ్ళు తెరిచారు. వారు ఆశ్చర్య చకితులయ్యారు. విద్యార్థులందరు ఏక కంఠంతో వాహ్! వాహ్! అన్నారు.

ఎదురుగా రెండు-మూడు పెద్ద కాగితాలపై పిల్లలు సెలవుల్లో సందర్శించిన కట్టడాల, వస్తువుల ఫోటోలు ఉన్నవి. వారు తీసిన ఫోటోలు చూచి పిల్లలు సంతోషపడ్డారు. ఉపాధ్యాయురాలు అన్నది, ఇప్పుడు ఒక్కొక్కరు తాము తీసిన ఫోటోల గురించి వివరించండి. ఎవరు మొదట వివరిస్తారు?'

**చేసి చూడండి.**

**మీరు విజ్ఞానయాత్రలో సందర్శించిన చారిత్రక స్థలాల ఫోటోల పట్టిక తయారుచేయండి. పట్టికలను తరగతిలో ప్రదర్శించండి.**

ఉమ చేయి పైకెత్తింది. ఆమె ఇలా అన్నది, ''మేడం, నేను అమ్మానాన్నలతో శివనేరి కోటపైకి వెళ్ళాను. అమ్మానాన్నలు శివాజీ పుట్టిన కోటపై అతని కథ చెప్పారు. నేను **శివనేరి**పై గుహలు, చలివేంద్రాలు, శివాయిదేవి మందిరం, ప్రహరీగోడ, ఎత్తైన శిఖరపు అంచు, బురుజులను చూశాను. నేను ఎప్పటికీ ఈ యాత్రను మరిచిపోను.''



ఛత్రపతి శివాజీ మహారాజు జన్మస్థానం-శివనేరి కోట



నందివర్ధన్ (నగర్ధన్) భూయీకోట్ కోట



రామ్‌టెక్ వద్ద శ్రీరామ మందిరం

ఇంతలో నందు నిలబడ్డాడు. అతడు ఇలా అన్నాడు, ''నేను విదర్భలోని రామ్‌టెక్‌కు వెళ్ళాను. రామ్‌టెక్ నాగపూర్ జిల్లాలోని ఒక పట్టణం. రామ్‌టెక్‌లో ప్రభువు శ్రీరాముని మందిరం ఉన్నది. అక్కడ రామనవమి రోజున జాతర జరుగుతుంది. రామ్‌టెక్ దగ్గర నందివర్ధన్ (నగర్ధన్) భూయీకోట్ కోట వుంది. మహాకవి కాళిదాసు మేఘసందేశం అనుమహాకావ్యాన్ని ఇక్కడే రచించాడు.'' పిల్లలందరు ఉత్సుకతతో చూస్తున్నారు.



మహాత్మా ఫులె వాడా-బావి

ఉపాధ్యాయురాలు ఒక ఫోటో చూపించి అడిగింది, ''ఈ వాడను ఎవరు సందర్శించారు? గార్గి చేయి పైకెత్తింది. గార్గి చెప్పడం ప్రారంభించింది, మేము సెలవుల్లో పుణెకు వెళ్ళాం. పుణెలో మహాత్మా ఫులె, సావిత్రీబాయి ఫులె గార్ల ఇల్లు చూశాము. ఆ ఇంటి ఆవరణలో ఒక చిన్న బావి ఉన్నది.ఆ బావిలో మహాత్మా ఫులె ఆ కాలంలో అన్ని జాతుల మతాల ప్రజలకు నీరు తోడుకోవడానికి అనుమతి ఇచ్చాడు. ఫులె వాడను మహారాష్ట్ర ప్రభుత్వం వారసత్వ స్థలంగా ప్రకటించింది.''

అమ్మ నాతో అన్నది, ''ఫులె దంపతుల వల్ల మనం విద్యావంతుల అయ్యాం తెలిసిందా. ఆ దంపతుల కథను చెప్పింది. తరువాత మేము వారి పేరుతో ఉన్న **'సావిత్రీబాయి ఫులె పుణె విశ్వవిద్యాలయం'** సందర్శించాం. విశ్వవిద్యాలయం పరిసరాలు చూస్తున్నపుడు చాలా అలసి పోయాం. వస్తు ప్రదర్శనశాలలు, ఉద్యానవనాలు, విగ్రహాలు, ప్రయోగశాల, గ్రంథాలయం, సొరంగ మార్గాలు ఇలా అన్నీ చూశాం.''

''అక్కడి నుండి మేము సేనాపతి బాపట్ మార్గంలో ఉన్న భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ వస్తుప్రదర్శన శాలను సందర్శించుటకు వెళ్ళాం. డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ ఎంత చదువుకున్నాడో దానివల్ల ఎంత ఎదిగాడో అమ్మ నాకు వివరంగా చెప్పింది. ఆ వస్తుప్రదర్శనశాలలో అతనికి లభించిన 'భారతరత్న' పతకాన్ని ఉంచడం

జరిగింది. ఈ కొత్త విషయం నాకు తెలిసింది. అక్కడికి దగ్గరలో ఉన్న మన పాఠ్యపుస్తకాలు తయారయ్యే చోటు 'బాలభారతి' భవనాన్ని కూడా మేము సందర్శించాం.




భారతరత్న పథకం

జాఫర్ అన్నాడు, ''నేను బుల్ఢాణాకు వెళ్ళాను. అక్కడ ఉల్కాపాతంతో తయారైన 'లోనార్ సరోవరం' నేను చూశాను. ఆ సరోవరంలోని నీటిని త్రాగకూడదని నాన్న నాకు చెప్పాడు. నాకు చాలా ఆశ్చర్యం వేసింది. తిరిగి వస్తున్నపుడు రాజమాత జీజావూ జన్మస్థలమైన సింధ్ ఖేడ్ రాజా అనే గ్రామాన్ని సందర్శించాను.

ఫాతిమా అన్నది, ''నేను ముంబయికి వెళ్ళాను. జీవితంలో మొదటిసారి సముద్రం చూశాను. సముద్ర తీరంలో **'గేట్ వే ఆఫ్ ఇండియా'** చారిత్రక కట్టడాన్ని చూశాను.''



లోనార్ సరోవరం

అమృత అన్నది, ''నేను కొంకణం వెళ్ళాను. 'సింధుదుర్గ్' అనే జలదుర్గాన్ని చూశాను. ఆ కోటను సందర్శించడానికి మాకు బోట్‌లో వెళ్ళవలసి వచ్చింది. బోట్ ఊగిసలాడుతుంది. నేను మొదటిసారి నీటిలోకట్టిన కోటను చూశాను. ఆ కోటలో మంచినీటి బావి కలదు.



సింధుదుర్గ్

తరువాత మేము 'రోప్ వే' సహాయంతో రాయగడ్ కోటపైకి వెళ్ళాము. రోప్ వే చూశాము మరియు అందులో కూర్చున్నాము. **'రాయగడ్'** చాలా గొప్ప కోట. ఈ కోటపై ఛత్రపతి శివాజీ మహారాజు పట్టాభిషేకం జరిగింది. స్వరాజ్య రాజధానిగా ఉన్న ఈ కోట నాకు చాలా నచ్చింది. ఈ కోటపై ఛత్రపతి శివాజీ మహారాజు సమాధి ఉంది.



రాయగడ్ కోట



**చెప్పుకోండి చూద్దాం!**

- మీరు సందర్శించిన చారిత్రక స్థలం గురించి సంక్షిప్తంగా వివరించండి.
- చారిత్రక స్థలాన్ని సందర్శించినపుడు అక్కడ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
- 'ప్రపంచ వారసత్వ స్థలం' జాబితాలో చేర్చబడిన మహారాష్ట్రలోని కోటల వివరాలు తల్లిదండ్రుల సహాయంతో సేకరించి తరగతిలో చెప్పండి.

ఉపాధ్యాయిని అన్నది, ''చూశారా, ఎన్ని విషయాలు మనకు తెలిసాయి. పురాతన కట్టడాలు చూడడం, వాటి గురించి తెలుసుకోవడం, ఆ స్థలాలను సందర్శించడం అనగా వారసత్వ స్థలాల యాత్ర. మనం ఈ రోజు కేవలం ఫోటోలద్వారా వారసత్వ యాత్రను చేశాం. ఇలా చారిత్రక స్థలాలను సందర్శించుటకు వారసత్వ విజ్ఞానయాత్రలు నిర్వహిస్తారు. యాత్రల వలన పురాతన వస్తువులు మరియు కట్టడాల గురించి చాలా వివరాలు తెలుస్తాయి. మనం అక్కడికి తప్పకుండా వెళ్లాలి.

మనం ఆ స్థలాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి, అవునా కాదా? ఈ చారిత్రక కట్టడాలపై మనం మన పేర్లను రాయకూడదు. అక్కడ చెత్తను వేయకూడదు. ప్లాస్టిక్ బాటిళ్లను వేయకూడదు. అవి మన వారసత్వ సంపద కావున వాటిని మనం కాపాడుకోవాలి.



**ప్ర. 1 సంకల్పనా చిత్రాన్ని పూర్తి చేయండి.**

(1) **శివనేరి**
- గుహలు
- ______
- ______
- ______
- ______

(2) **సింధుదుర్గ్**
- జల దుర్గం
- ______
- ______

(3) **రాయగడ్**
- శివాజీ మహారాజు పట్టాభిషేకం.
- ______
- ______
- ______

**ప్ర. 2 సరైన విధంగా జతపరచండి.**

| 'అ' సమూహం | 'బ' సమూహం |
|---|---|
| 1) రామ్‌టెక్ మందిరం | అ) సింగ్ ఖేడ్ రాజా |
| 2) రాజమాత జిజావూ జన్మస్థలం | ఆ) సేనాపతి బాపట్ మార్గం, పుణె |
| 3) డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ వస్తుప్రదర్శనశాల | ఇ) నాగపూర్ |

**ప్ర. 3) సరైన జవాబులు రాయండి.**

1) సావిత్రీబాయి పులే పేరుతోగల విశ్వవిద్యాలయం - ______

2) పాఠ్యపుస్తక నిర్మితి కేంద్రం - ______

**ప్ర. 4 కింది వాక్యాలను సరిచేసి రాయండి.**

1) సింధుదుర్గ్ అనునది గిరిదుర్గం.

2) శివనేరి కోటపైకి రోప్-వే ద్వారా వెళ్లవలసి వస్తుంది.

ప్ర. 5 ఏ జాగ్రత్తలు తీసుకుంటారు.

**చారిత్రక కట్టడాలు**

చెత్తను వేయకూడదు.

## ఉపక్రమం

- మీ పరిసరాలలోని చారిత్రక కట్టడాలను సందర్శించి వాటి గురించిన వివరాలు రాయండి.
- కోటల చిత్రాలను సేకరించి అతికించే పుస్తకంలో (Scrab book) అతికించండి.
- మహాత్మా ఫులే గురించి కిశోర్ మాసపత్రికలోని వ్యాసం కోసం పాఠ్యపుస్తకంలో ఇవ్వబడిన QR కోడ్ లోని లింక్‌ను చూడండి.

***

# 10. వీర గాథలు మరియు విప్లవ గాథలు



ఛత్రపతి శివాజీ మహారాజు



మహాత్మా జోతీరావు పులే



సావిత్రీబాయి పులే



మహారాజా సయాజీరావు గాయక్‌వాడ్



రాజర్షి షాహూ మహారాజు



పండిత్ రమాబాయి



మహర్షి ధోండో కేశవ్ కర్వే



డా. బాబాసాహెబ్ అంబేడ్కర్



డా. పంజాబ్‌రావు దేశ్‌ముఖ్

### చేసి చూడండి

చిత్రాలలోని మహాపురుషుల వివరాలు అంతర్జాలం సహాయంతో సేకరించండి. అందుకోసం కర్మవీర్ భావూరావ్ పాటిల్ గారి ఉదాహరణ కింద ఇవ్వబడింది.

### కర్మవీర్ భావూరావ్ పాటిల్




'రయత్ శిక్షణ సంస్థ' అనునది భారతదేశంలోని ఒక పురాతన మరియు విస్తృత పరిమాణంలో పనిచేసే విద్యా సంస్థ. ఈ సంస్థ సంస్థాపకులు కర్మవీర్ భావూరావ్ పాటిల్ అన్ని జాతులు, మతాల విద్యార్థులకు విద్య అందించడానికి కృషి చేశాడు. అతడు విద్యార్థుల కోసం వసతిగృహం ఏర్పాటుచేసి 'సంపాదించండి-నేర్చుకోండి' అను పథకాన్ని ప్రారంభించాడు.

ఉపాధ్యాయురాలు తరగతిలోకి వచ్చింది. విద్యార్థులందరు లేచి నిలబడ్డారు. ఆమె అన్నది, ''ఈ రోజు నేను మీకు మహాపురుషుల గురించి చెబుతాను. మీరు తల్లిదండ్రులతో సంప్రదించి మహాపురుషుల జీవితంలోని సంఘటనల వివరాలు తీసుకురండి. ఈ రోజు నేను మీకు ఒక సంఘటన చెబుతాను. మీరు ఇంటికి వెళ్ళిన తరువాత తల్లిదండ్రులకు చెప్పండి.''

ఉపాధ్యాయురాలు చెప్పసాగింది.

### శిరీష్‌కుమార్



శిరీష్‌కుమార్

ఆంగ్ల ప్రభుత్వం భారతీయులపై అన్యాయం చేస్తూ ఉండేది. ఆంగ్లేయుల ప్రభుత్వం భారతీయులను పీడిస్తుండెను. భారత ప్రజలు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాటం చేయసాగారు. 'విజయమో వీర స్వర్గమో' అనే నినాదం అంతటా మారుమ్రోగుతుండెను. 1942 సంవత్సరంలో మహాత్మా గాంధీ ఆంగ్లేయులను ఉద్దేశించి అన్నాడు, 'భారతదేశాన్ని వదలండి' (క్విట్ ఇండియా)

మన దేశంలో ఆంగ్ల వ్యతిరేక వాతావరణం రాజుకుంది. దేశమంతటా ఆందోళన ప్రారంభమైనది. పాఠశాల విద్యార్థులు కూడా ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ఖాన్‌దేశ్‌లోని నందుర్‌బార్‌కు చెందిన శిరీష్‌కుమార్ 16 సంవత్సరాల విద్యార్థి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఊరేగింపు చేయాలని నిశ్చయించుకున్నాడు. అతడు మరియు అతని సహచరులు శశిధర్, లాల్దాస్, ఘన్‌శ్యాం మరియు ధన్‌సుఖ్ లాల్ వీరు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఊరేగింపు చేశారు. నందుర్‌బార్లోని జెండాచౌక్ వద్ద పాఠశాల విద్యార్థులు ముందుండి నడుపుతున్న ఈ ఊరేగింపు శాంతియుతంగా సాగుతున్నది. పోలీసులు శిరీష కుమార్ మరియు అతని మిత్రులను ఊరేగింపును ఉపసంహరించుకోవాలని ఆదేశించారు. శిరీష్ కుమార్ మరియు అతని మిత్రులు ఆ ఆదేశాన్ని వినలేదు. 9 సెప్టెంబర్, 1942 రోజున ఈ ఊరేగింపు పై పోలీసులు కాల్పులు జరిపారు. ఆ కాల్పుల్లో ఈ విద్యార్థులు తమ దేశం కొరకు ప్రాణాలు విడిచారు.



**వెదకండి చూద్దాం.**

వస్తాద్ లహూజీ సాళవే, రాజగురు మరియు క్రాంతిసింగ్ నానా పాటిల్ గార్ల పనులను తెలిపే పుస్తకాలను వెదకి చదవండి.

**శాంతి ఘోష్, సునీతి చౌదరి,**



శాంతి ఘోష్



సునీతి చౌదరి

ఇది బెంగాల్ లోని ఇద్దరు పాఠశాల విద్యార్థినుల కథ. శాంతి ఘోష్ మరియు సునీతి చౌదరి, వీరిరువురు తరగతి మిత్రురాండ్రు. శాంతి తండ్రి దేవేంద్రనాథ్ ప్రధానాధ్యాపకుడు (ప్రొఫెసర్). అతడు తన కుమార్తెకు దేశభక్తిని బోధించాడు. పాఠశాల వయస్సులోనే శాంతికి ఆంగ్లేయులు మనకు శత్రువులని, వారిని ఓడించి స్వాతంత్ర్యాన్ని సాధించాలని తెలుసుకున్నది. 1931 సంవత్సరంలో ఈ ఇద్దరు మిత్రురాండ్రు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఉపన్యాసం విన్నారు. వారు దానితో భావోద్వేగానికి గురయ్యారు. శాంతి ఘోష్ తన నోటు పుస్తకంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి సంతకం తీసుకున్నది.



తరువాత వారు 'యుగాంతర్' అను విప్లవ సంఘంలో పని చేయసాగారు. అదే కాలంలో బెంగాల్లో కోమిల్లా ప్రాంతంలో ఆంగ్లేయ అధికారి స్టీవన్సన్ భారతీయులపై అత్యాచారాలు చేసేవాడు. ఊరేగింపులో పాల్గొనే ప్రజలపై లాఠీచార్జ్ చేసేవాడు. ప్రజల తలలు పగిలేవరకు కొట్టేవాడు. మనం అతడు చేసే అన్యాయాన్ని సహించకూడదు. ఆ నీచ ఆంగ్ల అధికారికి గుణపాఠం చెప్పాలని ఇద్దరు స్నేహితురాండ్రు నిశ్చయించుకున్నారు.

స్టీవన్సన్‌కు ప్రాణ భయం ఉండేది. అతడు తన సొంత ఇంటిలోనే కార్యాలయం ఏర్పరచుకొన్నా డు. ఇంటిచుట్టు కాపలా పెట్టాడు. ప్రజలు అతనిని కలుసుకొనే వీలు లేకుండెను. అతనిని కలవడానికి ఈ ఇద్దరు స్నేహితురాండ్రు నిశ్చయించుకొన్నారు. ఇద్దరికి పిస్తోలు గురిపెట్టి కాల్చడంలో శిక్షణ ఇవ్వబడింది. ఇద్దరు భయపడకుండా స్టీవన్సన్ ఇంటికి వెళ్ళారు. అతడు స్వయంగా వారిద్దరిని కలుసుకొనుటకు బయటకు వచ్చాడు. మాట్లాడటం పూర్తయిన తరువాత సునీతి గుప్తంగా తెచ్చిన పిస్తోలు తీసి అతనిపై తూటాలు పేల్చింది. అతడు ఉన్నచోటనే కుప్పకూలాడు. ఇద్దరు పట్టుబడ్డారు. వారికి జీవితఖైదు విధించబడింది. తరువాత 1939లో వారు విడుదల అయ్యారు.

## తెలుసుకొందామా.

క్రీ.శ.1818 లో ఆంగ్లేయులు భారతదేశాన్ని గెలుచుకొన్న తరువాత మహారాష్ట్రలో తొలి విప్లవకారుడు ఉమాజీ నాయిక్ ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాటం సాగించాడు. ఉమాజీ ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాటం చేయుటకు మరియు ఆంగ్లేయుల అధికారాన్ని కూలదోయుటకు పిలుపునిచ్చాడు. పుణె, సాతారా, అహిల్యానగర్ (అహ్మద్ నగర్) మొదలగు ప్రాంతాలలో అతని కార్యకలాపాలు వ్యాపించాయి.

తరువాత అతని వారసత్వాన్ని విప్లవకారులు వాసుదేవ్ బలవంత్ ఫడ్కే, చాపేకర్ సోదరులు కొనసాగించారు. చాపేకర్ సోదరుల నుండి ప్రేరణ పొంది స్వాతంత్ర్యవీర్ వినాయక్ దామోదర్ సావర్కర్ స్వాతంత్ర్య పోరాటాన్ని సాగించాడు.

## మీకు తెలుసా ?

పుణె జిల్లాలోని అంబేగావ్ తాలూకాలో మహాళుంగే అను గ్రామవాసి బాబు గెనూ సైద్ అనే యువకుడు ముంబయిలో వస్త్రపరిశ్రమలో పని చేసేవాడు. 1930 లో ముంబయిలో విదేశీ వస్తు బహిష్కరణ ఉద్యమం కొనసాగుతుంది. ఈ ఉద్యమంలో బాబు గెనూ ముందున్నాడు. ఒకసారి ఒక సరుకులతోకూడిన మోటారు వాహనం విదేశీవస్త్రాలను రహస్యంగా తీసుకెళ్తున్నది. ఆ సమయంలో బాబూ గెనూ నా చేతిలో మూడురంగుల జెండా తీసుకొని ఆ సరుకుల మోటారు వాహనాన్ని అడ్డగించాడు. మోటారు వాహనం తోలే వ్యక్తి వాహనాన్ని బాబూ గెనూ శరీరం మీదినుంచి తీసుకెళ్ళాడు. బాబూగెనూ దేశం కోసం వీరమరణం పొందాడు.



బాబు గెనూ సైద్

తెలుసుకుందామా.



సంవిధాన సభ అధ్యక్షులు డా. రాజేంద్రప్రసాద్ గారికి
భారతీయ సంవిధాన ముసాయిదాను సమర్పిస్తున్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్

9 డిసెంబర్ 1946 రోజున సంవిధాన సమితి డా. రాజేంద్రప్రసాద్ గారి నాయకత్వంలో స్థాపించబడింది. 15 ఆగస్టు 1947 రోజున భారతదేశానికి స్వాతంత్ర్యం లభించింది. ఆ తరువాత 21 ఆగస్టు 1947 రోజున ముసాయిదా సమితి స్థాపించబడింది. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ ముసాయిదా సమితికి అధ్యక్షులుగా ఉండిరి. అతని నేతృత్వంలో సంవిధానపు అంతిమ ముసాయిదా 26 నవంబర్ 1949 రోజున రాజ్యాంగ సమితికి సమర్పించబడింది. 26 జనవరి 1950 నుండి సంవిధానం(రాజ్యాంగం) అమలులోకి వచ్చింది. అందువల్ల 26 నవంబర్ రోజును 'సంవిధాన దినం'గా జరుపుకుంటారు.

## స్వీయ అధ్యయనం

**ప్ర. 1. కింది ఇవ్వబడిన వ్యక్తులకు సంబంధించిన స్థలాల పేర్లు కుండలీకరణాలలో ఇవ్వబడినవి. వాటిని ఆ పేర్ల ఎదురుగా రాయండి.** (నందూర్‌బార్, కోమిల్లా, పుణె, మహాళుంగే)

1) బాబూ గెనూ సైద్ --------------------------

2) శిరీష్‌మార్ --------------------------

3) స్టీవన్సన్ --------------------------

4) తొలి విప్లవకారుడు ఉమాజీ నాయిక్ --------------------------

**ప్ర. 2. కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో జవాబులు రాయండి.**

1) శిరీష్‌కుమార్ ఆంగ్లేయులకు వ్యతిరేకంగా తీసిన ఊరేగింపులో ఎవరెవరు పాల్గొన్నారు?

2) శాంతి ఘోష్ మరియు సునీతి చౌదరి, వీరు ఏ విప్లవసంఘంలో పనిచేసేవారు?

3) రయత్ శిక్షణ్ సంస్థను ఎవరు స్థాపించారు?

**ప్ర. 3. రాయండి చూద్దాం.**

1) గాంధీజీ ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఇచ్చిన నినాదం -

2) శాంతి ఘోష్‌కు దేశభక్తిని నూరిపోసినవారు -

3) చాపేకర్ సోదరుల నుంచి ప్రేరణ పొంది స్వాతంత్ర్య పోరాటం సాగించిన వాడు -

4) కర్మవీర్ భావూరావ్ పాటిల్ ప్రారంభించిన పథకం -

**ప్ర 4. పేర్లు రాయండి.**

1) డా|| రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో స్థాపించబడిన సంస్థ ______________

2) మసుదా సమితి యొక్క అధ్యక్షులు ______________

**ప్ర. 5. మూడు-నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి.**

(1) శిరీష్‌కుమార్

(2) బాబా గెనూసైద్

**ఉపక్రమం**

- మీ పాఠశాలలో ఏయే మహాపురుషుల ఫోటోలు ఉన్నాయో వాటి జాబితా తయారు చేయండి.
- భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న స్త్రీల వివరాలు సేకరించి జాబితా తయారు చేయండి.
- మీ పరిసరాలలోని మహాపురుషుల జీవితంలోని ఒక ప్రేరణదాయక సంఘటనను ఎన్నుకొని రాయండి. సాధ్యమైనచో ఆ వ్యక్తి చిత్రం అతికించండి.

***



# 11. పర్యావరణ పరిరక్షణ: నా బాధ్యత



మహాత్మా గాంధీ జయంతి జరుపుటకు విద్యార్థులందరు 2 వ అక్టోబర్ రోజున మైదానంలో హాజరైనారు. ప్రధానోపాధ్యాయురాలు సూచనల మేరకు పాఠశాల స్వచ్ఛత ఉద్యమం ప్రారంభమైనది. వినయ్ శుభ్రమైన, చక్కని దుస్తులు ధరించి మొదటి వరుసలో నిలబడ్డాడు. వినయ్‌కు ఆ పనులంటే విసుగు. అతడు పొట్టకు చేతులు ఆనించి కడుపునొప్పి అని ప్రక్కకు వెళ్ళి కూర్చున్నాడు. ప్రధానోపాధ్యాయురాలు వినయ్ స్వచ్ఛతా కార్యక్రమంలో భాగస్వామి కాకపోవడాన్ని గుర్తించింది. ఆమె వినయ్‌ను తన కార్యాలయానికి పిలిపించుకొని తన దగ్గర కూర్చోబెట్టుకుంది. అతనికి కొన్ని చిత్రాల కార్డులు చూపించి ప్రశ్నలు వేసింది. వినయ్ చిత్రాలను పరిశీలించ సాగాడు.

**చేసి చూడండి.**

**చిత్రాల సరియైన క్రమాన్ని రాయండి.**















**చెప్పుకోండి చూద్దాం.**

ప్రజలందరు ఫూట్‌పాథ్‌పై ఆనందంగా ఎందుకు వెళ్తున్నారు?

వినయ్ ప్రధానోపాధ్యాయురాలిని ప్రశ్నించాడు, ''సచ్ఛత అనగా ఏమిటి దానిని ఎందుకు చేయాలి?''

ప్రధానోపాధ్యాయురాలు ఇలా చెప్పసాగింది, స్వచ్ఛత అనగా ఆరోగ్యంగా ఉండుటకు మరియు రోగాలు పెరగకుండా ఉండుటకు తీసుకోవలసిన జాగ్రత్త. అందుకోసం స్వీయ సార్వజనిక స్థలాలు మరియు పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచడం చాలా ముఖ్యం. వ్యక్తిగత స్వచ్ఛతతోబాటు ఇల్లు, పరి సరాల స్వచ్ఛతలో భాగంగా చెత్తను సరియైన స్థలంలో వేయడం, మురుగు నీరును సరియైన విధంగా పారించడం మొదలగు అంశాలు ఇమిడి ఉంటాయి. అందువల్ల అన్నిదిక్కులా స్వచ్ఛత కనబడుతుంది. స్వచ్ఛత వలన అన్నిచోట్ల ఆనందమయ మరియు ప్రసన్న వాతావరణం ఉంటుంది.''



**ఆలోచించి చెప్పండి.**

- శరీరాన్ని నియమితంగా శుభ్ర పరచకపోతే ఏమవుతుంది?
- పరిసరాలలో చెత్త మరియు దుర్గంధం ఉంటే ఏమవుతుంది?
- మన ఇల్లు, పాఠశాల, పరిసరాలు, గ్రామం మరియు పట్టణాల స్వచ్ఛత ఎవరు చేస్తారు?

వినయ్ మెదడులో అనేక ప్రశ్నలు ఉద్భవించాయి. వినయ్ మాట్లాడడం మొదలుపెట్టాడు. ''మనం 2వ అక్టోబర్ రోజున మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం స్వచ్ఛత కార్యక్రమం నిర్వహిస్తాం. అంతకు ముందు స్వచ్ఛతకు అంత ప్రాముఖ్యత లేదా? స్వచ్ఛత కొరకు ఎవరు పని చేయలేదా?'' ప్రధానోపాధ్యాయురాలు వినయ్‌కు స్వచ్ఛత గురించి చెప్పసాగింది.



**మీకు తెలుసా?**

మన భారతదేశంలో స్వచ్ఛత పరంపర చాలా పురాతనమైనది. మన పూర్వీకులకు కూడా స్వచ్ఛత ముఖ్యమైనదిగా ఉండేది. వేల సంవత్సరాల క్రితం భారతదేశంలో మొహెంజోదారో మరియు హరప్పా వంటి అందమైన నగరాలు ఉండేవి. చాలా పురాతన కాలంలోని ఈ పట్టణాలలో ఉత్తమమైన రోడ్లు, మురుగునీటి వ్యవస్థ మరియు సార్వజనిక స్నానగృహాలు ఉండేవి. ప్రజలు ఇండ్లు, రోడ్లు మరియు నీటి స్థలాలను శుభ్రంగా ఉంచేవారు.



## మీకు తెలుసా?



రాష్ట్రసంత్ గాడగేబాబా

రాష్ట్రసంత్ గాడగేబాబా జననం అమరావతి జిల్లాలోని శేణ్‌గావ్‌లో జరిగింది. అతని పేరు డేబూజీ ఝింగ్రాజీ జానోర్కర్, అతడు సతతం ఒక చీపురును తనవద్ద ఉంచుకొనేవాడు. ఒంటిపై చిరిగిన బొంత, చేతిలో ఒక మట్టికుండ (గాడ్గే) ఇలా అతని వేషధారణ ఉండేది. అందువల్లనే అతనిని 'గాడగేబాబా' అని పిలిచేవారు. అతడు ఏ గ్రామంలోకి వెళ్తే ఆగ్రామంలో వీధులను ఊడ్చి శుభ్రం చేసేవాడు. మహారాష్ట్ర రాష్ట్రం లో 'సంత్ గాడగేబాబా గ్రామ స్వచ్ఛతా అభియాన్' నిర్వహింపబడును. ఈ ఉద్యమంలో శుద్ధమైన మరియు సురక్షితమైన త్రాగునీరు స్వీయ, మరియు పరిసరాల పరిశుభ్రత అదే విధంగా మురుగు నీటి వ్యవస్థ, చెత్తను, దానికి కేటాయించిన స్థలంలో పారవేయుట మొదలగు వాటిని చేయడం ఆశించడమైనది.

''స్వచ్ఛత అనునది స్వీయ పరిశుభ్రతతో మొదలవుతుంది. దానితోబాటు పరిసరాల పరిశుభ్రత, సార్వజనిక స్థలాల స్వచ్ఛత అంతే ముఖ్యమైనవి. స్వీయ పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత.

బయట విద్యార్థులందరు పరిసరాల పరిశుభ్రత చేస్తున్నారు. కొందరు పిల్లలు మైదానంలో పెరిగిన గడ్డిని పెరుకుతున్నారు. మరి కొందరు చెట్ల ఎండిన ఆకులను సేకరిస్తున్నారు. అదిచూసి వినయ్ అన్నాడు, ''మన మైదానంలో చాలా చెట్లు ఉన్నాయి. పెద్ద చెట్ల ఆకులు రాలి చెత్త తయారవుతుంది. మనం వాటిని ఉపయోగించి ఎరువు తయారు చేస్తాం.''

ప్రధానోపాధ్యాయురాలు అన్నది, ''మనం ప్రతి సంవత్సరం జూన్ నెలలో వృక్షారోపణ చేస్తాం.'' వినయ్ అన్నాడు, ''మేడం, వృక్షారోపణ అనగా నేమి?'' ''వృక్షారోపణ అనగా కొత్త చెట్లను నాటటం. ఈ సంవత్సరం నీవు ఎక్కడ మరియు ఎన్ని కొత్త చెట్లను నాటావు? ''నేను ఇంటి పెరటిలో రెండు చెట్లను నాటాను.''



### చెప్పుకోండి చూద్దాం.

- సంవత్సరమంతా ఆకులు పచ్చగా ఉండే చెట్లు ఏవి?
- చెట్లు లేకపోతే ఏం జరుగుతుంది?



### చేసి చూడండి.

- అత్తిపత్తి (లజ్జావతి) మొక్క ఆకులను మెల్లగా స్పర్శించి చూడండి.
- ఒక కుండీలో మొక్కను నాటి దానిని కొన్ని రోజులు చీకటి గదిలో నీరు పోయకుండా ఉంచండి.

ప్రధానోపాధ్యాయురాలు చెప్పసాగింది, ''చెట్లకు కూడా ప్రాణం ఉంటుంది. అవి జీవించుటకు నీరు, గాలి మరియు సూర్యరశ్మి అవసరం. డా. జగదీశ్ చంద్రబోస్ అను భారతీయ శాస్త్రవేత్త ప్రపంచంలో మొదటిసారి చెట్లకు ప్రాణం కూడా ఉంటుందని నిరూపించాడు. అనగా వాటికి ఆనందం కలుగుతుంది. దుఃఖం కలుగుతుంది. చలి-వేడి తెలుస్తాయి. వాటికి స్పర్శ జ్ఞానం కూడా ఉంది.''



మనం కొత్త మొక్కలను నాటాలి, వాటిని పెరగనీయాలి. వృక్షాలను నరకడం ఆపివేయాలి. ఎందుకంటే చెట్లు మనకు చాలా ఇస్తాయి.

## ఆలోచించి రాయండి.




## మీకు తెలుసా?

- **చిప్కో ఉద్యమం 1973:** అడవులను కాపాడే పోరాటం. హిమాలయాల అడుగుభాగంలో పెద్దయెత్తున చెట్లను నరకడం జరుగుచుండెను. దానికి వ్యతిరేకంగా చండీప్రసాద్ భట్ మరియు సుందర్లాల్ బహుగుణ ఉద్యమం చేపట్టారు. చెట్లను నరకవద్దని స్త్రీలు చెట్లను ఆలింగనం చేసుకొని వాటిని కాపాడారు.
- ప్రతి సంవత్సరం 5 జూన్ రోజున 'ప్రపంచ పర్యావరణ దినోత్సవం' జరుపబడుతుంది.

## తెలుసుకొందామా.

'దేవరాయి' అనగా దేవుని పేరున పెంచిన పవిత్ర అడవులు. దేవరాయి నైసర్గిక దృష్ట్యా మరియు సాంస్కృతిక దృష్ట్యా ముఖ్యమైనవి. జంతువైవిధ్యం కాపాడడానికి వాటిని కాపాడడం చాలా అవసరం. అక్కడ చెట్లు నరకడం నిషేధం.

అహిల్యానగర్ జిల్లాలో సంగమ్‌నేర్ వద్ద పేమగిరి కోట పరిసరాలలో ఒక పెద్ద మర్రి చెట్టు ఉంది. ఈ చెట్టు 'మహావటవృక్షం'గా గుర్తింపబడింది. మహారాష్ట్ర రాష్ట్రంలో ఇది అతిపెద్ద చెట్టు అని భావింపబడుతుంది. ప్రజల సహకారంతో ఈ చెట్టును కాపాడడం జరిగింది. స్వరాజ్య సంకల్పకుడు శహాజీరాజు పేమగిరి కోటపై స్వరాజ్యాన్ని స్థాపించే ప్రయత్నం చేసాడు.


మహావటవృక్షం-పేమగిరి


సాలుమరద తిమ్మక్క

**సాలుమరద తిమ్మక్క :** కర్ణాటకలోని పర్యావరణవాది సాలుమరద తిమ్మక్క. ఆమె వయస్సు వంద సంవత్సరాలు దాటింది. సాలుమరద అనగా చెట్ల వరుస. ఆమె జీవితాంతం చెట్లను నాటింది. ఆమె మొదట 385 మర్రి వృక్షాలను నాటింది. అవి పెరుగుటకు చాలా శ్రద్ధ చూపించింది. తరువాత ఆమె రావి, మేడి.. వంటి వేల చెట్లను నాటింది. చెట్లే తన పిల్లలని ఆమె చెబుతుంటుంది. భారత ప్రభుత్వం ఆమెకు వృక్షారోపణ కార్యం కొరకు 'పద్మశ్రీ' పురస్కారంతో సన్మానించింది.


సంత్ తుకారాం

సంత్ తుకారాం తన అభంగాలలో ఇలా అన్నాడు.

''వృక్షవల్లి ఆమ్హా సోయరీ వనచరే.
పక్షీహి సుస్వరే ఆళవితీ..''

ప్రధానోపాధ్యాయురాలు వినయ్‌తో మాట్లాడుతూనే నాలుగవ తరగతిలోకి వెళ్ళింది. అక్కడ నాలుగవ తరగతి తీసి అందులోని ఛత్రపతి శివాజీ మహారాజు 'ఆజ్ఞాపత్రం' చూపుతూ వినయ్‌తో అన్నది, ''ఛత్రపతి శివాజీ మహారాజు ఆజ్ఞాపత్రం ద్వారా వృక్షసంవర్ధనం కోసం చేసిన ధోరణులు చెప్పబడినవి. చెట్లవలన గాలి శుద్ధంగా ఉంటుంది, నేలకోతను ఆపుటకు సహాయపడును, కాలుష్యం తక్కువగును, వర్షపు నీటిని అడ్డగించబడును, మనకు పండ్లు, కూరగాయలు, ఔషధ మొక్కలు, కలప ఇలా అనేకం లభిస్తాయి. అదేవిధంగా వివిధ జంతువులకు మరియు పక్షులకు నివాసం లభిస్తుంది. వృక్షారోపణం మరియు వృక్షసంవర్ధనం అనేవి ప్రతి పౌరుని బాధ్యత.''

అన్ని విషయాలు విని వినయ్ ఇలా అన్నాడు, ''నేను స్వచ్ఛత పనులు చేయడం దాటవేసేవాడిని, కాని నాకు ఇప్పుడు స్వచ్ఛత ప్రాముఖ్యత తెలిసింది. దానితోబాటు వృక్షారోపణ వలన కలిగే లాభాలు కూడా తెలిశాయి. ఇప్పటినుంచి నేను వ్యక్తిగత పరిశుభ్రతతోబాటు పరిసరాల పరిశుభ్రత మరియు వృ క్షారోపణ పనులలో అందరికన్నా ముందుంటాను.''

## స్వీయ అధ్యయనం

**ప్ర. 1. సరైన పదం రాసి వాక్యాన్ని పూర్తి చేయండి.**

1) 2వ అక్టోబర్ రోజున ------------------ గారి జయంతి జరుపబడును.

2) వేల సంవత్సరాల పూర్వం భారతదేశంలో మొహెంజదారో మరియు --------- అను అందమైన పట్టణాలు ఉండెను.

3) రాష్ట్రసంత్ గాడగేబాబా జననం అమరావతి జిల్లాలోని ------------------ వద్ద జరిగింది.

4) భారత ప్రభుత్వం ------------------ గారికి వృక్షారోపణ కార్యార్థం పద్మశ్రీ పురస్కారం ఇచ్చింది.

**ప్ర. 2. కింది పట్టికను పూరించండి.**

స్వచ్ఛత

| వ్యక్తిగత స్వచ్ఛత | సార్వజనిక స్వచ్ఛత |
|---|---|
| (1) ---------------- | ---------------- |
| (2) ---------------- | ---------------- |
| (3) ---------------- | ---------------- |
| (4) ---------------- | ---------------- |
| (5) ---------------- | ---------------- |

**ప్ర. 3. సరిగా జతపరచండి.**

| 'అ' సమూహం | జవాబు | 'బ' సమూహం |
|---|---|---|
| 1) ప్రపంచ పర్యావరణ దినోత్సవం | | అ) వృక్షారోపణ |
| 2) దేవరాయి | | ఆ) ఆజ్ఞాపత్రం |
| 3) ఛత్రపతి శివాజీ మహారాజు | | ఇ) 5వ జూన్ |
| 4) సాలుమరద తిమ్మక్క | | ఈ) దేవుని పేరున అడవి |

**ప్ర. 4 పరిసరాలలోని చెట్ల ఉదాహరణలను రాయండి.**

చెట్లు

- ఔషధ యుక్తం: ______ , ______
- పండ్ల చెట్లు: ______ , ______
- కూరగాయలు: ______ , ______
- పూల మొక్కలు: ______ , ______

## ఉపక్రమం

- బీజమాతా రాహీబాయి పోపెరే గారి గురించి తల్లిదండ్రుల సహాయంతో వివరాలు సేకరించండి.
- మీ పరిసరాలలో స్వచ్ఛత కార్మికులను కలిసి ముఖాముఖి తీసుకోండి.
- మహారాష్ట్రలో దేవరాయి, అభయారణ్యాల గురించి అంతర్జాలం సహాయంతో వివరాలను సేకరించండి.
- మీరు ఉపయోగించే చిరుధాన్యాలు, విత్తనాలు సేకరించి వాటినుంచి మొలకలను తయారు చేయండి.

***





# 12. జాతీయ సమైక్యత



సందర్భం 1

ఒక రోజు ఏమైందంటే, వేరు వేరు రంగులు ఒకదానితో ఒకటి కలహించుకోసాగాయి. ఎరుపు రంగు అన్నది, ''నేనే అందరికంటే అందంగా ఉంటాను. నా రంగు మందారంలా, ఉదయించే సూర్యునిలా ఉంటుంది.'', తెలుపు రంగు అన్నది, ''కాదు, నేనే అందంగా ఉంటాను. నా రంగు శాంతికి చిహ్నం.'', ఆకుపచ్చ రంగు అన్నది, ''కానే కాదు! నా రంగు చెట్లు, ఆకులకు చెందినది. నేను లేకుండా భూమిని ఊహించుకోలేము.'', నీలి రంగు అన్నది, ''అరే వా! మరి మీరు ఆకాశం లేకుండా, సముద్రం లేకుండా ప్రపంచాన్ని ఊహించుకో గలరా?''

అంతలో వీచే గాలి తెమ్మెర వాటితో అన్నది, ''అరె, అలా కొట్లాడకండి! మన భారతదేశ జాతీయ జెండాను చూడండి, వేరు వేరు రంగులు ఎలా ఒకచోట ఆనందంగా ఉన్నాయి. వాటినుండి కొంతైనా నేర్చుకుందాం! భారతదేశ జాతీయ జెండా మన దేశ ఐక్యత, స్వాతంత్ర్యం మరియు సార్వభౌమత్వాలకు ప్రతీక.''

మన దేశం యొక్క వివిధ చిహ్నాలు ఉన్నాయి. ఈ చిహ్నాలు మనలో ఐక్యతభావాన్ని జాగృతం చేయుటకు దోహదపడతాయి. మన దేశం యొక్క విలువలను మనకు గుర్తు చేస్తాయి. జాతీయజెండా మాదిరిగా జాతీయ సమైక్యత ప్రతీక అనగా మన 'జాతీయ గీతం.' 'జన గణ మన' అనునది మన భారతదేశ జాతీయగీతం. మనమందరం వేరు వేరు భాషలు మాట్లాడినప్పటికి ఈ గీతం మనందరికి కంఠస్థమే కదా. జాతీయగీతం పాడుతున్నపుడు అందరు సావధాన స్థితిలో నిలబడి జాతీయగీతాన్ని గౌరవించడం మన అందరి కర్తవ్యం. అలాగే 'వందేమాతరం' అనునది మన జాతీయ గేయం.



**మీకు తెలుసా?**

**భారతదేశ జాతీయ జెండాలోని రంగుల అర్థం వెదికి రాయండి.**

**కాషాయం -** ------------------------------------------------

**తెలుపు -** ------------------------------------------------

**ఆకుపచ్చ -** ------------------------------------------------

**అశోక చక్రం - ఇది ప్రగతి మరియు వేగానికి ప్రతీక. అందులో 24 ఆకులు ఉన్నాయి.**

మన భారతదేశంలో వేరువేరు ప్రజలు వేరువేరు రాష్ట్రాల్లో ఉంటారు. వేరువేరు భాషలు మాట్లాడతారు. వేరువేరు వస్త్రధారణ చేస్తారు. వేరువేరు పండుగలు జరుపుకొంటారు. మనమందరం ఒకటే, ఒకే దేశంలోని పౌరులం.



## సందర్భం 2

జాతీయ సమైక్యత గురించి మేడం ఇలా అన్నది, "తరగతిలో అటుఇటు చూడండి, ఒకరికంటె ఒకరు వేరుగా కనిపిస్తాం. అయినప్పటికి తరగతిలో కలిసి చదువుకుంటాం. కథలు చెప్పుకుంటాం. పాటలు పాడుకుంటాం. అప్పుడప్పుడు కొట్లాటలు కూడా జరుగుతాయి. అయినా వాటిని మనం అధిగమిస్తాం. ఒకరిపట్ల ఒకరు జాగ్రత్త తీసుకుంటాం. ఒకరినొకరు గౌరవించుకుంటాం. ఈ తరగతి మాదిరిగా 'వైవిధ్య భరితం'గా మన భారతదేశం ఉన్నది. ఇలా వేరువేరుగా ఉన్నప్పటికి ఒకే దేశంలో కలిసిమెలిసి ఉండడం, మన అందరం 'భారతీయులు'గా గుర్తింపబడటమే 'జాతీయ సమైక్యత.'

### చదవండి.

అనేక అవయవాలతో మానవ శరీరం ఏర్పడుతుంది.

అనేక రంగుల కలయికతో ఇంద్రధనుస్సు ఏర్పడుతుంది.

అనేక రంగుపూలతో పుష్పగుచ్ఛం తయారు చేయబడుతుంది.

అనేక భాషల్లో మనం పాటలు పాడతాం.

అనేక సంస్కృతులు, వివిధ ఉత్సవాలు, బహువిధ వేషధారణ.

అనేక మంది కలిసి భారతదేశాన్ని అభివృద్ధి చేస్తాము.

### చెప్పుకోండి చూద్దాం!

## సందర్భం 3

పాఠశాల కొత్త విద్యాసంవత్సరంలోకి అడుగిడిందని ఊహించండి. మీ తరగతిలో ఒక కొత్త విద్యార్థిని ప్రవేశం పొందింది. ఆమె మాతృభాష బెంగాలి. ఆమెతో నీవు ఏ విధంగా సంభాషిస్తావు? ఆమెకు ఎలా సహాయపడతావు? ఆమెను తరగతిలో కలుపుకోవడానికి ఏం చేస్తావు? ఉపాధ్యాయుల సహాయంతో ఈ విషయంపై చర్చించండి.

### చిత్రాలకు రంగులు వేయండి.

| జాతీయ జెండా | జాతీయ పక్షి |
| --- | --- |
|  |  |

| జాతీయ ఫలం | జాతీయ పుష్పం |
|---|---|
|  |  |



### వెదకండి చూద్దాం.

**జాతీయ పక్షి, జాతీయ ఫలం, జాతీయ జంతువు మరియు జాతీయ పుష్పం వీటి గురించి అంతర్జాలం సహాయంతో వెదకండి.**

1 మే 1960 రోజున మహారాష్ట్ర రాష్ట్ర నిర్మాణం జరిగింది. 1 మే రోజున మహారాష్ట్రలో రాష్ట్రావతరణ దినోత్సవం జరుపుకుంటారు. రాష్ట్రానికి రాష్ట్రావతరణ దినం ఏ విధంగా ఉంటుందో అదే విధంగా రాష్ట్రగీతం, రాష్ట్రపక్షి, రాష్ట్రఫలం, రాష్ట్రజంతువు మరియు రాష్ట్రపుష్పం మొదలగునవి ఉంటాయి.

జాతీయ సమైక్యత గురించి ఏ విధంగా వేరువేరు చిహ్నాలు, ప్రతీకలు ముఖ్యమైనవిగా ఉంటాయో అలాగే వేరువేరు జాతీయ పండుగలు కూడా ముఖ్యమైనవిగా ఉంటాయి. 15 ఆగస్టు 1947 రోజున మనకు స్వాతంత్ర్యం లభించింది. కాబట్టి 15 ఆగస్టు రోజును మనం 'స్వాతంత్ర్యదినం'గా పండుగ జరుపుకుంటాం. 26 జనవరి 1950 నుండి భారతీయ సంవిధానం (రాజ్యాంగం) అమలులోకి వచ్చింది. అందువలన 26 జనవరి రోజును మనం 'గణతంత్ర దినోత్సవం' లేదా 'ప్రజాసత్తాక దినం'గా పండుగ జరుపుకుంటాం. ఈ పండుగలను మనం అనగా భారతీయులందరం కలసి జరుపుకుంటాం. ఈ పండుగ రోజుల్లో దేశమంతటా వివిధ కార్యక్రమాలు నిర్వహించబడును.



### మీకు తెలుసా ?

రాకేశ్ శర్మ: 1984లో రాకేశ్ శర్మ అను భారతదేశ ప్రథమ వ్యోమగామిగా నిలిచాడు. అతణ్ణి అప్పటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధి అడిగింది, ''అంతరిక్షం నుండి భారతదేశం ఎలా కనిపిస్తుంది?'' రాకేశ్ శర్మ జవాబు ఇచ్చాడు, ''సారే జహాసే అచ్చా!''

(పాఠ్యపుస్తకం ప్రారంభంలో ఇచ్చిన QR కోడ్లోని లింక్ ద్వారా రాకేశ్ శర్మ గారి Video చూడండి.)

## స్వీయ అధ్యయనం

**ప్ర. 1 కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) భారత జాతీయజెండాను సంక్షిప్తంగా వర్ణించి రాయండి.

2) భారతదేశం ప్రథమ వ్యోమగామి పేరేమి?

3) మన దేశ జాతీయ పుష్పం ఏది?

**ప్ర. 2 సరియైన పర్యాయాన్ని ఎన్నుకొని రాయండి.**

1) మూడురంగుల జెండాపై ఉన్న చక్రం ----------------------

(అ) సుదర్శన చక్రం (ఆ) అశోకచక్రం (ఇ) పరమవీర చక్రం (ఈ) జలచక్రం

2) 15 ఆగస్టు ----------------------

(అ) స్వాతంత్ర్య దినం (ఆ) సంవిధాన దినం (ఇ) మహారాష్ట్ర దినం (ఈ) ప్రజాసత్తాక దినం

**ప్ర. 3 జతపరచండి.**

| 'అ' సమూహం | 'బ' సమూహం |
|---|---|
| 1) జాతీయ పక్షి | అ) జన గణ మన |
| 2) జాతీయ ఫలం | ఆ) వందే మాతరం |
| 3) జాతీయ గేయం | ఇ) మామిడి పండు |
| 4) జాతీయ గీతం | ఈ) నెమలి |

**ప్ర. 4 మీ మాతృభాష పేరు తెలిపి మహారాష్ట్ర పొరుగు రాష్ట్రాల భాషల పేర్లు రాయండి.**

**ప్ర. 5. పాఠ్యపుస్తకం యొక్క ముఖచిత్రం పరిశీలించి భారతదేశంలో వైవిధ్యాన్ని స్పష్టం చేయండి.**

### ఉపక్రమం

- జాతీయ చిహ్నాల వివరాలు సేకరించి వాటి చిత్రాలను సంకలనం చేయండి.
- దేశభక్తి గీతాలను సంగ్రహించి వాటిని అతికించే పుస్తకం (Scrab book)లో సంకలనం చేయండి.
- మీరు నివసించే జిల్లా సరిహద్దుల్లోని 2-3 జిల్లాల్లో ఏ వాడుకభాషను మాట్లాడతారో అంతర్జాలం సహాయంతో వివరాలు సేకరించండి.

***

# 13. పదండి! విందాం, మాట్లాడుదాం, అర్థం చేసుకుందాం




**చిత్రంలో ఏం కనిపిస్తుందో చెప్పండి?**

- మీ పాఠశాలలో ధ్వజారోహణ ఏయే తేదీలలో చేస్తారు?
- నీవు ధ్వజారోహణ కొరకు ఏమేమి తయారుచేస్తావో జట్టులో చర్చించుము.
- పది రూపాయల నోటు తీసుకొని దానిమీద చిత్రం గురించి అమ్మానాన్నలతో, ఉపాధ్యాయులతో మరియు ఇతరులతో చర్చించండి.




విద్యార్థి మిత్రులారా, ఇతరులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు చెప్పేది శ్రద్ధగా వినాలి. మనం మన ఆలోచనలను సుస్పష్టంగా చెప్పవలెను. మన ఆలోచనలను చెబుతున్నపుడు ఇతరుల అభిప్రాయాలను కూడా ఆదరించాలి. అందునుంచి మన నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి.

### విందాం మరియు పాడదాం

- మహారాష్ట్ర గీతం విందాం మరియు లయబద్ధంగా పాడదాం.
- జెండా వందన కార్యక్రమంలో మీరు ఏయే నినాదాలు ఇవ్వవచ్చునో చెప్పండి.

**విందాం మరియు పాడదాం. కింది సందర్భంలో మీరు ఏం చేస్తారు?**

- మీ మిత్రుడు అనారోగ్యంగా ఉన్నాడు.
- మిత్రుని బామ్మకు కంటిచూపు తక్కువ. ఆమెకు రోడ్డు దాటవలసి ఉంది.
- మీ ఇంటిలో ఒక వ్యక్తి సతతం మొబైల్ చూస్తాడు.

### అర్థం చేసుకోండి.

## ఐక్యత యొక్క బలం

### పిచ్చుకలు మరియు వేటగాడు.

బాల మిత్రులారా, మీరు ఈ కథను విన్నారా?

ఒక దట్టమైన అడవిలో ఒక పెద్ద మర్రిచెట్టు పై అనేక పిచ్చుకలు ఉన్నాయి. ఆ మర్రి చెట్టుకు ఎర్రని మర్రిపండ్లు కాసేవి. పిచ్చుకలు వాటిని తినేవి. అందువల్ల అక్కడ చాలా పిచ్చుకలు ఉండేవి. ఆ పిచ్చుకల్లో ఒక పిచ్చుక తెలివైన, అనుభవం కలిగిన పిచ్చుక ఉంది. అది ఎప్పుడు పిచ్చుకలన్నింటిని కలిసి యుండమని చెప్పేది.

ఒక రోజు అడవిలో ఒక వేటగాడు వచ్చాడు. అతడు ఆ మర్రిచెట్టు దగ్గర అనేక పిచ్చుకలు ఉన్నాయని గమనించాడు. అతడు ఈ పిచ్చుకలను పట్టుకుందామని అనుకున్నాడు. అతడు అందుకోసం ఒక ఉపాయం పన్నాడు. అతడు చెట్టుకింద పిచ్చుకలను ఆకర్షించుటకు చాలా గింజలు చల్లాడు. వాటిపై వలను పన్ని అతడు పిచ్చుకల రాకకోసం కాచుకొని, దగ్గరలోనే దాగి ఉండెను.

కొంతసేపటిలో పిచ్చుకలు ఆ గింజలను తినుటకు కిందకు వచ్చాయి. అవి అన్నియు గింజలు తినడంలో నిమగ్నమైనవి. పిచ్చుకలు అనాలోచితంగా వేటగాడు పన్నిన వలలో చిక్కుకున్నాయి. ఇప్పుడు ఏం చేయాలి? వాటికి అర్థం కాలేదు. పిచ్చుకలు తప్పించుకోవడానికి చాలా ప్రయత్నించాయి. కాని అది వ్యర్థప్రయత్నం! ఆ పక్షులన్ని భయపడలేదు, ఒకదానివైపు మరొకటి చూసుకోసాగాయి.

పిచ్చుకల ప్రయత్నం కొనసాగుతూనే ఉంది. కాని వాటికి ఫలితం లభించలేదు. చివరకు తెలివైన పిచ్చుక అన్నిటితో ఇలా అన్నది. ''మనం అందరం ముక్కుతో వలను పట్టుకొని ఒకే సమయంలో ఎగురుదాం.'' అది అన్ని పక్షులకు నచ్చింది. అన్ని పక్షులు బలం పెట్టి మరియు వలను తీసుకొని ఒకే సమయంలో ఆకాశంలోకి ఎగిరి పోయాయి.

వేటగాడు ఆశ్చర్యపోయాడు. వలను పట్టుకోవడానికి వాటి వెనుక పరుగెత్తసాగాడు. కానీ పిచ్చుకలు మాత్రం వేటగానికి చిక్కలేదు. అతడు పరుగెత్తుతూ కింద పడిపోయాడు. పిచ్చుకలు కొంత దూరంలో ఉన్న ఎలుక వద్దకు

వచ్చాయి. సహాయం కొరకు దానిని పిలువసాగాయి. ఎలుక వాటిని చూసి తన మిత్రులతోబాటు పిచ్చుకలకు సహాయం చేయుటకు పరుగున వచ్చింది. ఎలుకలు వలను కొరికివేసి సంకటంలో చిక్కుకున్న ఆ పిచ్చుకలను కొన్ని క్షణాలలో విడిపించాయి. పిచ్చుకలన్ని వాటికి కృతజ్ఞతలు తెలిపాయి.



## చెప్పుకోండి చూదాం!

ఈ కథ వల్ల మనం ఏం నేర్చుకున్నాం?

**ఈ చిత్రాన్ని ఉపాధ్యాయుల సహాయంతో అర్థం చేసుకోండి.**

ఈ చిత్రం కొల్హాపూర్ దగ్గర గల ఖిద్రేశ్వర్ మందిరంలో ఉన్నది. రెండు హంసలు ఒక కర్రను తమ ముక్కుతో కరచుకొని పట్టుకొన్నాయి. ఒక తాబేలు ఆ కర్రను మధ్యలో పట్టుకొంది. పై అంశాల ఆధారంగా కథ చెప్పవచ్చునా? ఉపాధ్యాయులు-తల్లిదండ్రుల సహాయంతో కథను తయారుచేయండి.



ఖిద్రేశ్వర్ మందిరంలోని శిల్పం

ఇదే విషయం మనకు కూడా వర్తిస్తుంది. మన దేశంలో మనం అందరం ఐకమత్యంతో, కలసిమెలసి ఉంటే అనేక అసాధ్యమైన పనులను సులభంగా, త్వరగా చేయగలం, అవునా కాదా?



## మీకు తెలుసా ?



19 సంవత్సరాలలోపు విశ్వవిజేత మహిళా క్రికెట్ జట్టు




భారతదేశం మహిళా వరల్డ్ కప్ క్రికెట్ విజేతగా నిలిచింది.



ప్రపంచ అంధుల విశ్వకప్ క్రికెట్ పోటీలు-భారతదేశ మహిళా విజేత సంఘం

2025 సంవత్సరంలో ప్రపంచ స్థాయిలో మహిళా క్రికెట్ విశ్వకప్‌లోని వివిధ పోటీల్లో ఈ మహిళా క్రికెట్ సంఘాలు మెరుగైన ఆటతీరు కనబరిచి విజేతగా నిలిచాయి. మన భారతదేశం గర్వంగా భావించే అంశాలు ఇవి. క్రికెట్ వంటి సామూహిక ఆటల్లో ఐకమత్యంతో విజయం సాధించి మన దేశ గౌరవమును పెంచవచ్చును. ఇవి అందుకు మంచి ఉదాహరణలు. వీటికి తోడుగా క్రికెట్ ఆటలో అంధ మహిళల క్రికెట్ ఆటతీరు చాలా ప్రశంసనీయం.

## స్వీయ అధ్యయనం

**ప్ర. 1 కింది సందర్భంలో మీరు ఎలా ప్రవర్తిస్తారో రాయండి.**

1) మన ఆలోచనలను సమర్పిస్తున్నపుడు - ..........................................................

2) పెద్దవారు మనకు మార్గదర్శనం చేస్తున్నపుడు - ..................................................

3) పాఠశాలలో జాతీయగీతం ఆలపిస్తున్నపుడు - .....................................................

4) బిస్కిట్, చాక్లెట్ తిన్నతరువాత వాటి రాపర్లు మీ వద్దనే ఉన్నాయి. - ...................................

5) మీకు తోడుగా దివ్యాంగ వ్యక్తి వచ్చినట్లయితే - ...................................................

**ప్ర. 2) కింది చిత్రాలలో ఏం కనిపిస్తుందో దాని గురించి మీ అభిప్రాయం రాయండి.**



చెత్త

1) తడి చెత్త, పొడి చెత్త ఈ చెత్త పెట్టెల చుట్టుపట్ల చెత్త పేరుకున్నది. - ........................................

2) బాలుడు వృక్షారోపణ చేస్తున్నాడు. - ..................


వృక్షారోపణ

3) దివ్యాంగ విద్యార్థికి చక్రాల కుర్చీ ద్వారా మిత్రులు పాఠశాలనుండి తీసుకెళ్తున్నారు.

..........................................................................

..........................................................................


దివ్యాంగ విద్యార్థి

### ఉపక్రమం

- భారతీయ మహిళా ఆటగాళ్ల చిత్రాలను సేకరించి అతికించే పుస్తకం (Scrab book)లో అతికించి వారి పేర్లు రాయండి.
- ఈసప్ నీతికథలు (Aesop's Fables) మరియు పంచతంత్రం వీటిలోని కథలను తల్లిదండ్రుల నుండి, ఉపాధ్యాయుల నుండి సేకరించండి. వాటిని తరగతిలో చెప్పండి.
- విలువల సంవర్ధనం ఉపక్రమంలో మీకు నచ్చిన ఒక సంఘటన గురించి రాయండి.

***

హాలో పిల్లలూ!

ఎవరైనా మిమ్మల్ని అనుచితంగా అనగా మీ శరీరంలో తాకరానిచోట్లను తాకడం వలన మీకు అసౌకర్యంగా అనిపిస్తే మీరు మౌనంగా ఉండకూడదు.

1) మిమ్మల్ని మీరు నిందించుకోవద్దు. తప్పుగా అనుకోవద్దు.

2) మీకు ఎవరి మీద నమ్మకముందో, మాట్లాడుకోడానికి సౌకర్యంగా అనిపిస్తుందో వారికి చెప్పండి.

3) మీరు POCSO e-box ద్వారా జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్‌కు కూడా తెలియజేయవచ్చు.

మీకు ఎవరిదైనా సురక్షితంకాని చెడుస్పర్శ తగిలినప్పుడు మీకు తప్పుగా గందరగోళంగా, నిస్సహాయంగా అనిపించవచ్చు. మీరు 'చెడు' గా అనుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే అది మీ తప్పు కాదు.




ఈ బటన్ నొక్కండి.

POCSO e-box ncpcr@gov.in వెబ్‌సైట్‌లో లభిస్తుంది.

మీరు 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారైతే, ఇబ్బంది పడుతుంటే, గందరగోళంగా అనిపిస్తే, వేదింపులకు గురైతే మీ కొరకు లేదా అదే స్థితిలో ఉన్న ఇతర పిల్లల సహాయం కొరకు.....

CHILD LINE 1098 NIGHT & DAY

CHILDLINE (చైల్డ్‌లైన్) 1098-అనునది జాతీయ 24 గంటల ఉచిత/టోల్‌ఫ్రీ అత్యవసర ఫోన్‌సేవ. ఇది ఆపదలో ఉన్న పిల్లలకోసం మహిళ మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ మద్దతుతో చైల్డ్‌లైన్ ఫౌండేషన్ ముందంజ వేసి ఏర్పరచిన సేవ.

కొత్త వెలుగువైపు
Towards a new dawn

ఉపాధ్యాయ సూచన : POCSO e-box గురించి, CHILD LINE 1098 గురించి విద్యార్థులకు వివరించండి. ఈ నంబరుకు ఎలా ఫోన్ చేయవచ్చో, ఎందుకొరకు చేయవచ్చో తెల్పండి. పై సందర్భంగా సహాయం కొరకు 1098 నంబరుకు రాత్రి మరియు పగలు ఎప్పుడైనాసరే ఫోన్ చేయవచ్చు అనే విషయాన్ని కూడా తెలియజేయండి.




మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411 004.

आपल्या सभोवतालचे जग भाग-२
इयत्ता तिसरी (तेलुगू माध्यम)

₹ 65.00

